No one can ever forget the sense of responsibility and the deep commitment with which she served our organization along with our Grand Master, her beloved husband. It is well known that WTT has been growing from strength to strength because of the role played by both all these years. This great mother of ours has impacted my heart by her sacrifice all her life. Surely, she has ascended to that holy place and pedestal to bless us all, as ever being the noble mother of all of us.

"There is an Endearing tenderness in the love of a mother to a son that transcends all other affections of the heart", says Washington Irving, the American Historian.

Our holy mother will forever stand as a legendary personality known for her tenderness, love who was the greatest binding factor of our WTT community. May we all pray to receive the choicest blessings showered upon all of us, so that we may continue our journeys of self-discovery.

Namaskarams Master To your Lotus Feet!

# Beloved Ammagaru

**- Muralidhar & Lakshmi Nijagal**
**Mysuru**

Salutations to our beloved Ammagaru.

Amma Garu, Smt.Krishna Kumari by the very name, is symbolic of an embodiment of a compassionate Mother. She has always been a real and true follower of the Divine Master and his teachings. She signifies the meaning of 'Better-Half' from the esoteric angle with our Beloved Grand Master KPK.

We had the opportunity of spending time with Madame and Master in our house for few years whenever they came to Mysore Guru Pujas . Ammagaru used to enjoy and participate in our daily activities at home. We all use to make jokes and laugh together. She had great sense of humor.

Our daughter could spend time with Ammagaru in Vizag and she observed Madame's great organizing skill and her very compassionate nature. She has treated our children with lots of love and affection . Ammagaru has laid a path for all of us to follow. Our life is fulfilled if we adopt her valued guidance in our daily life.

Whenever we visualize Ammagaru we always get the presence of Grand Master KPK. We could approach Ammagaru with full faith for anything without any hesitation as, she would never send us with bare hand. She is a True Mother in the sense of subjectivity.

We have been fortunate to receive her grace and blessings for two decades to each one of us in the family. Our salutations and Namaskarams to The Divine Amma garu, Smt. Krishna Kumari garu.

## The Holy Meditation - Ammagaru

**- Pavan**
**Chennai**

I am just a toddler learning to tread gradually in the path of the World Teacher Trust. I wish to share my precious experience I had, in relation with Ammagaru. In the beginning of the year 2003, my mentor and my Guru – Master RPJ (Rama Prasad Joshi) introduced me to the energies of our beloved Master KPK (K. Parvathi Kumar) and Mother - Ammagaru (K Krishna Kumari garu) and drew me to settle away the whole collection of the world while I was splashing in a perfect marsh of ignorance.

Right from that time, I used to seize every possible opportunity to have the darshan of Master KPK and Ammagaru to submit my pranams and receive their blessings. In the year 2019, on 7th the November, I was fortunate to step into Radha Madhavam, Visakhapatnam to receive the blessings of Master KPK on his 75th birthday. On this day, I realised the hours are long, but the days are short. I was literally drenched by incessant showers of divine love and care of Ammagaru which was measureless and I was totally lost in this eternal wisdom.

When we look into Ammagauru's eyes; we know; that is the purest love we can find which is supernatural way to care for souls. It is a type of motherliness that nurtures divine life in others by working out Master's Will. During the lunch, the hospitality of Ammagaru left my eyes dampened, in serving every ladle with measureless love, tenderness, with warmth of benevolence hurled me to resurrect the Presence of my biological mother who shed her physical body three lustrums ago. The next dawn was an auspicious day of my birth cheering my spirits like an impatient child for the invitation to feast together with Master under the unfurled generosity and magnanimity. I should confess that it was a really heavenly experience. Throughout the sumptuous breakfast, the endless hospitality of Ammagaru serving the food with countless details with ease is so hard to put words to. It's a celestial feeling, not a narration. Borrowing the words of Madam H. P. Blavatsky, we are with those whom we have lost in material form, and far, far nearer to them now, than when they were alive. Again we say that the such pure divine love has a magic and divine potency which reacts on the living.

For, pure divine love is not merely the blossom of a human heart, but has its roots in eternity. Spiritual holy love is immortal, and Karma brings sooner or later all those who loved each other with such a spiritual affection to incarnate once more in the same family group. I am really blessed to share time and space with Ammagaru in this birth. Always basking in the benevolence of our Ammagaru with Her energies! Namaskarams Master.

# The Mother - The White Lotus

**- Priyanka**
**Bangalore**

Ears of tolerance,
Eyes of compassion,
Language of love,
Hands are strong, yet gentle as she held us in her care.

Soft as a feather, yet hard as a rock
Calm as a sea, yet fierce as a warrior
She is all for love and passion,
An embodiment of sympathy and affection.

Simple smile of her is all that took to light up our souls
She taught us by being an example each day through every act of hers.
No matter what we needed, she was always there.
Without a doubt we knew, she always shows us  a way.

Every act of hers is a lesson to us.
Her beauty is of essence such as her presence.
She is full of integrity, compassion and kindness.
The courage that she brings is like a passion of a soldier at war.
She is honourable, respectful and most adored Mother.

Her joyous petals whispered......
"Inspire them, tell your story
So laying bare her heart,
She bloomed..........in all her Glory.

The Mother  - The White Lotus!

# An Ode to the Divine Mother - Ammagaru

**- Renuka Ganesh**
**Bangalore**

Sitting near the Mother's feet, a way to her Heart is seen, Amma took me in her bosom during prayers and from there I perceived The Father's abode where she resides. Amma led me through her energies and her gentle looks. Admired Amma's smile, the care she took for every being around her, the unspoken words are unuttered songs lingering always in my ears like ever potential nourishment, perfumed by her own love. When we think its the Mother, no it's 'Both' and when it is 'Both', the beyond is seen. An everlasting remembrance of THAT grace I received through Amma's eyes, when I asked her once, "Amma, can I take a photo of yours?" That moment, that embrace, Amma absorbed me as her child.

To be said, not been in much physical proximity with Amma garu, but through her I realised how the Divine mother gives her presence beyond physical, which is to be cherished and nourished all the time. Never to forget is that moment, by the Will and blessing of the Master, we got to attend first Gurupooja Celebrations at Vaisakh. We all got an opportunity to offer flowers and do pada Namaskarams to the Lotus feet of the Master Dampati. I have been longing for that moment from the day I got the darshan of Mater Dampati. After the Namaskarams , when I was about to leave Amma called me with her hand gesture and with so much of love gave me a yellow Vastram which adorns the Altar as mothers blessings.

Amma gave her presence subtly in Ashramic dream state, to realise her as Divine mother, a Master from Female Hierarchy. Ever thankful for this touch Amma! Have seen you always in Master's eyes and Him in Yours.

Another incident that happened recently by the grace of Srimathi Shailaja Joshi garu, we got an opportunity to visit Master and Amma garu at the Bangalore Airport and got their blessings. Amma, the power of your utterance and divine energy always vibrates in us every moment. Amma, you are our living guide. We emulate you and follow your foot steps as your children.

Thank you for gracing me with the opportunity to express my heart in this way, Master. Our koti koti namaskarams and eternal hugs to you Amma. Amma garu, we love you.

Collecting these words as fragrant roses and offering at your Lotus feet Amma!

## Her Love and Light

**- Sharada Ganesh**
**Mysuru**

There is never a reason to stop celebrating all the beautiful ways She, our beloved Ammagaru, shaped our lives. She bequeathed on us, the timeless wisdom, a legacy so precious and valuable. She shaped our world and remained our most powerful teacher in the hands-on laboratory of everyday living.

Mother's Love

Of all her many attributes, all that comes down to is the heart- a Mother's heart. It had everything to do with the tenderness and toughness, the compassion and conscientiousness of the heart. The Mother's love impacted us in an incredible way, always guiding and protecting. And it is felt in every place she ever visited, every moment she spent with us, and every person ever associated with her.

Anybody, who chanced to be in her presence, even for a very short duration, felt the tremendous waves of affection and care emanating from her, ebbing and flowing. It is just overwhelming! All that one can do is learn; learn to swim in those waves. When one engaged in a conversation with her, it did look like fine piece of pottery in the process of being moulded by her words with love and care.

It is a "heaven upon earth" to have savoured the empathy and love of the Mother. No relationship on earth has been so compassionate, so deep-seated, so sincere and so genuine, based on highest and most selfless form of love.

Mother's Light

Scriptures are certainly consistent in reminding us that we reap what we sow, and for most of us, our beloved Amma garu, the Grand Lady in our lives sowed beautiful seeds of truth, wisdom, joy and peace, a spiritual harvest that is now bearing fruit in us and will do in our children next.

Fortunate are those who could relish the presence of the Mother and much more fortunate are those who could relate and associate with her as she corresponded with greater understanding and wisdom.

Mother taught us how to pray in ways unique as much as our beloved Master K. Parvathi Kumar. Prayer was taught by example. It was lived and it is a legacy that has been passed on to us. The Grand Lady who can hear the Divine Word and talk the same has been a

source of strength and beauty like no other. Out of pure love emanating from her, she prayed for all and not just for those in need of help. Let us be reminded that a mother's prayer is a priceless gift! A real treasure, an earnest heartfelt force of power. That force was so powerful that she manifested and materialized the needed prayer or help. We are indeed blessed with a mother who prayed for us.

What one has enjoyed deeply once, one can never lose. All that one loves deeply becomes a part of them. There has been not a moment we missed her. Her voice and form are ever impressed upon our hearts. Even the idea that "though not physically, her voice can be heard from the heart" has been strengthened just by being in her presence all the while.

Her Love and Light live on forever.

Again, this newfound courage to put these words here is given by her.

Humble salutations to Ammagaru and Mastergaru!

# The World Mother

**- Sravana Badaseshi**
**Bangalore**

"या देवी सर्वभूतेषु मातृ-रूपेण संस्थिता। नमस्तस्यै नमस्तस्यै नमस्तस्यै नमो नमः॥ "

Namaskarams to the Lotus Feet of the World Mother, Krishna Kumari Ammagaru.

Ammagaru in one word - 'जननी '-या जनायति सा जननी

She gave birth to many traits; to name few, patience and poise, in all of us. I can proudly say, I consider myself to be one of the luckiest people on earth, because I was fortunate enough to be near to Ammagaru during the spiritual meets of May Call and December Call.

If I remember well, our memorable moments were in the kitchen. Ammagaru is the symbol of affection and kindness. She used to come and check what we were doing in the kitchen and never hesitated to help us out with recipes. Every time she visited Tapovana she used to enquire about each person in the families of Bangalore Brotherhood. I was very much surprised to see her remembering the names of kith and kin of families. After the dinner of Ammagaru and Mastergaru, she used to wait till we all had our dinner giving us company.

Another great trait of Ammagaru is that she is naturally friendly and welcoming. I observed that people were always attracted to her positive vibes and jovial nature. Ammagaru is the personification of supreme self-sacrifice. She is the embodiment of selfless Divine Love that does not expect any reward in return for the Love shown for her children! She is the perfect example of what the Lord said in the Gita!

कर्मण्येवाधिकारस्ते माफलेषु कदाचन

Let all our love, respect, adoration, service be for our dear Ammagaru and reach her Lotus Feet as an offering! I will forever be grateful to God, for giving me the wonderful and everlasting experience with Ammagaru.
Namaskarams to her Divine Feet!

## Her Footsteps!

- **Sushmita Murali**
**Bangalore**

Where her every word spoken is a dew drop of love,
Where her hands raised to bless our being,
May god guide us through those footsteps.

Where her smile enchants and eyes sparkle,
Where her every action imbibes service,
May god guide us through those footsteps.

Where her compassion energizes the air,
Where her ardent devotion defines us,
May god guide us through those footsteps.

Her words of wisdom, her songs of devotion,
Her rays of energy, her deeds of love,
She is an abode of true passion,
May god guide us through those footsteps.

Her simplicity is splendorous,
Her devotion is boundless,
Her knowledge is eternal,
Her actions are selfless,
Her personality is mesmerizing,
Her journey of enlightenment is inspiring,
May god guide us through those footsteps.

She is in our hearts,
She is in our thoughts,
She is in our deeds
She is in our prayers
She is a reflection of him,
She is a shadow of him,
She is now in him,
She is now with him.
Thoughts are hers and actions are his,
Such a divine personality,
She is THE Mother. May god guide us through Her footsteps!

## Memories of the Mother

**- Viswagupta & Kalyani**
**Bangalore**

We are lucky to have a long association with Master K. Parvathi Kumar and Mother Krishna Kumari garu. Doubly lucky to be part of Tapovana as Master Dampati always had intense personal affection to all of us. Whenever Master Dampati used to visit Tapovana, Amma garu remembered every one and used to greet each one of us name by name with whole hearted smile, such a memory power and affection. Not only in Bangalore, we observed, every WTT center is like her own family, and she used to remember every one by name and what they are doing – like what they are studying , job, family. She always used to be cheerful and smiling. She treated every one like her own children. During their every visit, she used to remember all occasions / functions happened at any of our houses from last visit to the current one like marriage, delivery, namakaranam, gruha pravesam, marriage etc., and used to bring appropriate gifts and clothes to respective family members.

She is very supportive of kids. For every Gurpoojas at Bangalore – for Kids programs, many times, we may have been late – but she always came well in time – sit patiently through the entire children program. Appreciate and encourage kids, give away goodies after program to each one. Our son and daughter are very lucky that they got opportunity to present their skills in front of Master and Mother. Mother's memory and Voice are astonishing and amazing to us. She knows all prayers, strotrams, Veda chantings, Homa and pooja by memory. Every pooja, homam and prayers – Master's and Madam's voice used to create lots of energy in the prayer hall.

Every time Master Dampati visits Bangalore, she used to bring loads of gifts and especially lots of Swiss chocolates to all the kids of Tapovana, small and big. Every one of us are kids to her.

Whenever we visit Radhamadhavam in Vizag, after prayer she would recognize us, enquire our well being, about our family and each and every one at Tapovana by name. In 2010 after our gruhapravesam Master Dampati visited our house and blessed us. They patiently saw each and every room, mother enquired about each and every item, gave some suggestions and spent some time in our house. We can feel their presence even today, Whenever we recollect that visit of theirs, it feels as if it happened very recently. All the experience of mother's visits are still fresh in our minds and we can feel her good wishes and blessings. We pray the Master to give strength to all of us to live in the path showed by her.










KZ



















IN COMMEMORATION OF
0 YEARS OF MASTER CVV YOG
CONSECRATED BY
MASTER K. PARVATHI KUMAR



















































తేది : 07-11-2012

































## అమ్మగారు (శ్రీమతి కంభంపాటి కృష్ణ కుమారి గారు)

B.R.K. రాజు
జగద్గురుపీఠం
విశాఖపట్నం

మాతృత్వానికి ప్రతిబింబముగా దర్శనమిచ్చే పవిత్రమూర్తి . నిత్యనూతనోత్సాహముతో, అత్యంత అప్రమత్తత సర్వనిర్వాహకత్వ సామర్ధ్యము కలిగిన మాతృమూర్తి "అమ్మగారు ".

రాధామాధవం పేరువినగానే స్ఫురణకు వచ్చే ప్రధాన మూర్తి మాస్టర్ E K గారు రాధామాధవంలో ప్రవేశించి, దేహత్యాగము చేసినవరకు వారికి త్రికరణశుద్ధిగా, అత్యంత ఆదరముతో సేవలందించిన మాతృదేవత. మాస్టర్ గారికే కాక వారి బృందమును కూడా ఆదరణతో సాకిన ప్రేమమూర్తి.

మాస్టర్ పార్వతీకుమార్ గారి జీవితంలో ప్రవేశించి, జీవిత భాగస్వామినిగా వారితో దివ్య జీవనము, సామాన్య జీవనమునందు సమతుల్యముగా నడచిన పుణ్యచరిత, మాస్టరుగారి దివ్య కర్తృత్వనిర్వహణలో అమ్మగారి సంపూర్ణ సహకారం మనకు విదితమే.

మాస్టరు గారి క్రమశిక్షణకు ధీటుగా నిలిచి వారు భౌగోళికముగా నిర్వహించు సర్వకార్యములకు కర్తగా మరియు కార్యక్రమములందు సంపూర్ణముగా పాల్గొని మన బృందములకు ఆదర్శముగా నిలచిన "ఉత్తమ మహిళ"

ప్రాక్ పశ్చిమ సోదర బృందములకు అమ్మగారు విశిష్టమైన సేవలు అందించుట, అన్నపానాదులను అమర్చుట, బృందసౌకర్యముల ఏర్పాటులో ఎన్నో మెళుకువలు కార్యకర్తలకు నేర్పిన "ప్రతిభావంతురాలు"

అన్నమునకు అమ్మగారు అన్నపూర్ణయే, వేలాదిగా ఆమె అమృత హస్తము నుండి భుజించినవారు కలరనుట అతిశయోక్తి కాదు. అందు ముఖ్యముగా షడ్రుచులతో మాస్టర్ E K గారు, బృందమును సంతృప్తి పరచుట ఒక యోగ విశేషము.

ఈ పుణ్య విశేషము చేత నేడు లక్షలాది మందికి అమ్మగారి పేరిట "అన్నపూర్ణ పథకము" నిర్వహింపబడుచున్నది. సర్దుట, సర్ది వడ్డించుట అమ్మగారి నేర్పరితనము మాతృత్వమునకు ప్రతీక, నేటికిని జగద్గురు మందిరము నిర్వహణలో పూజాది క్రతువులలో అమ్మగారి నిర్వహణ చాతుర్యం దర్శనమిచ్చును. కార్యనిర్వహణలో అలసత్వము, ఏమరుపాటు లేక జగద్గురు పీఠం నిర్వహించు కార్యక్రమములలో మొహమాటమే లేక సూటిగా ప్రకటించు స్వభావము కార్యకర్తలకు అనుభవము. కార్యక్రమము శుభప్రధము, జయప్రధముగా నిర్వహించబడుటకు అమ్మగారి ఆసాంతము అప్రమత్తతతో మెలగుట సాధకులకు ఆదర్శము.

అమ్మగారి దృష్టి దాటిపోవుట అసాధ్యము. పరిశీలనా యంత్రము వలె నిరంతరము సర్వకార్యక్రమములు, సభ్యులను దృష్టిలో నిలుపుకొని నిర్వహణ జరుపుచుండెడివారు. ఆబాలగోపాలము,

బృందములోనివారు, వివిధకేంద్రములవారు, వివిధ దేశములలోని సభ్యులు వారికి గుర్తెరుక. అమ్మగారి జ్ఞాపకశక్తి అమోఘము. దశాబ్దములుగా విషయముల వివరణ ఆమె స్మృతి పథములో మెలుగుచుండుట వలన ఆమె ఎదుట అసత్య ప్రవర్తనకు అవకాశము లేదు. అమ్మగారి జీవితములో పుట్టినింటివారు, మెట్టినింటివారు, ప్రపంచవ్యాప్తముగా నున్న జగద్గురు పీఠ బృందములు,కుటుంబములు ఇన్ని వేలమందికి తమవంతు సహాయ సహకారములు అందించుటలో ప్రథమురాలుగా నుండుట విశేషము.

మాస్టరుగారు నిర్వహించు అన్ని కార్యక్రమములకు అనారోగ్యము, శరీర సహకారము లేకపోయిననూ, వారిని అనుసరించుచూ తుదిశ్వాసవరకు మాస్టరుగారే ధ్యాసగా జీవితమును నిర్వర్తించిన అమృతమూర్తి. అమ్మగారు ప్రతినిత్యమూ ప్రభాత సమయమున కుటుంబములో ముందుగా నిద్రమేల్కొని శుచిగానుండుట వారి పవిత్రతకు చిహ్నము. ఏనాడు ఎట్టి అనారోగ్య పరిస్థితులలోనైనా ఆమె సుందరవదనము, పాతివ్రత్యము పవిత్రతను మాత్రమే దర్శింపజేసెడిది.

అమ్మగారి కళ "దివ్యకళ". జీవితమంతయూ మాస్టరుగారిని అనుసరించుటయే దీక్ష. కుటుంబ బాధ్యతలన్నీ అప్రమత్తతతో నిర్వహించి, జగత్ హిత కార్యక్రమములన్నీ సంపూర్ణముగా నిర్వహించి మాస్టరుగారితో మూడుసార్లు భూప్రదక్షిణ గావించి భౌగోళిక జగద్గురు పీఠమును సందర్శించి, మాతృ స్పర్శను అందించిన ప్రేమమూర్తి.

అమ్మగారిని చూచినంతనే ఏ వికారము లేక ప్రవర్తన సక్రమముగా మారుట మేము చూచిన సత్యము. అమ్మగారి శుచి, స్ఫూర్తి, సేవాభావము, విధానము మన బృందములకు ఆదర్శమై నిలువవలెనని మాస్టరుగారిని ప్రార్థిస్తూ ...

అమ్మగారి పవిత్రాత్మకు నమస్సుమాంజలి.

జగద్గురు పీఠము

## అర్థవంతమామె జీవితం - పరమగురువుల కంకితం

**Dr. చింతలపాటి సత్యదేవ్**

**విశాఖపట్నం**

సంసిద్ధత, పవిత్రత, సమర్థత సమర్పణాదుల స్వరూపమే మన మాతృశ్రీ కృష్ణ కుమారి గారు. ఈ సద్గుణాలన్నీ ఆమెలో ప్రకాశిస్తుండేవి. సత్సంప్రదాయ కుటుంబంలో జన్మించిన ఆమె ఎన్ని దేశాలలో పర్యటించిననూ జీవితాంతము ఆమె సంప్రదాయబద్ధంగానే జీవించారు. శుచి శుభ్రత అనేవి ఆమెలో మనకు ప్రతినిత్యం స్పష్టంగా గోచరిస్తుండేవి. ఎప్పుడూ ఉత్తేజంగా ఉత్సాహంగానే ఆమె తనవంతు బాధ్యతలను నిర్వహించారు.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి అనుగ్రహం పొందడం, మాస్టర్ పార్వతీకుమార్ గారికి ధర్మపత్ని కావడం, మాస్టర్ E K గారి దివ్య సాన్నిధ్యాన్నిపొందడం, తత్ప్రభావంగా క్రమశః పరమగురువుల ప్రణాళికలోఆమె వర్ధిల్లడం అనేవి క్రమబద్ధమైన ఆమె పురోగతికి చక్కని తార్కాణంగా మనకు దర్శనమిస్తాయి. 1977వ సంవత్సరములో రాధామాధవానికి మాస్టర్ E K గారు ఆయనతో పాటు నన్ను, సోదరుడు రత్నాకర్ ని తీసికొని వెళ్ళడం జరిగింది. ఆయనతో పాటు మేమిద్దరము, మాస్టర్ పార్వతీ కుమార్ గారు, సోదరుడు శివశంకర్ ఉండటం జరిగింది. అది మా అదృష్టంగానే ఎప్పుడూ భావిస్తుంటాం! ఏడు సంవత్సరముల పాటు (1977-1984) ఆమె మాస్టరుగారికి చేసిన నిరంతర సేవలు వర్ణనాతీతం! ఆమె చూపిన శ్రద్ధా భక్తులు సాధకులకు ఆదర్శనీయం! మాస్టరుగారికి ఆమె అంటే ఎంత వాత్సల్యమో! కేవలం మహాత్ములు కాబట్టి మాస్టర్ E K గారికి సేవ చేయడమే కాక, ఆయన చుట్టూ ఉన్న మాబోటి వారికి కూడా అంతే స్ఫూర్తితోఆదరముతో సేవ చేసేవారు. "నీ పాద సేవయు నీ పాదార్చకుల తోడి నెయ్యము" అనే భాగవత పద్యం కృష్ణకుమారిగారి సేవా దృక్పథంలో మనకు ప్రతిబింబిస్తుంది. రాధామాధవంలో మాస్టరుగారు నిత్యపూజావిధానాన్ని ఆచరించినపుడు ఆమె పూజ, అగ్నిహోత్రాది సామాగ్రిని అమర్చిన తీరులో ఆమె శ్రద్ధ కనిపిస్తుండేది. కేవలం వంట, వడ్డన, కుటుంబ నిర్వహణ విషయాలలో మాత్రమే కాదు. ఏ పని చేసినా అందులో నూతన ఉత్తేజము ఉండేది. రెండు, మూడు చిన్న విషయాలను జిజ్ఞాసువులకు ఇచ్చుట తెలియజేస్తున్నాను. ఆమె ప్రతిరోజూ రాధామాధవము రోడ్డు మీద గేటు ముందు ఉదయం ఆరు గంటలలోపునే స్వయంగా ముగ్గు వేస్తుండేవారు. ఆ తరువాతనే మేము కార్యకలాపాలకు నగరంలోనికి వెళ్ళేవారము. మేము ఎప్పుడైనా హాస్పిటల్స్ కు వెళ్లి వస్తే వెంటనే మమ్ము స్నానం తప్పనిసరిగా చేయమనేవారు. ఎవరైనా పూజా సామాగ్రిని సర్దడం విషయంలో లోటు పాట్లు ఉంటె ఆమె అంగీకరించేవారు కాదు.

కృష్ణకుమారిగారి ఒక జన్మదినము నాడు మాస్టర్ E K గారు మేడమీద నుండి క్రిందకు దిగివచ్చి విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూరు రచించిన "MAN" అనే పుస్తకమిచ్చి "నీకు అవకాశమున్నప్పుడు ఒక పర్యాయం

చదువమ్మా" అని ఆశీర్వదించారు. ఒక పర్యాయం ఆయన నాతో చెప్పిన వాక్కులను యథాతథంగా ఇచ్చట పొందుపరుస్తున్నాను.

"ఒక మంచి కుటుంబంలో పుట్టి, మరొక ఉన్నతమైన కుటుంబంలోకి అడుగుపెట్టింది. కుమార్ గారికి భార్య అయింది. ఈమె పూర్వ జన్మ సుకృతం గొప్పది. కుమార్ గారు నాకు జాతకాన్ని చూపిస్తే ఈమెను నీవు వివాహం చేసుకో అని నేను చెప్పాను. అతను పాటించాడు. ఈ దంపతులు ఎన్నో సత్కార్యాలు నిర్వహిస్తారు. భూగోళమంతా తిరుగుతారు. వారి జాతకంలో అది ఉన్నది. కృష్ణకుమారి నిత్యయంత్రం వంటిది. కేవలం కుమార్ గారి కుటుంబానికే కాదు మన జగద్గురుపీఠం సంస్థ కుటుంబాల యోగక్షేమాలలో చురుకైన పాత్ర పోషిస్తుంది. 1981లో ప్రాక్పశ్చిమ ఆధ్యాత్మిక ఉద్దీపన యాత్రకు నేను పార్వతీకుమార్ గారిని కూడా తీసుకెళ్తానంటే వెంటనే 'అలాగే మాస్టర్ గారు" అని భక్తి భావనతో అంగీకరించటం జరిగింది. "work is worship" అంటారు కదా! అదే కృష్ణకుమారి తత్త్వం"

మాస్టర్ గారన్న ఈ మాటలన్నీ ప్రత్యక్షంగా మనమందరం ఆమె జీవన విధానంలో చూసినవారమే కదా! దాదాపు ముప్పది సంవత్సరముల పాటు మాస్టర్ పార్వతీ కుమార్ గారు ప్రాక్పశ్చిమ ఆధ్యాత్మిక యాత్రలలో ఆమె కూడా పాల్గొని ఆయనకు భార్యగా, ప్రాక్పశ్చిమ వాసులకు ఒక తల్లిగా తన వంతు కర్తవ్యాన్ని ఆమె త్రికరణ శుద్ధిగా నిర్వహించిన విషయంకూడా మనందరికీ విదితమే కదా! కేవలం చేదోడువాదోడు మాత్రమేగాక ఆమె స్వయంగా, సమర్థవంతంగా చేయడమనేది ఆమె స్వభావంలో ఉండేది. విధానంలో తేడావస్తే అమె ఒప్పుకునేవారు కారు. కనుకనే ఆమె అంటే భయము భక్తి సోదర సోదరీమణులకు ఉండేవి. ఆమె ఉత్సవాలలో పాల్గొంటే ఒక కళ ఉండేది. నిండుగా ఉండేది అనేది వాస్తవం!

ఉదాహరణకు విశాఖపట్నంలో పర్ణశాలలో ప్రతి సంవత్సరం ఆగస్టు 11 మాస్టర్ E K గారి జన్మదినోత్సవం నాడు, నవంబర్ 7వ తేది మాస్టర్ కె. పి. కె. జన్మదినోత్సవం నాడు జగద్గురు పీఠం నిర్వహించే నిరాడంబర కార్యక్రమాలలో మాస్టర్ దంపతులు పాల్గొనడం ఒక ఆనవాయితీ. ఇది కేవలం సర్వ సామాన్య జనానీక సమావేశము. బాలబాలికలకు, వృద్ధులకు ఆమె వస్త్రప్రదానం, నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్లను ఆమె ఎంతో ప్రేమతో, వాత్సల్య భావనతో బహూకరిస్తుండేవారు. అది ఒక పండుగగా జరుగుతుంటుంది. ఒక సంవత్సరము అనివార్య కారణాలవలన ఆమె పాల్గొనలేదు. మాస్టర్ కె. పి. కె. గారు మాత్రమే రావడం జరిగింది. సభ అనంతరం అనేక మంది మహిళలు నా దగ్గరకు వచ్చి "అదేంటి బాబు! అమ్మగారు రాలేదు. ఆమె వస్తేనే, ఆమె చేతులతో ఇస్తేనే మాకు ఆనందం! ఆయన దేవుడు ఆమె దేవత" అని గద్గద స్వరంతో వారు అనడం జరిగింది.

నేను మాతృశ్రీ కృష్ణకుమారి గారి గురించి వ్రాస్తే ఒక పుస్తకం సిద్ధమౌతుంది. కానీ స్థలాభావం వలన కొన్ని వాక్యాలలో ముగిస్తాను.

మాస్టర్ కె. పి. కె. దంపతులు నిర్వహించిన కార్యాలు, కార్యక్రమాలు అసంఖ్యాకంగా ఉంటాయి. విశాఖపట్టణం వరకు ట్రస్టుకు సంబంధించి "మాస్టర్ ఇ కె సుందరవనం", బాలభాను విద్యాలయం" అలాగే

"మాస్టర్ ఇ.కె. సంస్కృతి సదన్ (పర్ణశాల)" శంఖుస్థాపనలు ఈ పుణ్యదంపతులు చేయడం జరిగింది. అవి జగద్గురుపీఠం చరిత్రలో చిరస్మరణీయం!

నిరంతర శ్రమ, ఓపిక, మాతృశ్రీ గారిలో సహజంగానే మనకు గోచరిస్తుంటాయి. విసుగు, విరామం లేకుండా అన్ని కార్యక్రమాలలో పాల్గొనడం, ఎవరు ఆహ్వానించిన వారి కోరికను మన్నించి, దూరాభారాలను లెక్క చెయ్యక దేహపరమైన అస్వస్థతను పట్టించుకోకుండా, ఇతరులను సంతోషపెట్టాలనే సద్భావనతో ఆమె అన్నింటికీ వెళ్తుండేవారు. ఎవరు పుట్టినరోజని రాధామాధవంకు వెళ్ళినా వారందరికీ నూతన వస్త్రాలను బహూకరించి, వారని ఆదరించడమనేది ఆమె సర్వసామాన్యలక్షణం! అంతేకాదు ఎవరైనా భక్తితో ఆమెకు చీరను సమర్పిస్తే ఏదో సందర్భంలో ఆమె ఆ చీర కట్టుకొనడం అనేది నిజంగా ఒక గొప్ప విషయం! రాధామాధవంలో ప్రతి సంవత్సరం దసరా పూజలను నిర్వహించే సంప్రదాయంలో భాగంగా ఇతర కేంద్రాల నుండి వచ్చే సాధక కుటుంబాలవారికి, అలాగే విశాఖలో కార్యకర్తలకు అమితమైన ప్రేమాభిమానాలతో నూతన వస్త్రాలను, వారి పిల్లలకు ఆట వస్తువులను, పెన్నులను ఆమె ఉత్సాహంగా బహూకరించేవారు. ప్రత్యేకించి అన్ని కేంద్ర అతిథులకు ఉపహార, భోజన సదుపాయాల విషయములోఆమె స్వయంగా బాధ్యత వహించేవారు.

మాస్టర్ E K గారు దేహపరిత్యాగ సమయంలో 9-3-1984 నుండి 17-3-1984వ తేదీల నడుమ మాతృశ్రీ గారు చేసిన సేవ అనన్యమైనదని చెప్పాలి. ఆ తొమ్మిది రోజులు మాస్టర్ గారిని దర్శించడానికి వచ్చిన యావన్మందికీ ఆమె నిర్విరామంగా చేసిన భోజన సదుపాయాలు సోదర బృందానికి ఎప్పుడూ గుర్తుంటాయి. "అన్నపూర్ణ" అనే పవిత్రమైన నామానికి ఆమె జీవితమొక సంకేతము! రాధామాధవంలో ప్రతి గురువారం హోమం, సోమవారం ప్రదోష సమయంలో శివపూజలను నిర్వహించిన అనంతరం ఆమె స్వయంగా భక్తులందరికీ ప్రసాదవితరణ చేసిన వైనం మనం మరువలేనిది. సంస్థలో పిల్లల పుట్టిన తేదీలు ఆమెకు బాగా గుర్తుండేవి. కొంత మందికి గుర్తు చేస్తూండేవారు కూడా! పిల్లల పట్ల ఆమె కున్న ప్రేమకిది నిదర్శనము.

పరమపూజ్య భక్తరాజ్ మహారాజ్, సద్గురు శివానందమూర్తి గారి వాత్సల్యం, ఆశీర్వచనం మన్ననలను పొందిన కృష్ణకుమారిగారు ధన్యాత్మురాలు.

మా స్వవిషయానికి వస్తే ఆమె నన్ను ఒక సొంత సోదరునిగానే ఆదరించారు. సుమారు 9 సంవత్సరముల పాటు వారి కుటుంబంలోఒక సభ్యునిగా భావించి, నాకు భోజనాదికములను ఏర్పాటు చేసిన మాతృసమానురాలు కృష్ణకుమారి గారు. నన్ను రాధామాధవంలో పెళ్లికోడుకును చేశారు. నా వివాహము మాస్టర్ దంపతులు దగ్గరుండి జరిపించారు. మా ఇద్దరి పిల్లలను ఊయలలో వెయ్యడం, నామకరణం, అన్నప్రాశనం, అక్షరాభ్యాసం వీరే చేయించారు. మా ఇంటి గృహప్రవేశం చేసి, పూజను నిర్వహించి, మమ్ము ఆశీర్వదించారు. 8-3-2020 వ తేదీన మా ప్రథమ పుత్రుడు శ్రీకృష్ణపవన్ వివాహము ఈ దివ్యదంపతుల నేతృత్వంలో వైభవముగా జరిగింది. కేవలం మా కుటుంబ సభ్యులను మాత్రమేగాక ఈ వివాహంలో పాల్గొన్న వందలాది నగరవాసులు, జగద్గురుపీఠం వివిధ కేంద్రముల కుటుంబాలవారిని ఈ దంపతులు ప్రేమగా పలకరించి ఆశీర్వదించడం

జరిగింది. అతిథులందరూ 'వారి దర్శనం' మహా భాగ్యంగా, మాస్టర్ గారి అనుగ్రహంగా భావించి, మహదానందాన్ని పొందారు. ఇది మా హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే ఒక పరమ పవిత్రమైన ఘట్టం.

మాతృశ్రీ కృష్ణకుమారి గారు అమృతమూర్తి! మనకు అనుస్మరణీయులు. ప్రాక్పశ్చిమ దేశవాసుల హృదయాలలో ఆమె స్థానము సుప్రతిష్ఠితము!

మాతృశ్రీని మరువగలమా!
ఆమె ఋణమును తీర్చగలామా!
అర్థవంతమామె జీవితం!
పరమగురువులకంకితం!

<u>మరువలేము ఆ పిలుపును ముమ్మాటికీ...</u>
'అమ్మాయి' అని మాస్టర్ ఇ.కె. గారు
మిము వాత్సల్యంతో సంభోదించిన తీరు...

'కృష్ణకుమారీ' అని మాస్టర్ కె. పి. కె. గారు
మిము హాయిగ పిలిచిన తీరు...

'అమ్మగారు' అని సోదర బృందం
మిము గౌరవించిన తీరు...

'కుమారీగారు' అని మిము
పాశ్చాత్యులు పలికిన తీరు...

మరువలేము ఆ పిలుపును ముమ్మాటికీ!

- చింతలపాటి సత్యదేవ్

# కృష్ణకుమారిగారు - అమృతమూర్తి

చింతలపాటి సత్యదేవ్
మాస్టర్ గారి సన్నిధిలో

శ్రీ పార్వతీ కుమారుని
జీవిత భాగస్వామినియై
నిరతమాయనను తలచి
వారి హృదయమున నిల్చిన
కృష్ణకుమారిగారమృతమూర్తి!

మాస్టర్ ఇ.కె. కటాక్షమున
జగద్గురుని గుడిలో వెలగి..
దేశ, విదేశముల జగద్గురుపీఠము
బృందములన్నిట వెలగిన
కృష్ణకుమారిగారమృతమూర్తి!

పరమగురువుల మార్గమున
పరహితమను సూత్రమెరిగి
తనప్రాణము నర్పించిన
త్యాగమూర్తి ! మాతృమూర్తి!
కృష్ణకుమారిగారమృతమూర్తి!

రాధామాధవమ్ అనినంతనే
మరలమరల గుర్తుకొచ్చు
మాస్టర్ ఇ.కె., మాస్టర్ కె.పి.కె.!
వారి సన్నిధిన తరించిన
కృష్ణకుమారిగారమృతమూర్తి!

సప్త సంవత్సరములు
పరమగురుని సేవించి..
ముప్పది ఆరు సంవత్సరములు
సాధకులను ఆదరించి..
భక్తుల మనసుల నిండిన
కృష్ణకుమారిగారమృతమూర్తి!

# మాతృ మూర్తి

V. V. రామకృష్ణ శాస్త్రి
బెంగుళూరు

"అమ్మ అన్నది ఒక కమ్మని మాట అది ఎన్నెన్నో తెలియని మమతల మూట " అన్నారో సినీ కవి. ఈ పాట పూజ్య గురు పత్ని శ్రీమతి కంభంపాటి కృష్ణ కుమారి గారికి బాగా సరిపోతుంది.

ఆవిడని అమ్మగా భావించిన ప్రాచ్యులకైన, పాశ్చాత్యుల కైన అమ్మ ప్రేమను పంచారు. జగద్గురు పీఠం లోని సభ్యులందరూ ఆవిడ పిల్లలే. మాస్టర్ గారు ఒక గురువుగా, తండ్రిగా అనుగ్రహిస్తూ వస్తే ఆవిడ మనలనందర్ని తల్లిగా ఆదరించారు. ఆ ఆప్యాయతను అనుభూతి చెందిన వారికి మాత్రమే ఆ అమృతం రుచి తెలిసేది.

దసరా నవరాత్రుల పూజలకు కానీ, సింహాచలం గురుపుజలకు వచ్చిన వారిని అందరినీ చక్కగా పలకరించేవారు. చాలామందిని పేర్లతో పిలిచేవారు. పూజలకు రాలేకపోయిన కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాలు అడిగేవారు.

మాస్టర్ E K గారి సాన్నిధ్యం లో పెరిగి వారి అనుగ్రహ ఆశీర్వచనం పొందిన మహనీయులు అమ్మగారు. మాస్టర్ గారిలో సగమై ఆయన ఏ గురుపూజ లకు వెళితే అక్కడ కు వెళ్ళి అక్కడ వాళ్లకు వస్త్ర ప్రదానం చేసేవారు. ఆ కేంద్రాలలో ఉండే చిన్న చిన్న కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించే వారు. ఒక మాతృమూర్తి గా , గురుపత్ని గా ఆవిడ మనందరి హృదయాలలో చిరంజీవే.

ఆవిడకు నివాళులు అర్పిచడానికి మనము చేయవలసిందల్లా ఆవిడ ఆచరించి చూపించిన మార్గములో నడవడమే.

ఎన్ని జన్మల పుణ్యఫలమో సద్గురు సాన్నిధ్యం మనకు కలిగింది. ఆయన ధర్మపత్ని గా, మనందరి మాతృ మూర్తి గా కలసి మెలసి తిరిగిన ఆవిడ ఋణం తీర్చుకోవడానికి అవకాశం కలిగించమని మనమందరము ప్రార్థన చేద్దాం.

# తల్లీ జగజ్జననీ లోకమాత శరణోమ్ శరణు

రమణీ గోపాల్
భాగ్యనగరం

"తల్లీ, జగజ్జననీ, లోకమాత, శరణోమ్ శరణు" అనుకుంటూ అమ్మగారి పాద పద్మములకు నమస్కరించడము నాకు అలవాటు.

అమ్మగార్ని తలుచుకోగానే నాకు, ఆత్మీయంగా పలకరించే ఆ నవ్వు, ఆ చక్కటి ముక్కున మిలమిలా మెరిసే ముక్కుపుడకా, అమ్మవారిలా అనిపించే అపురూప విగ్రహం గుర్తుకువస్తుంది.

అమ్మగారి ఆహార్యం అత్యంత ప్రత్యేకత కలిగినది. పట్టు చీరలో పెద్దరికంగా ఉంటే , నేత చీరలో హుందాగా ఉండేవారు. సింథటిక్ చీరలో చిన్నవారిలా ఉండేవారు. ఏరకం చీరలు కట్టినా అందులో అందంగా ఒదిగిపోయేవారు. అంతేనా, ఆ చీర కట్టులో నిండుదనం, గౌరవం ఉట్టిపడేవి. ఆమె కట్టుకున్నతీరు స్త్రీత్వానికే వన్నె తెచ్చేవిధంగా ఉండేది. తలలో పువ్వులు ఎంత పొందిగ్గా ముడుచుకొనేవారో! చూడ్డానికి చాలా ముచ్చటగా ఉండేది. అలాగే ఆమె మనకి కుంకుమ పెడితే చక్కగా, చిన్నగా, గుండ్రంగా పెట్టేవారు. ఆమెని ఎప్పుడూ నలిగిన దుస్తులతో కానీ, చెదిరిన జుట్టుతోకానీ చూడలేదు.

మేము తరచూ వారింట్లో ఉండడం వల్ల ఓ చక్కని దృశ్యం చూసే అవకాశం కలిగింది. శ్రీ గురువుగారు, అమ్మగారు తెల్లవారే లేచేవారు. మేము తయారయ్యి బయటకు తొంగి చూసేవారము. చివర భోజనాల గదిలో బల్ల వద్ద ఇద్దరూ కూర్చొని కాఫీ తాగుతూ, కబుర్లు చెప్పుకుంటూ కనిపించేవారు. నావరకు అదొక అపురూప దర్శనం. అమ్మగారు దీపాలు పెట్టె వేళకు నేను వెళ్ళి పాద నమస్కారము చేసుకొని దీపాల అమరికలో పాల్గొనేదాన్ని. "మీరూ రెండు దీపాలు వెలిగించండి" అనేవారు. అలాగే పూల అలంకరణ సమయంలో "మీరూ పువ్వులు పెట్టండి" అనేవారు. అది ఆమెలోని పెద్ద మనసుకు తార్కాణం. పూల దండలు చిన్నవిగా ఉంటే వాటికి మరింత దారాన్ని చేర్చి చక్కగా వేయడం అమెవద్ద నేర్చుకున్నదే. "గురువుగారు వచ్చేస్తారు, నమస్కారం చేసుకొని ప్రేయర్ కి వెళ్లండిగానీ" అనేవారు. లేట్ అవుతోందంటే చెప్పేవారు. మేము ప్రేయర్ కి వెళ్ళిపోయేవారము. శ్రీ గురువుగారికి పొద్దున ముందు అమ్మగారే నమస్కరించుకొనేవారు.

ఇంక ప్రేయర్ అయ్యాక సూక్తాలు, స్తోత్రాలు అన్నీ శ్రీ గురువుగారితో పాటుగా చదివేవారు. శివపూజ కానీండి, హనుమ పూజ కానీండి, లలితా పూజ అయినా, గణపతి పూజ అయినా, హోమమైనా చక్కటి ఉచ్చారణతో, శ్రీ గురువు గారి బాణితో సరి చూసుకుంటూ అద్భుతమైన కంఠస్వరంతో ఆమె చదువుతుంటే ప్రసారమయ్యే తరంగాలు ఎంతో స్వాంతన కలిగించడం అందరికీ అనుభవమే. వారిరువురి గళం నుండి వెలవడే తరంగాల అనుభూతిలో ఎన్నిసార్లో (వారితోపాటు చదవడం మాని) ఉండిపోయేదాన్ని. అదొక అద్భుత అనుభూతే! అమ్మగారు పూజలలో కానీ, పుట్టినరోజులకు కానీ, ఏ శుభ కార్యాల్లో కానీ అతి శ్రావ్యంగా పాడే హారతి

పాటలు ఎంత బావుండేవో! అప్పుడప్పుడు అమ్మగారు తనలో తాను భజనలు పాడుకుంటుంటే వినడం జరిగింది. వింటుంటే ఎంతో హాయిగా ఉండేది.

దసరా పూజల్లో అందరికీ ఆ వేదిక మీద పార్వతీ పరమేశ్వరులు వేంచేసినట్లుగానే తోచేది. సర్వాలంకృతులైన అమ్మగారిని చూస్తే కదిలే అమ్మవారు కదలని అమ్మవారికి పూజ చేస్తున్నట్లుగా ఉండేది. ఆ పూజల్లో శ్రీ గురువుగారు, అమ్మగారూ పూలని అలంకరించే విధానం మాకు చాలా ఇష్టంగా ఉండేది. వారిరువురూ చూపులతోనే ఎక్కడెక్కడ పెట్టాలో సైగ చేసుకొని అక్కడ పూల అలంకరణ చేసేవారు. ఏ పువ్వు ఎక్కడపెడితే బావుంటుందో అదక్కడే ఇమిడేది. శ్రీ గురువుగారు పెట్టిన ఏ పువ్వయినా, ఇంకో చోట పెడితే బావుంటుందనిపిస్తే అమ్మగారు అది సరిచేసి శ్రీ గురువుగార్ని నవ్వుతూ చూసేవారు. వారూ నవ్వేవారు. మాకిది ఒక కన్నుల పండుగగా ఉండేది.

గురుపూజలే కానీండి, రోజువారీ రాధామాధవంలో జరిగే పూజలకే కానీండి హాజరు కాకపోవడం ఉండేదికాదు. అనారోగ్యాన్ని కూడా లెక్క చేసేవారు కాదు. మందులతో నడిపేసేవారు. ఓసారి నేను దసరా పూజల పది రోజులూ ఉండడం జరిగింది. ఆ ఏడాది అమ్మగారికి చికెన్ గునియా జ్వరం. పూజలు దేవుడెరుగు ఈమెకి పొద్దున్న అసలు లేచే ఓపికుంటుందా అనిపించేది. కానీ తెల్లవారేసరికి అమ్మవారితో పోటీ పడేలా లక్షణంగా తయారై కనిపించే వారు. అది ఆమె శక్తి స్వరూపానికి నిదర్శనం. మామూలుగా ఉండే నొప్పులకు ఈ నొప్పులు అదనం అన్నమాట. ఏ కార్యక్రమం కానీండి, శ్రీ గురువుగారితో దేశ విదేశాల ప్రయాణాలకు కానీండి తన అనారోగ్యాన్ని లెక్క చేసిందే లేదు.

రాధామాధవంలో జరిగే కార్యక్రమాల్లో ఆమె పర్యవేక్షణ అందరిలో ఒక రకమైన క్రమశిక్షణ ఏర్పరిచింది. ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేదు. ప్రసాదాలు ఏం చేయాలీ, ఎంత చేయాలి, రుచి ఎలా ఉండాలి అన్నీ సలహాలూ, సూచనలు ఇచ్చేవారు. ఎక్కడా వృధా కానిచ్చేవారు కాదు. ఆ విగ్రాహాలకి నగలు, పూలదండలూ సమకూర్చి వైభవం తెచ్చేవారు. పూజ అయినాకా ప్రసాదాలు ఆమె చేత్తో కొసరి కొసరి వడ్డించేవారు. అది ఆమెకి తృప్తి, తిన్నవారికీ ఆనందం.

దసరా పూజలకు అన్నీ ప్రదేశాల నుండి వచ్చే వాళ్ళం. అందరికీ వసతి సదుపాయాలు, అన్నపానీయాలు సరిగ్గా ఉన్నదీ లేనిదీ స్వయంగా చూసేవారు. మా అందరికీ బట్టలు పెట్టి పంపేవారు. బట్టలు పెట్టాలన్నా, ఎవరికయినా బహుమతులు ఇవ్వాలన్నా స్వయంగా బజారుకు వెళ్ళి కొని తెచ్చేవారు. భోజనాల సమయంలో ఆమె కూడా వడ్డనకి ఉపక్రమించేవారు. ఆఖరి మనిషికి కూడా పదార్థాలు అందాయా లేదా అని గమనించేవారు. ఇవిగాక ఊళ్ళకి వెళ్ళే వారికి రైల్లోకి భోజనాలు, నీళ్ళు ఏర్పాటు చేయించేవారు. వీలున్నంత వరకు అందర్నీ స్వయంగా సాగనంపేవారు. అందరికీ పుట్టినింటికి వచ్చి వెడుతున్నట్లుగా అనిపించేది. అసలు ఆ అప్యాయతకు కరిగిపోవలసినదే!

ఎవరమైనా వారికి వస్త్ర సమర్పణ చేసుకుంటే మరలా వారిని కలిసినప్పుడు అది కట్టుకొని

చూపించేవారు. అప్పుడు ఎంత ఆనందంగా ఉండేదో!

పొరుగూరు నుండి వస్తుంటే వారు వచ్చే వరకు ఎదురు చూస్తుండేవారు. లేట్ అయితే వాళ్ళకి ఫోన్ చేసేవారు. మా వరకు మేము ఎప్పుడూ ప్రేయర్ జరుగుతుండగా చేరేవారము. ఇంట్లోకి వెళ్ళే సరికి అమ్మగారు నవ్వుతూ "రండి, రండి ప్రయాణం బాగా జరిగిందా" అంటూ పలకరించి, "టీలు తాగి, స్నానాలు చేసి రండి" అని ప్రేయర్ హాల్ కి వెళ్ళేవారు. కేవలం మమ్మల్ని కలవడానికి మధ్యలో వచ్చేవారు. అలాగే వీడ్కోలు కూడా చెప్పేవారు. అంతటివారు అలా చేయవలసిన అవసరం లేదు. అయినా ఆ ప్రేమ అటువంటిది. అలాగే వచ్చినవారు క్షేమంగా వారి స్థానాలు చేరారా లేదా తెలుసుకొనేవారు.

వారికి తెలిసిన పరిధిలో ఎవరికయినా ఒంట్లో బాలేదన్నా, చికాకులున్నాయన్నా వారి క్షేమం కోసం తపనపడేవారు. ఆ తపన అలాంటి వారికి చాలాసార్లు క్షేమం కలిగించేది. అసలు అమ్మగారి నోటి వెంట ఏమన్నా వస్తే అది మేనిఫెస్ట్ అయిపోతుంది అనేవారు శ్రీగురువుగారు. అలా వారు అందరి బాగూ కోరేవారు.
మేము చాలా పండుగలు వారితో గడపడం జరిగింది. ప్రతి పండుగ ప్రాముఖ్యతను బట్టి అలంకరించేవారు. ముగ్గు బొమ్మగీసినంత చక్కగా పెట్టేవారు. వరలక్ష్మీదేవి అలంకరణ చాలా బావుండేది. కోడలు కూతురుతో పాటుగా మనుమరాలికి కూడా ఎంతో ముచ్చటగా శ్రావణ మంగళవార నోములు నోపించారు. అన్నీపద్ధతిగా జరగవలసినదే!

పండగలకు కుటుంబసభ్యులందరిని భోజనాలకి పిలిచేవారు. అందరికీ కొసరి కొసరి వడ్డన చేసేవారు. కడుపు నిండా ఆప్యాయంగా భోజనము పెట్టడంలో సిద్ధహస్తులు. ఇదే కాదు ఇంతమందిలో ఎవరి అభిరుచులు ఏమిటో గుర్తు పెట్టుకొనేవారు. ఇది అక్కడ భోజనం చేసిన వారందరికీ అనుభవమే! అమ్మగారి చేతి వంట మరువలేనిది. అంత అవలీలగా, అంత రుచిగా చేసేవారు. దోసెలు, రవ్వ దోసెలు, గారెలు, పొంగలి, పరమాన్నము, బజ్జీలు, వంకాయ గుత్తులు, పచ్చళ్ళు--- ఇలా చెప్పుకుంటూపోతే చాలా ఉన్నాయి. రెండు మూడుసార్లు అమ్మగారు చేసిన బిర్యానీ, చోలే కూడా రుచి చూసాము. వంక లేని వంట.
అమ్మగారు హైదరాబాదు వచ్చి వారి పుట్టింట ఉండేవారు. చిన్నవారిలా అనిపించేవారు. తల్లిదండ్రులు, తోబుట్టువులతో, వదినలతో సందడిగా ఉండేవారు. పదేళ్ళ కిందటి వరకు చెల్లెలితో స్కూటర్ మీద చిన్న దూరాలు తిరిగేవారు. ఎందుకమ్మా మేమువచ్చి తీసుకు వెడతామంటే, నాకు సరదా అనేవారు. శ్రీ గురువుగారితో వస్తే దివ్యకళాంజలి లో వారితోనే ఉండేవారు. అక్కడ నుండి ఒక్కరూ వారి పుట్టింటికి వెళ్ళాలంటే ఆటోలో వెళ్ళిపోతాననేవారు. బతిమాలి, బామాలి కారులో పంపేవాళ్ళము. అంత 'డౌన్ టు ఎర్త్' ఎనర్జి.
ఒక సద్గురువు ఏడు సంవత్సరములు వారి ఇంట ఉన్నారంటే నే ఆమె ఔన్నత్యాన్ని అర్థం చేసుకోవచ్చు. వారికి, వారిచుట్టూ ఉండేవారికి కావలసినవి అమర్చడంలో ఏమరుపాటు ఉండేదేకాదని అప్పటివారు చెప్తూంటారు. అన్నపూర్ణగా, మాతృమూర్తిగా అందరికీ భోజన సౌకర్యాలు స్వంతంగా చూసుకొనేవారట. ఆ కాలంలో ఇప్పుడున్న సుళువులూ, సౌకర్యాలూ ఏవి? ఇవిగాక విదేశీ సోదరబృందానికి ఆతిథ్యము. ఎం చెప్పాలీ? ఆమెకు ఆమే సాటి!

ఆమెకు శ్రీ గురువుగారు ప్రాణమైతే పిల్లలు ఇద్దరూ రెండు కళ్ళు. ఆమె ఆలనా పాలనే ఆ పిల్లలని అంత నిర్మలంగా, నిరహంకారులుగా, నిరాడంబరముగా, సంస్కారవంతులుగా తీర్చిదిద్దిందనడానికి ఏ మాత్రం సందేహం లేదు. అమ్మాయి ఇంటికి వచ్చి, తన ఇంటికి వెడుతుంటే కారుదాకా సాగనంపి, క్షేమంగా చేరిందో లేదో కనుక్కోనేవారు. అబ్బాయి భోజనానికి ఆలస్యంగా వస్తే నచ్చేది కాదు. కుటుంబం అంతా కలిసి భోజనాలు చేసేవారు. హాస్యోక్తులతో, అల్లర్లతో ఆ భోజనాల సమయం చాలా బావుండేది.

అమ్మగారికి సినిమాలు, సీరియల్సు ఇష్టం ఉండేది కాదు. కానీ మనమలు చాలా బావుందంటే వెళ్ళేవారు. మహదేవ్ సీరియల్ మాత్రం ఇంటిల్లిపాదీ కూర్చొని చూసేవారు. అమ్మగారికి క్రికెట్ చాలా ఇష్టమైన ఆట. చూసేవారు. ఇంట్లో కేరమ్స్ ఆడుతుంటే చిన్నవాడని మనమడి పక్షం తీసుకుంటూ ఉండేవారు. పెద్దమనమడు ఇంజనీరింగ్ లో చేరడం ఆమెకు ఎంతో ఆనందం కలిగించిన విషయం. ఆమెకు ఇద్దరి మనమల ఒడుగు కార్యక్రమాలు చాలా ఆనందం కలిగించాయి. కూతురు, కోడలు అనే తేడా లేదు. ఇద్దర్నీ ఒకేలా చూసుకున్నారు.

పనివారిని చాలా దయగా చూసేవారు. అయితే అశ్రద్ధగా చేస్తే ఒప్పుకొనేవారు కాదు. కానీ అన్నివిధాలా ఆదుకొనేవారు. బాధలు విని వెన్నలా కరిగిపోయేవారు. వారందరికీ అందుకే ఆమె అంటే భయంతో పాటు భక్తి, ప్రేమ ఉన్నాయి.

శ్రీగురువుగారితో దేశ విదేశ కార్యాక్రమాలన్నిటిలో వారితో సమానంగా పాల్గొనడానికి ఆమెకున్న అనారోగ్యానికి చాలా మానసికస్థైర్యం కావాలి. అది ఆమె వద్ద మెండుగా ఉంది. ఒకసారి నిశ్చయించుకుంటే ఎన్ని వందల మెట్లైనా అందరికన్నా ముందు ఎక్కేసేవారు. ప్రత్యక్ష సాక్షులము మేమే!

శ్రీ గురువుగారి ప్రవచనాలలో ముఖ్య అంశాన్నిపట్టుకోగల కుశాగ్రబుద్ధి కలిగినవారు అమ్మగారు. ఎన్ని కార్యక్రమాలున్నా శ్రీ గురువుగారి డిక్టేషన్లకి తయారుగా ఉండేవారు. నావాణితో సహా చాలా తెలుగు పుస్తకాలకి ఆమె డిక్టేషన్ తీసుకున్నారు. నాకు తెలిసి శ్రీ లలితా, ఏసుకథ పూర్తిగా ఆమె తీసుకున్నదే! ఆఖరుగా ఆమెను కలిసినప్పుడు, 'ఏసుకథ పూర్తయి పోయింది. నాకు చాలా దు:ఖం వచ్చేసింది' అని చెప్పారు. అంతగా లీనమయ్యేవారు అలా వ్రాస్తున్నప్పుడు.

శ్రీ గురువుగారి ఆరోగ్యం గూర్చి చాలా ఆందోళనగా ఉండేవారు. 'అందరూ రమ్మంటారు. ఆయన్ని గూర్చి ఆలోచించరు. ఆయనేమో మాట ఇచ్చేస్తారు'. అంటూండేవారు. ఆయన అలసిపోతారని బాధ పడేవారు. సహజమేగా! అలా అని శ్రీ గురువుగారి కార్యక్రమాలకు ఎప్పుడూ తోడ్పడేవారే కానీ అడ్డుచెప్పేవారు కాదు. వారి సహకారమే లేకపోతే శ్రీ గురువుగారు ఇన్ని కార్యక్రమాలు చేయగలిగేవారా?

క్రమశిక్షణ, కార్యదీక్షత, కార్యదక్షత, కార్యకౌశలతతో పాటు దయ, జాలి, ఇంకొకరికి ఎప్పుడూ ఏదో ఇవ్వాలనే తపన, నిరహంకారం, ఇలా ఎన్నో సద్గుణాలు కలిగినవారు అమ్మగారు. అంతటి గురువుగారికీ సహధర్మచారిణిగా, ఓ మంచి తల్లిగా, రెండువైపుల కుటుంబాలకూ ఆలంబనగా, ఏ ఎం.బి.ఏ.లూ పనికిరానంత

సమర్థవంతంగా తెరవెనుక, తెర ముందు కూడా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించగల శక్తి స్వరూపిణిగా, సమయానుకూలముగా సలహాలూ, సూచనలూ ఇస్తూ, తమ పరిధిలో ఉన్న అందరి క్షేమంకోరే మాతృమూర్తిగా, అందరికీ తృప్తిగా, ప్రేమగా కడుపు నింపే అమ్మగా - ఇలా ఎన్నిరూపాలలోనో ఆమెని ఆవిష్కరించుకోవచ్చు. శ్రీ గురువుగారి రాజయోగానికి వైభవం తెచ్చింది అమ్మగారంటే అతిశయోక్తి కాదు. ఇద్దరూ సమఉజ్జీగా, అర్ధనారీశ్వర తత్వానికి ప్రతీకగా ఉంటారని మాలో ఉన్న భావన. ఆమెని గూర్చి రాయవలసినవి ఎన్నో ఉన్నాయి. అసలు ఆ బంగారు తల్లిని గూర్చి ఎంత రాసినా తక్కువే!

అలాంటి ఆ మహారాజ్ఞిని శ్రీమాతగా మనందరి మనస్సులనే సింహాసనం మీద ఎప్పటికీ చిరునవ్వుతో అలరారుతూ, ఆశీర్వదిస్తూ, అనుగ్రహిస్తూ నిలచి పొమ్మని కోరుతూ ఆమె పాదాల 'తల్లీ జగజ్జననీ లోకమాత శరణోమ్ శరణు' అని తలవంచి నమస్కరిస్తున్నాను.

# మధుర స్మృతులు

కె. సుజాత
నవ గోపికా సంఘము (భాగ్యనగరం)

పూజ్యులైన అమ్మగారి తో మొదటి పరిచయము రాధామాధవములో జరిగినది. నేను, నా సహోదరి శ్రీమతి ఇందిర గారు గురుదంపతి దర్శనార్థము రాధామాధవానికి వచ్చి, ఉదయము ప్రార్థన లో పాల్గొన్నాము. ఆ తరువాత ఫలహారం ఆవిడే స్వయముగా, రుచికరంగా, తయారుచేసి తమ స్వహస్తాలతో మాకు అందించారు. ఆవిడ చేతి ప్రసాదం తినే అదృష్టము మాకు దక్కినది.

అప్పటికి మేమందరమూ గురువు గారు చెప్పిన భాగవతము వ్రాసుకొని సత్సంగములో చదువుకుంటున్నాము. అది విన్న సభ్యులందరూ గురుదంపతితో ఆ అనుభూతిని పంచుకోవాలని అభిలాష పడుతున్న కారణముగా మేము రమ్మనమని ఆహ్వానించాము. మా విన్నపము స్వీకరించి మా బృందంతో కొంత సమయము గడపడానికి మెహెదిపట్నము వచ్చారు. బృందంలోని సోదరీమణులు భాగవత అనుభూతులను మనసు విప్పి పంచుకున్నారు. మా ఇంటికివచ్చి కొంత సమయము గడిపి, నారదుని ప్రజ్ఞ ఇక్కడ తిరుగుతున్నదని చెప్పారు. ఆ రోజు మాకు పర్వదినం. ఫలహారం తీసుకొని వెళ్లారు. కొంత సేపు అమ్మ గారితో  గడ పడము జరిగినది.

అమ్మగారితో మాకు ఎక్కువ పరిచయం భద్రాచలంలో లభ్యమయింది. అమ్మగారికి అరవై వసంతములు నిండిన శుభ సందర్భములో పాల్గొనేందుకు మాకు అవకాశం కలిగింది. అమ్మగారికి సువాసినీ పూజ చేసి నేను, నాతోటివారు ధన్యులమయ్యాము. అప్పటినుంచి అమ్మగారి ప్రేమానురాగాలకు పాత్రుల మయ్యాము. అనేక సందర్భాలలో మా మీద ఆమె అపార కరుణా కటాక్షాలను కురిపించారు.

శ్రీమద్భాగవత ప్రథమస్కంధం ( మాస్టర్ K P K. గారి ప్రవచనాల సంపుటి) ఆవిష్కరణ రాధామాధవంలో జరిగింది.  ఆ రోజు మా అందరికీ సువర్ణ దినము. అమ్మగారు ఆ పుస్తకాన్ని చూసి తమ ఆనందాన్ని వ్యక్తము చేశారు. భాగవతయజ్ఞంలో పాలుపంచుకుని అక్కడికి వచ్చిన మా అందరికీ పసుపు, కుంకుమలతో పాటు వస్త్రములను కూడా ఇచ్చి మమ్మల్ని ఆశీర్వదించారు.
గురు దంపతి ఇచ్చిన ఆశీర్వచన బలం, స్ఫూర్తి తదుపరి రెండు, మూడు స్కంధములు పూర్తి చేయడానికి దోహదపడిందని మా ప్రగాఢ నమ్మకం.

ఎప్పుడు చెరగని చిరునవ్వుతో, ప్రతీ వ్యక్తిని ఆప్యాయతతో పలకరింపు, నిశిత దృష్టితో అందరినీ గమనించి, ఎవరికి ఏది కావాలో అది ఏర్పాటు చేసే ఆదరణ ఆమెకి వన్నె తెచ్చే ఆభరణాలు.
ఇన్నివేలమంది సంఘ సభ్యులలో ఆమె వ్యక్తుల పేర్లు గుర్తుపెట్టుకోవడం ఆమె జ్ఞాపకశక్తికి తార్కాణం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్ని మధురస్మృతులో ఆ తల్లితోటి.

ఆమె యజ్ఞార్థం జీవించారు. Master E.K. గారి మానస పుత్రిక.  Master K.P.K. గారి అడుగు జాడలలో నడిచిన ఆ ధన్యజీవి, పుణ్యమూర్తి జీవితమే అందరికీ అనుసరణీయం. పరమగురువుల కరుణకి పాత్రురాలయి వారి పాద పద్మముల చెంత ఒక కుసుమంగా మారిన సాధకురాలు.  ఆవిడ మాటలలో స్వచ్ఛత, సున్నితత్త్వము, ప్రేమ కలబోసిన అమృతోపేయమైన ఆదరణ కనిపించేది. వీణానాదమును బోలిన కంఠ ధ్వనితో విశ్వమయమైన మాతృప్రేమ, కరుణ తో గూడిన  శుభ పలుకులు ఆవిడ వైఖరీ వాక్కుగా వ్యక్తమై అందరికీ అనుసరణీయమైనవి.

గురువు గారి ద్వారా వ్యక్తమైన గ్రంథముల వెనుక ఆవిడ తోడ్పాటు, సహకారమున్నాయి. ఆ పుస్తకాలు అందరికీ మార్గదర్శకము అయినవి. మనస్సు లోని భావాలను, చెప్పాలనుకున్న ఆలోచనలని మౌనముగా ఇతరులకు అందించే ప్రజ్ఞామూర్తి. పలకరింపుతోనే ఆత్మీయతను, ఆహ్లాదాన్ని చిరునవ్వుతో పంచే అమృత మూర్తి. ఆ మాతృమూర్తికి ఇవే మా ప్రణామములు

# మాతృమూర్తి

శైలజ జోషి
సద్గురు తపోవనం (బెంగుళూరు)

పూజ్యురాలు మాతృసమానురాలు అయిన అమ్మగారితో నేను గడిపిన 25 సంవత్సరముల నా అనుభవాలను అందరితో పంచుకోవాలని నా ఈ చిన్ని ప్రయత్నము.

మొదట ఆవిడ పరిచయం బళ్ళారి గురుపూజలలో. ఆ సందర్భంలో మాస్టర్ గారు, అమ్మగారితో కలిసి హంపి యాత్ర కూడా చేయడం జరిగింది. ఆవిడ చెసే ప్రతి పనినీ గమనిస్తూ నన్ను నేను సరిదిద్దుకోవడం మొదలు పెట్టాను. 2000 సంవత్సరం నుండి నాకు, మావారికి, మాస్టర్ గారి కుటుంబంతో కలిసి ప్రయాణాలు చేసే అవకాశం దొరికింది. వీటి ద్వారా, ఆవిడ పది మందిని పలకరించే విధానము, వారి కష్ట సుఖాలు అడిగి తెలుసుకోవడం గమనించి నేర్చుకున్నాను. బెంగుళూరు వచ్చినప్పుడల్లా ఇక్కడ ఉన్న ప్రతిఒక్కరినీ తనవారిగా భావించి ఆప్యాయంగా పలకరించేవారు. ఎవరైనా కనిపించక పోతే వారి క్షేమ సమాచారాలు ప్రత్యేకంగా అడిగి తెలుసుకునే వారు.

మా కుటుంబ పరంగా నాకు ఎన్నో విషయాలు ఒక తల్లిగా, గురుపత్నిగా తోడూ నీడగా ఉంటూ, మా పిల్లల జీవితాలలో కళ్యాణ తిలకం దిద్ది ఒక మరపు రాని ముద్ర వేశారు. తపోవనం పిల్లలందరికీ ప్రేమ, ఆదరణను పంచి ఇక్కడున్న అందరి మనస్సులలో అనురాగము అనే నందాదీపాన్ని వెలిగించి సదా తన నవ్వుతో ఆనంద మూర్తిగా వెలిగారు.

2019లో మా అమెరికా ప్రయాణానికి మమ్మల్ని ఆశీర్వదించి మయామి లో మేమిద్దరు ఎక్కడా భోజనానికి కష్టపడకుండా దగ్గర ఉండి ఏది తినాలో అన్నీ చెప్పి మేము మా అమ్మాయి దగ్గరికి చేరగానే వీడియో కాల్ చేసి మా ప్రయాణ వివరాలు తెలుసుకొన్నారు. అటువంటి ఆప్యాయత అమ్మవారు ప్రతినిత్యం కనబరిచేవారు.

నాకు ప్రతి విషయంలో మార్గదర్శనం చేసి, ఒక ఆదర్శ మూర్తిగా నా జీవితాన్ని నింపిన మాతృమూర్తి, అమ్మగారి పాద పద్మములకు నా నమస్సుమాంజలి.

## శ్రీ మాత్రే నమః

**Dr. V. మీనాక్షి**
**విశాఖపట్నం**

అమ్మగారు శ్రీమతి కృష్ణకుమారి గారి గురించి భావపరంపరలు అనేకములున్నా, భాష లోనికి అనువదించగలిగిన కొన్ని భావకుసుమములను అమ్మగారి పాద పద్మములకు నమస్కరించి సమర్పణము చేసికోనుచున్నాను.

శ్రీమతి కృష్ణకుమారి గారు విశ్వ కుటుంబిని. జగద్గురు పీఠం నందు భారతీయ సోదర సోదరీమణులకే కాక పాశ్చాత్య బృందములందరికీ కూడా మాతృవాత్సల్యమును పంచిన 'శ్రీమాత'. అందరినీ చిరునవ్వుతో పలకరించుచూ, అందరియోగ క్షేమముల గురించి తెలుసుకొనుచూ, తన అమృత హస్తములతో అందరి ఆకలి తీర్చే 'అన్నపూర్ణ'

అమ్మగారి గురించి భావన చేయగానే మదిలో మెలిగే రూపం పార్వతీ పరమేశ్వరులే నడచి వచ్చుచున్నారు అన్నట్లుగా మాస్టర్ గారిని అనుసరించుచూ, చిరునవ్వు చిందించుచూ, కంటి చూపులతోనే అందరినీ పలకరించుచూ, 'సర్వాలంకార భూషిత'యై ముకుళిత హస్తములతో ఆమె కనబడి మమ్మల్ని ఆశీర్వదించుచున్నట్లు కనబడే రూపం. కనులతో పలకరించుచునే పరిసరములను పరికించుచూ, కనుసైగలతోనే కార్యకర్తలను ఆదేశించుచూ, జరగవలసిన కార్యక్రమములను మొదటి నుంచి తుది వరకు అందరితో కలిసి, అంటా తానై ఏర్పాట్లను ప్రత్యక్షముగా పర్యవేక్షించుచూ, పరోక్షముగా సూచనలిచ్చుచూ, జగద్గురు పీఠం, ముఖ్యంగా 'రాధామాధవం'లో జరిగే కార్యక్రమములు దిగ్విజయముగా జరుగుటకు తనవంతు కర్తవ్యమును నిర్వహించుచూ మమ్మల్ని ప్రేమతో పాలించే 'శ్రీ మహా రాజ్ఞి'.

అమ్మగారితో ఉన్న 15 సంవత్సరముల సాన్నిధ్యం మావంటి ప్రాథమికమైన సాధకులకు ఒక అపురూపమైన వరం. ముఖ్యముగా రాధామధవంనందు జరుగు నిత్య క్రతువులందు అమ్మగారి క్రమం తప్పక పాల్గొను విధానము, క్రమ శిక్షణ, స్వరబద్ధమైన సూక్త పారాయణము అందరికీ అనుసరణీయము. శరన్నవరాత్రులలో అమ్మగారు శ్రీ మహాలక్ష్మి స్వరూపముగా గోచరిస్తారు. వినాయక చవితి మొదలుకొని విజయదశమి పూజలకొరకు ఏర్పాట్లలో అమ్మగారిదే కీలకమైన పాత్రగా గోచరించును. పూజలలో చేయు విశేష అలంకరణకు సంబధించిన విషయములందు పాల్గొను కార్యకర్తలకు విశేషముగా సాధనా పరముగా క్రమశిక్షణ అలవడుటకు మంచి  అవకాశము. పాల్గొను సాధకులకు స్ఫూర్తిదాయకము. ఏటికేటికి పెరుగు సాధకుల సంఖ్యయే దానికి తార్కాణము.

అమ్మగారి పుట్టినరోజు జూలై 22 తారీఖు నుండియే మాకు శ్రావణమాసము ఆరంభమైనట్లుండును. 'శ్రీ లలిత' వ్యాఖ్యానము తొమ్మిదవ భాగము అమ్మగారి షష్టిపూర్తి సందర్భముగా అమ్మగారి చేతులమీదుగా

ఆవిష్కరింపబడుట విశేషము. తొమ్మిది అనగా అమ్మగారి సంఖ్య కదా. ఇది మాస్టర్ గారికి అమ్మగారి యెడల ఉన్న విశేష ఆదరాభిమానములకు తార్కాణము. భద్రాచలమున అమ్మగారి షష్టిపూర్తి మహోత్సవములలో పాల్గొనిన జగద్గురు పీఠ సభ్యులందరికీ మంచి స్పూర్తినిచ్చినది. విశేషముగా అమ్మగారు అటువంటి పుణ్యక్షేత్రములలో ఆచరించిన వస్త్రదానము, అన్నదానము అందరికీ పుట్టినరోజు జరుపుకొనుటకు ఒక అద్భుతమైన మార్గదర్శకముగా నిలచినది. మాస్టర్ గారి దంపతి నిర్వర్తించు సేవా కార్యక్రమములు అందరికీ స్పూర్తి దాయకము.

శ్రావణ మాసమున వరలక్ష్మీ వ్రతము నాడు అమ్మగారు వరలక్ష్మీదేవి కి చేయు విశేషమైన అలంకారము అందరినీ ముగ్ధులను చేయును. స్త్రీలందరూ ఆ రోజు అమ్మగారి ఆశీర్వచనం కొరకు ఎదురుచూచు చుందురు అనుటలో అతిశయోక్తి లేదు. ఆ స్పూర్తితోనే మా ఇంటిలో కూడా పేరంటమునకు అందరిని ఆహ్వానించి ముత్తైదువుల ఆశీర్వచనము తీసుకొనుట ఎంతో శ్రేయస్కరమని తలచి ఆరంభించితిని.

మాస్టర్ గారి దంపతి రాధామాధవమునకేగిన తొలి రోజులలో మాస్టర్ E K గారి ఆధ్వర్యమున 40 రోజులు లక్ష్మినారాయణ పూజ, 40 రోజులు రుద్రాభిషేకము, 40 రోజులు హోమము తెల్లవారుఝామున 4.30 కు నిర్వహించినారని మాస్టర్ గారు చెప్పిఉన్నారు. ఈ దినములలో విశేషముగా అమ్మగారు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రసాదములు వండి పూజాది కార్యక్రమములు నిర్వర్తించినారు. ఆమె మహా శక్తిస్వరూపిణి. అమ్మ గారు 'అన్నపూర్ణ'.

మాస్టర్ గారు 'అందరికీ అన్నము పెట్టుము. అది మంచిది.' అని చెప్పగా ఆమె ఇంటిదగ్గర వండి కనకమహాలక్ష్మి గుడి దగ్గర అన్నార్తులకు అన్న సంతర్పణము చేయుచుంటినని తెలిపారు. అటులనే అమ్మగారు హోమాది కార్యక్రమములకు తయారు చేసిన ప్రసాదము రుచి అందరికీ తెలియును. పాశ్చాత్య దేశములనుండి వచ్చిన సోదర సోదరీమణులందరూ అమ్మగారి చేతిమీదుగా ప్రసాదము తీసుకొనుటకు ఉవ్విళ్ళూరుచుందురు. అదే అశీర్వాదముగా భావించుట చూచుచుందుము.

'Circle of Good Will' సంస్థ కృష్ణాశ్రమమున అమ్మగారు శ్రీమతి కృష్ణకుమారి గారి పేరున 'అన్నపూర్ణ పథకము' ప్రారంభించి ఎందరో అన్నార్తుల ఆకలి తీర్చుచున్నారు. స్వయముగా అన్నదానము చేయలేని ఎందరో ఈ కార్యక్రమములలో పాల్గొనుటద్వారా మాస్టర్ గారి ఆశీర్వచనము పొందుచున్నారు.

'ధనిష్ఠ' సంస్థకు శ్రీమతి కృష్ణకుమారి గారు 'chairman' గా విశేషమైన సేవలు అందించి ఉన్నారు. మాస్టర్ పార్వతీకుమార్ గారు తెలుగులో రచించిన పుస్తకములకు అమ్మగారే dictation తీసుకొని అవి ప్రచురణకు వచ్చే దాకా కృషి చేసి ఉన్నారు. ముఖ్యముగా 'శ్రీ లలిత' వ్యాఖ్యానము వ్రాయుచున్నప్పటి దృశ్యము మాకు అత్యంత రమణీయముగా తోచును. మాస్టర్ గారు, అమ్మగారు పూర్వపు రాధామాధవం వరండాలో కూర్చుని ఉండగా అనేకమార్లు పూజా కార్యక్రమములకు వచ్చినప్పుడు దర్శించుట జరిగినది. మాస్టర్ గారు కనులు మూసుకొని వ్యాఖ్యానము చేయుట, అమ్మగారు లిఖించుచుండగా ఆ దృశ్యమును చూచినపుడు మాస్టర్

గారి మేధస్సు నుండి సరస్వతీ నది అంతర్వాహినిగా వచ్చి మాస్టర్ గారి వాక్కు అనే గంగా నదిగా బయల్పడి అమ్మగారు లిఖించుచున్న నల్లని అక్షరముగా యమునానది వలె తోచుచుండెడిది. ఆ 'ప్రయాగ' దర్శనము మాకు ఒక మధురమైన అనుభూతి.

'ధనిష్ఠ' సంస్థ ప్రధానముగా మాస్టర్ గారి ప్రచురణల కొరకు ఆరంభింప బడిన సంస్థ అయిననూ అమ్మగారి స్ఫూర్తి తగులగనే అన్నదానాది కార్యక్రమములకు శ్రీ కారం చుట్టబడుట విశేషము. ఈనాటికీ ప్రతి మాసమునందునూ ఇంటివద్దనే మాస్టర్ గారి కుటుంబ సభ్యులందరూ కలిసి ఆహార పదార్థములు వండి, అన్న సంతర్పణము 'ధనిష్ఠ' సంస్థ ద్వారా జరుపుచూ అందరికీ స్ఫూర్తినిచ్చుచున్నారు. పిల్లలతో, మనుమలతో ఈ కార్యక్రమము చేయుట ద్వారా ముందు తరములవారికి కూడా ఉత్తమ సంస్కారములలవరచి మాస్టర్ గారి దంపతి అందరికీ ఆదర్శమూర్తులుగా నిలిచినారు.

'మునిమానసహంసికా' - అమ్మగారు మాస్టర్ E K గారి "మానస పుత్రిక" అనునది అందరికీ తెలిసిన విషయమే. రాధామాధవం నందు ఏడు సంవత్సరములు విశేషముగా మాస్టర్ E K గారికే కాక జగద్గురు పీఠమున మాస్టర్ గారి సందర్శనార్థము వచ్చిన అనేకమందికి విశిష్టసేవలు అందించియున్నారు. ఆమె మాస్టర్ E K గారే కాక అనేకమంది గురువుల ఆదరణ ప్రేమ పొందినారు. U. G. Krishnamurthy (Switzerland), భక్తరాజ్ మహరాజ్ గారు, సద్గురు శివానందమూర్తి గారు, శ్రీమాన్ భాష్యం అప్పలాచార్యులవారు ఇత్యాది గురువుల ఆశీర్వచనములు పొంది ఉన్నారు. ముఖ్యముగా ఈమె పుట్టపర్తి సత్య సాయి బాబా గారి, షిర్డీ సాయిబాబా గారి పట్ల విశేషమైన భక్తి ప్రపత్తులు కలిగి ఉండిరి.

'దేవకార్య సముద్యతా': 1972 సంవత్సరమున అమ్మగారి వివాహము మాస్టర్ గారితో జరిగిన రోజునుండి ఆమె తనను తానే పరమగురువుల దివ్య ప్రణాళికకు అంకితం గావించుకొని మాస్టర్ E K గారి మార్గ దర్శకత్వమున, మాస్టర్ పార్వతీకుమార్ గారిని అనుసరించుచూ అత్యంత దీక్షతో పట్టుదలతో తనవంతు కర్తవ్యమును నిర్వర్తించిన ధన్యజీవి. రాధామాధవము నందు జరుగు కార్యక్రమములే కాక జగద్గురు పీఠం నిర్వర్తించు కార్యక్రమములు మాస్టర్ గారితో కూడి ఎంతో సమర్థవంతముగా నిర్వర్తించినారు. భారత దేశమున జగద్గురు పీఠం వివిధ కేంద్రములలో జరుగు గురు పూజా కార్యక్రమములే కాక, పాశ్చాత్య దేశములందు జరుగు కార్యక్రమములకు తన శరీర పరిస్థితిని కూడా లెక్క చేయక అకుంఠిత దీక్షతో పాల్గొని ప్రాక్ పశ్చిమ సమన్వయ యజ్ఞమును జయప్రదం గావించుటలోమాస్టర్ గారికి తన సహకారమును పరిపూర్ణముగా అందించినారు.

భారత దేశ సంప్రదాయములో తలమానికమైన 'కుటుంబ వ్యవస్థ' యొక్క ప్రాముఖ్యము మాస్టర్ గారి సహధర్మచారిణిగా తన ఆచరణ ద్వారా అందరికీ, ముఖ్యముగా పాశ్చాత్యులకు తెలియచేసిన ఆదర్శ గృహిణి, ఆదర్శ మాత. పాశ్చాత్య సోదరసోదరీమణులకు అమ్మగారనిన వల్లమాలిన అభిమానము, ప్రేమ. మాస్టర్ గారి దంపతిని వారు 'ఆదర్శ దంపతిగా' కొలుచుచున్నారు. ప్రాక్ పశ్చిమ సమన్వయ యజ్ఞములో భాగముగా మాస్టర్ గారితో కలిసి మూడు మార్లు భూ ప్రదక్షిణము నిర్వర్తించిన ధన్య జీవి, యశస్విని.

అమ్మగారి చేత అన్నప్రాశనము, నామకరణము, భోగి పళ్ళు, శ్రీమంతము, వివాహము ఇత్యాది క్రతువుల యందు ఆశీర్వచనము పొందినవారు ధన్యులు. పాశ్చాత్యులు కూడా ఇటువంటి క్రతువుల ప్రాశస్త్యము తెలుసుకొని మాస్టర్ గారి పుణ్యదంపతి ఆశీర్వచనము కొఱకు నిర్వహించుకొనుటకు అమితమగు ఉత్సాహము చూపించుచుందురు. అమ్మగారి ఆశీర్వచన బలము గురించి మాస్టర్ గారే స్వయముగా చెప్పి ఉన్నారు. మా రెండవ అబ్బాయి పరీక్షల ముందు మాస్టర్ గారి ఆశీర్వచనం కోరగా, 'నా కంటే మీరు ఆమె ఆశీర్వచనమును పొందుట ఎక్కువ శ్రేయస్కరము'. అని చెప్పి ఉన్నారు.

రాధామాధవం లో అమ్మగారి మట్టెలసవ్వడి వినిపించుచునే ఉండును. ఆమె ప్రేమతో కూడిన వాక్కు ప్రతిధ్వనించుచునే ఉండును. ప్రతి కార్యక్రమమున ఆమె నిర్దేశించిన, ఆచరించి చూపిన విధి విధానము అందరికీ స్పూర్తినిచ్చుచునేఉండును. అందరి హృదయములలో ఆమె నిత్య సుమంగళి గా జీవించియే ఉందురు. ఆమె మాతృవాత్సల్యం తో కూడిన చూపు అందరినీ ఆశీర్వదించుచునే ఉండును.

అందరికన్నా చక్కని తల్లికి సూర్య హారతి
అందాలేలే చల్లని తల్లికి చంద్ర హారతి
రవ్వల తళుకుల కళకళ జ్యోతుల కర్పూర హారతి
సకల నిగమ వినుత చరణ శాశ్వత మంగళ నాయకి.

# మధుర స్మృతులు

A. లక్ష్మి ప్రసన్న
భాగ్యనగరం

అమ్మ అన్న పదానికే అందము నీవమ్మా
అమ్మ ,అక్క,అత్త అన్నీ మాకు నీవైతివమ్మా
అన్నపూర్ణవై అందరి ఆకలి తీర్చితి తివమ్మా
అమ్మదనం లోని కమ్మదనం చూపితి వమ్మ.

గూటాల వంశంలో పుట్టిన జ్యోతివమ్మా
కంభంపాటి వంశంలో వెలుగు నింపితివమ్మా
పార్వతీ కుమారుని సహచరి వైతి వమ్మా
అర్ధాంగి గా తోడు నీడ అన్నీ నీవైతివమ్మా.

మాస్టర్ E K .గారి కృపను పొందితి వమ్మా
ఆ మహనీయుడు చూపిన బాటలో పయనించితివమ్మా
సద్గురువైన భర్త తో సహ జీవన సౌందర్యం చూపితివమ్మా
ఆధ్యాత్మికం,సంఘసేవ,నీకు పూలబాటలు కదమ్మా.

పెద్దా,చిన్నా,పిల్లా, పాపల చేర దీసితి వమ్మా
అందరినీ నీ వారుగా భావించితి వమ్మా
విదేశీయుల మనసులు గెలిచిన తల్లివమ్మా
నీ ప్రేమ వాహిని లో మురిసి పోని వారెవ్వ రమ్మా.

ఆదర్శ కుటుంబానికి మహిళా ప్రతినిధి వమ్మా
ఆత్మీయుల మదిలో వెలసిన దేవతవమ్మా
ఆప్యాయతతో అందరినీ చేర దీసితివమ్మ
అనురాగంతో అందరి మనసులు
గెలిచితివమ్మ.

మీ సాంగత్యం మాకొక విరిసిన ఆనంద వనం
మీ దీవెన మా మనసుల కొక ఆశల పల్లకి
మీ స్మృతులు మా మనసు పొరల్లో పదిలం
మీ రూపం మా గుండె గుడిలో వెలసిన దైవం.

# మేము చాలా అదృష్టవంతులం

మైనంపాటి లక్ష్మి
భాగ్యనగరం

ప్రసరించెను మాపై గురువుగారి కృపా దృష్టి
కురిసెను అమ్మగారి అనురాగ వృష్టి
మేము చాలా అదృష్టవంతులం
గురువను సూర్యుని ప్రక్క ఆయన వెలుగుగా ఉంటున్న
అమ్మ మాకు ఆయన చల్లని నీడ ప్రసాదించారు
మేము చాలా అదృష్టవంతులం
గురువుగారు మొదలెట్టిన దైవస్తుతిని
అందుకున్న అమ్మగారి మధురమైన కంఠధ్వని
మా మదిలో ఎల్లప్పుడు ప్రతిధ్వనిస్తున్నందుకు
మేము చాలా అదృష్టవంతులం
ఏళ్ల తరబడి మాయని శ్రద్ధ, భక్తి క్రమశిక్షణలతో
అమ్మ, అయ్య వొనరించిన పూజాది కార్యక్రమములు
కళ్ళకు కట్టుకుపోయిన ఆ వైభవమును చూసిన
మేము ఎప్పటికీ అదృష్టవంతులం
సూర్యుని వెలుగు ఇక సూర్యుడిలో ఐక్యం చెంది
మా అందరినీ ఎల్లప్పుడూ దీవిస్తూ ఉంటుందని భావిస్తున్న
మేము చాలా అదృష్టవంతులం
ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు
గురువు గారు, అమ్మగారు వంటి వర్ణనాతీతమైన అద్భుత చరిత్ర గల
మహానుభావుల దర్శనభాగ్యం తరచు కలుగుతున్న

మనమందరమూ చాలా అదృష్టవంతులం !!!

శ్రీదేవి కిషోర్
భాగ్యనగరం

గురుపత్ని గారి గురించి చెప్పడమంటే ఒక పరిపూర్ణ స్త్రీమూర్తి గురించి చెప్పడమే !!

అమ్మగారు/గురుపత్నిగారి గురించి నాకు అనిపించినవి ఎన్నో ఉన్నా సప్తపదుల రూపంలో కొన్ని మీ ముందుంచుతున్నా.

వివాహం జరిగాకా ఒక స్త్రీ ఎలా ఉండాలో మనకు కొన్ని ధర్మాలు ఉన్నాయి. ఆవి తెలుసుకోవడమే కాక ఆచరించి చూపించారు.

### పతియే ప్రత్యక్ష దైవం

ప్రతిరోజు భర్త(గురువుగారు) కన్నా ముందు లేవడం, లేస్తూనే వారి పాదాలకు దణ్ణం పెట్టడం, గురువుగారి మనసెరిగి మసలుకుంటూ, వారి ఆలోచనలను, వాక్కునూ త్రికరణ శుద్ధిగా అనుసరిస్తూ, ఆచరిస్తూ జీవించారు.

### అత్తింటి వారిని గౌరవించటం

ఒక పెద్ద ఆఫీసరు గారి కుమార్తె అయినా కంభంపాటి వారి ఇంటి కోడలయ్యాకా కుటుంబ బాధ్యతని ఎంతో ఆనందంగా స్వీకరించి కోడలిగా, వదినగారిగా, అక్కయ్యగా, చెల్లెలిగా, అన్ని బంధాలతో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు.

### బంధు మిత్రులని ఆదరించటం

ఇంటికి ఎప్పుడూ వచ్చి పోయే బంధువులతో ఇల్లంతా కళకళలాడుతూ ఉండేది. బంధువులకీ, సన్నిహితులకీ కష్ట సమయాల్లో ఓదార్చి, ఆనంద సమయాలలో ప్రోత్సాహమిచ్చే చక్కటి స్నేహితురాలుగా నిలిచారు.

### సహకారం, సహచర్యం

పరమగురువుల ఆదేశాలకనుగుణంగా మాస్టరు E K. గారిని అనుసరించి దేశవిదేశ కార్యక్రమములతో గురువుగారి ఆధ్యాత్మిక ప్రయాణం సాగే సమయంలో ఇంటికి సంబంధించిన పనులని అమ్మగారే బాధ్యత పడటం, అంతే కాకుండా గురువుగారికి చేదోడు వాదోడుగా అన్ని పనులలోనూ సహకారం అందించారు. ఇద్దరు

పరమగురువులు - మాస్టరు E K గారు, మాస్టరు K P K గారికి ఏ సమయానికి ఏది కావాలో వారడగక మునుపే అమరుస్తూ, వారి ఆధ్యాత్మిక మార్గానికి ఎటువంటి అంతరాయం కలుగకుండా శ్రద్ధాభక్తులతో శుశ్రూషచేశారు.

## అమ్మ, విశ్వ జనని, వసుధైక కుటుంబం

ప్రతి తల్లీ తన పిల్లల్ని అపురూపంగా పెంచుకుంటుంది. గురుపత్ని గారు మాస్టర్ E K గారి అనుగ్రహం, గురువుగారి సహచర్యం వలన తన ఇద్దరి పిల్లలకే కాక అందరికీ అమ్మ అయ్యారు. ఎందరో పిల్లలకు తమ చేతులమీదుగా అన్నప్రాశనలు అక్షరాభ్యాసములు, భోగిపళ్ళు, ఉపనయనములు, వివాహములు మొదలైనవి జరిపించారు, కొన్ని వేల మందికి మాతృమూర్తిగా నిలబడ్డారు. కుటుంబంలో బాధ్యతలు నిర్వర్తించుకుంటూ నెమ్మదిగా కుటుంబ పరిధిని పెంచుకుంటూ దేశవిదేశాలలోని బృందాలకి అమ్మ అయ్యారు. అందరికీ తండ్రిగా గురువుగారు, అందరికీ తల్లిగా గురుపత్నిగారు అవటమే కాక బృందంలోని సభ్యులందరూ ఎవరి కుటుంబం వారిది అనే పరిధిని నుండి అందరి కుటుంబం వసుధైక కుటుంబముగా మలిచారు.

## ఆదర్శ మహిళ/ స్ఫూర్తి ప్రదాత

సాంప్రదాయ పద్ధతితో పాటూ ఆధునిక భావాలను కూడా కలగలుపుకుంటూ అటు పెద్దవారి మన్నలనూ, ఇటు చిన్నవారి మనస్సులనూ గెలుచుకుంటూ కాలానుగుణంగా ఎటువంటి మార్పులవసరమో వాటికి తమను తాము ఎట్లా మలచుకోవాలో నిశ్శబ్దంగా తన నడవడికతో నేర్పారు. మేరు నగవులాంటి గురువుగారి వెనుక నిలుచున్నా బంగారానికి తావి అద్దినట్లుగా గురువుగారి ప్రతీ కార్యక్రమములోనూ అలుపెరుగకుండా పాల్గొంటూ, అవసరమైన సూచనలతో తమదైన ముద్రవేస్తూ, మరింత ముందుకు తీసుకువెడుతూ స్ఫూర్తి నింపారు.

## అర్ధనారీశ్వర/ ప్రకృతి పురుషుల తత్త్వం

గురువుగారు శివుడైతే గురుపత్నిగారు అన్నపూర్ణ. గురువుగారు ఆత్మానుభూతి విధానం (పరా విద్య) చూస్తూంటే అమ్మగారు దేహావసరాలు (ప్రకృతికి సంబంధించిన విషయలు) చూస్తూ అందరికీ సర్వతోముఖాభివృద్ధి (All-round Development) కలిగేలా చేసారు

అడగందే అమ్మయినా పెట్టదు అంటారు కానీ గురువుగారిని నమ్మిన కుటుంబాములనన్నిటికీ ఎంతో కరుణతో అడగక ముందే కావల్సినవి సమకూర్చిపెట్టిన ఈ ప్రేమ మూర్తికి మా శతకోటి ప్రణామాలు.

## అమ్మా! మీకు వందనం

పాపరాజు, పద్మావతి
విజయవాడ

శ్రీమతి కృష్ణకుమారి అమ్మగారు అంటే మాతృత్వం . శ్రీ గురువుగారు పరతత్త్వం అయితే శ్రీమతి అమ్మగారు మాతృతత్వం. పూజ్య శ్రీ గురుదేవులకు శ్రీమతి అమ్మగారు 'సహధర్మచారిణి' అన్న పదానికి నిలువెత్తు నిదర్శనం. అమ్మగారు కుంభరాశి కుంభం వలె అంతులేని ప్రేమ మన అందరిపైన కురిపించేవారు, కురిపిస్తూ వుంటారు కూడా. మా కుటుంబానికి పూజ్య గురుదంపతి సాన్నిధ్యం 1995 ముంబై నగరంలో లభించింది. 1996 లో మాకు విశాఖపట్నం బదిలీ అయింది. అప్పటికి మా పిల్లలు బాగా చిన్నవాళ్ళు. మా కుటుంబం రాధామాధవంలో జరిగే అన్ని కార్యక్రమాలలో పాల్గొనేవాళ్ళం. అప్పుడు మేమ అమ్మగారి మాతృ వాత్సల్యమును పరిపూర్ణంగా అనుభవించాము.

అమ్మగారు మమ్మల్ని ఎప్పుడూ వారి పిల్లలు చి.సౌ శాంతి, చి.శేఖర్ లతో సరిసమానంగా చూసుకునేవారు. అమ్మగారు మాపట్ల చూపిన ప్రేమాభిమానాలకు మేము ఏ జన్మలో చేసిన పుణ్యమో అని భావిస్తూ వుంటాము. పూజ్య శ్రీ గురువుగారు ఆయన కరుణని ఆయన చూపు ద్వారా ప్రసరిస్తూ వుంటే, అమ్మగారు ఆవిడ వాత్సల్యం, ఆవిడ నవ్వు ద్వారా, మాటల ద్వారా మరియు అందరి కడుపులు నింపుతూ అన్నపూర్ణమ్మ వలె ప్రసరిస్తూ వుండేవారు. అమ్మగారిని ఎప్పుడు చూసినా కళకళలాడుతూ చాలా వైభవంగా, నిండుగా కనిపించేవారు. అమ్మగారిని ఎప్పుడు స్మరించినా, కలిసినా మనసుకి ఒక రకమైన ఆనందానుభూతి కలుగుతూ వుండేది.

అమ్మగారు మా కుటుంబానికి ఎల్లప్పుడూ బాగా అండగా వుండేవారు. ఇంట్లో అన్ని శుభకార్యములకు శ్రీ పూజ్య గురుదంపతి ముందుండి అన్నీ దగ్గరుండి జరిపించేవారు. అమ్మగారు ప్రతీ చిన్నవిషయాన్నీ పరిశీలించి, దానికి అనుకూలంగా సలహా ఇచ్చేవారు. అమ్మగారి మాతృప్రేమ ఎంత అంటే శరన్నవరాత్ర పూజలలో పాల్గొనే కుటుంబాలందరికీ వారి వారి వయసుకి తగినవిధంగా వస్త్రసమర్పణ చేసేవారు. అమ్మగారు చేత్తో ఇచ్చిన ప్రసాదం రుచే వేరు. అమ్మగారు ఏ పని చేసినా అందులో నిండుదనం పరిపూర్ణంగా కనిపిస్తూ వుండేది.

అమ్మగారు ఏ పనిచేసినా ఒక క్రమపద్ధతిలో చేసేవారు. అది పూజలలో పువ్వులు అలంకరించడమైనా, స్తోత్ర పారాయణలైనా ఇటువంటి ఏ క్రతువులైనా అమ్మగారి ప్రత్యేకత కనిపించేది. అమ్మగారి చేతివంట రుచి చూసిన వాళ్ళెవ్వరూ, ఆ చేతి రుచిని ఎప్పటికీ మరువరు. అంతే ఆప్యాయతతో కొసరి కొసరి వడ్డించేవారు. ఇలా అమ్మగారి గురించి ఎంత చెప్పినా తక్కువే. అమ్మగారు మన మనసులో,ఎల్లప్పుడూ నిలిచి వుంటారు. అమ్మగారి స్మరణ కొండంత ధైర్యాన్ని ఇస్తుంది. అమ్మగారు మన అందరి కుటుంబాలకి కల్పవృక్షం లాంటివారు. అమ్మగారి ప్రేమ, కరుణ, వాత్సల్యం మేము ఎప్పటికీ మరువలేము. అమ్మగారి ఆశీర్వచనములు పూజ్య శ్రీ గురువుగారి ద్వారా

ఎల్లప్పుడూ వుంటాయి. మా హృదయాలలో ఎల్లప్పుడూ శ్రీమతి అమ్మగారిని పదిలపరుచుకుంటూ, ఇవే అమ్మగారికి మేమిచ్చే "పుష్పాంజలి".

# అమ్మగారు

కొణకంచి లలితాదేవి
భాగ్యనగరం

శ్రీమతి కంభంపాటి కృష్ణ కుమారి గారు, గురుపత్ని గారు, అందరూ ఎంతో ప్రేమగా పిలుచుకునే "అమ్మగారు"! నిజంగా ఆ పదానికి సరిపడే లాగా అమ్మగారు ఎంతో కనిపెట్టుకుని ఉండేవారు. కొండను అద్దంలో చూపించటం కష్టం. అలాగే అమ్మగారి గురించి నా జ్ఞాపకాలు కూడా కొన్ని ఇక్కడ నాకు చేతనైనంత వివరిస్తున్నాను.

గురుపత్నిగారిని గురువు గారి కార్యక్రమాలలో ఎక్కువగా కలవటం, చూడటం జరిగేది. అటు ప్రత్యక్షంగా పూజాది కార్యక్రమాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటూనే, తెర వెనుక కార్యక్రమాల్లో అన్ని విషయాల్ని చక్కగా చూసుకుంటూ వుండేవారు. ఏ ఏర్పాట్లు జరుగుతున్నా, వాటి యొక్క అన్ని వివరాలు అమ్మగారిని దాటి పోయేవి లేవు అంటే అతిశయోక్తి కాదు. ప్రతి చిన్న విషయం నుంచి ఎక్కడా ఏమరపాటు లేకుండా , ఏ విషయం లోనూ వెలితి, వెతుకులాట లేకుండానే కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగేలా చూసుకునే వారు. అంతటి అద్భుతమైన కార్యనిర్వహణా కౌశలము అమ్మగారిని కలిసినప్పుడల్లా మేమందరం స్ఫూర్తిపొందే వారము.

చిన్న ఉదాహరణకు చెప్పుకోవాలంటే, 2001 లో కాశీ యాత్రకు అందరం బయలుదేరినపుడు , అంత మంది ౩-౪ సార్లు దీపాలు వెలిగించటానికి అమ్మగారే ఏర్పాటు చేయటం, ఆవిడే స్వయంగా పెద్ద గిన్నెలో నెయ్యి వేసి అందులో వత్తుల కట్టలు తడిపి మా అందరి కోసం సంసిద్ధ పరచటం ఆవిడలో వున్న పరహితార్థ ధోరణికి, సామ్యతకు ఒక మచ్చు తునక. పూజకు కావలసిన సామాగ్రి అంత మందికీ సరిపడా ఎక్కడా వెతుక్కునే అవసరం రాకుండా అన్నీ ముందే ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయటం చూసి అప్పట్లో నాకు చాలా ఆశ్చర్యం వేసింది. అది అమ్మగారి కార్యదక్షతకు సునిశిత దృష్టికి నిదర్శనం. సాధారణ వ్యక్తులు పెద్ద పెద్ద పనులు చేయడంలో సఫలీకృతులయినప్పటికీ, చిన్న చిన్న పనులు చేయటంలో పొరబడటము, తడబడటము కద్దు. కానీ అమ్మగారు ఇంత చిన్న విషయములలో కూడా చూపిన నిశితత్వము వారి యోగ దృష్టికి చిహ్నము (యోగస్థః కురు కర్మాణి).

గురుపూజ కార్యక్రమాల్లో అటు గురువు గారికి కావలసిన ఏర్పాట్లు, ఇటు కార్యక్రమాలకు సంబంధించిన పర్యవేక్షణ , వంటశాలకి సంబంధించిన విషయాలు, పాల్గొన టానికి వచ్చేవారి వసతి , యోగ క్షేమాల విచారణ, ఒకటి అని చెప్పలేము. అన్ని విషయాలలో సూక్ష్మ గ్రాహ్యతతో కూడిన పరిశీలన , వచ్చిన వారందరిని ఆప్యాయంగా పలకరించటం, ముఖంలో చిరునవ్వు చెరగకుండా, తన స్వంత ఆరోగ్య పరిస్థితిని అధిగమించి చురుగ్గా పాల్గొనటం, ఒక్క అమ్మ గారికే చెల్లిందని చెప్పవచ్చు.

అమ్మగారికి ఎవరైనా సమర్పించిన ఫలములను అప్పటికప్పుడే అక్కడ ఉన్న వారందరికి పంచి

పెట్టేసేవారు. అమ్మగారిని కలిసిన వారిని ఎవ్వరినీ వట్టి చేతులతో పంపేవారు కారు. చేతిలో పండో ఫలమో పెట్టి అన్ని విషయాల గురించి ప్రశ్నించి ప్రయాణ వివరాలు కనుక్కుని , జాగ్రత్తలు చెప్పి పంపేవారు. ఇంతమందినీ ఎంతో ఆదరంతో, ప్రేమతో కనిపెట్టుకునే ఆ అమ్మ నిజంగా జగన్మాత తత్వమే.

రాధామధవం లో జరిగే అన్ని కార్యక్రమాల వైభవం అంతా అమ్మగారి శ్రద్ధే అనిపించేది. ఆ వేదిక మీది ప్రతి దేవతా విగ్రహం లోనూ ఆ వైభవం కానవచ్చేది. అక్కడ జరిగే అన్ని పూజా కార్యక్రమాల్లోనూ, అమ్మగారి భక్తీ, శ్రద్ధ, స్ఫూర్తి కానవచ్చేది. గురువుగారి గ్రంథ రచనలో పాల్గొనటం అమ్మగారికి ఎంతో ఉత్సాహాన్నిచ్చేది అని గురువుగు చాల సార్లు చెప్పటం జరిగింది. అమ్మగారిని ఎప్పుడు ఏ సమయంలో చూసినా, ఉదాహరణకు పొద్దున్నే 4.30 కు లేదా రాత్రి 10.30 కు, ఎప్పుడు అదే తాజాదనంతో పువ్వులా ఉండేవారు.

గురువుగారు చెప్పిన యోగ మార్గాన్ని తు.చ. తప్పకుండా పాటించేవారు. యోగ మార్గ అభ్యాసం చేస్తూ, వారి జీవితకాల పర్యంతము, గురుసేవకు అంకితమైన గురుపత్నిగారు ధన్య జీవులు, మహితాత్ములు. ఆ జగన్మాతకు శిరసా, మనసా, వాచా, నమోవాకములు.

ఈ అవకాశం కల్పించినందులకు ధన్యవాదములు.

నమస్కారం మాస్టర్!

# గురువుగారు శివ స్వరూపులు, అమ్మగారు జగన్మాత!

కొణకంచి కృష్ణ
భాగ్యనగరం

దైవాన్ని చూడటం సాధ్యం కాదేమో అనుకునే వారికి కూడా దేవుడిని అన్నిటిలో, అందరిలో ఎలా చూడవచ్చో చెప్పేది గురువు. తాను ఇంకా చూడని అత్యున్నత తత్వాన్ని తనకు నిరంతరము నిరూపిస్తూ చూపించే గురువు ఎవరు అని ప్రశ్న వేసుకుంటే, ఆయన సాక్షాత్తు దైవము యొక్క వ్యక్త రూపమే అని శిష్యులందరికీ వేరే చెప్పక్కర్లేకుండానే తెలుస్తుంది. ఆ పక్కనే నిరంతరం ఉండే గురుపత్నిగారు మనకోసం ఎదురుగా కనిపించే అమ్మవారు అని తెలియటం కష్టమేమీ కాదు. గురుదంపతిలో మనం దైవాన్ని చూసినప్పుడు అటునుంచి మాట్లాడేది కూడా దైవమే అనేది అందరికి అనుభూతము.

గురుపత్ని గారు అమ్మవారి స్వరూపం అనుకోగానే మనలో సహజంగా కుతూహలం పుడుతుంది. వారి మాట, నవ్వు, ఆలోచనా సరళి, వివిధ విషయాల్లో వారి భావ వ్యక్తీకరణ విధానం లాంటివి పరిశీలించటం కూడా సహజంగా జరిగిపోతుంది. ఆ అమ్మ నా పట్ల ఎలా చూస్తుందో, ఏం మాట్లాడుతుందో అనే భావాలతో మనసు ఎప్పుడూ మేలుకునే ఉంటుంది. వారు అలా వెళుతూ వెళుతూ అందరినీ చూస్తూనే మనల్ని కూడా ఒక సారి అలా చూసి పలకరింపుగా నవ్వుతూ వెళితే, "హాఁ.. నన్ను చూశారు. ఈ చూపు నా పట్ల గురు దృక్కుకి సంకేతమే" అనిపిస్తుంది. గురువుగారు చూడక పోయినా గురుపత్ని గారు చూస్తే, లేదా ఒక పండు చేతిలో పెడితే సంతృప్తి పడిపోయిన వాళ్ళు ఎందరో. ఎందుకంటే నిజానికి వారిరువురూ ఒకటే.

చంద్రుని వెన్నెల చంద్రుని కంటే ఎలా అయితే వేరు కాదో గురువు గారు, గురుపత్ని గారు అనే రెండు వేర్వేరు అస్తిత్వాలుగా వారిని భావించటం కూడా అటువంటి విషయమే. వేణువుకి ఒక చివర ఊదితే ఇంకో చివర వచ్చే శబ్దం లాగా ఆ ఇద్దరూ కలిపి ఒకటే తత్త్వం. అయినా ఇన్నాళ్ళు ఇద్దరి లాగా భ్రాంతి గొలిపారు. అందుకే గురువుగారికి ఎప్పుడు నమస్కరించినా వారి శక్తి అయిన గురుపత్నిగారితో సహా భావన చేసి నమస్కరించే వాడిని. గమనిస్తే గురువుగారి లో ఉండే ధృఢ దివ్య సంకల్పమే గురుపత్ని గారిలోని క్రియా స్ఫూర్తి గా మనకి అన్నింటా కనిపించేది. ఆయనకు మొదటి శిష్యురాలు ఆవిడే అన్నట్లుగా ఆయన బోధనలు శ్రద్ధగా కూర్చుని వినేవారు. అది నేను చిన్నప్పటి నుంచి గమనించే వాడిని.

ఇంకా నేను చదువుకుంటున్న రోజుల్లో అనుకునే వాడిని - అమ్మగారు ఏం వింటారబ్బా, ఇవన్నీ ఆవిడ ఎప్పుడో చాలాసార్లు వినేసినవే కదా అనుకునే వాడిని. కానీ గురువుగారు ఉపన్యాసం చేసి ఇంట్లోకి వెళిపోయాకా అతి కొద్ది సార్లు నేను కూడా ఏదో కారణం చేత లోపలకు వెళ్ళటం తటస్థించింది. అప్పుడు, అమ్మగారు ఆరోజు చెప్పిన బోధనల గురించి ఏవో ఆచరణకు సంబంధించిన ప్రశ్నలు వేసేవారు. ఆవిడ వేసిన ప్రశ్నలు చాలా

మామూలుగా పైకి అనిపించేవి కానీ వాటి లోతు గురువుగారికే బాగా తెలుసు. ఎవరైతే బోధనలను, వినేసి వదిలేసే మామూలు ఉపన్యాసం లాగా కాకుండా, ఆచరణ పరంగా ఇవన్నీ ఎలా సాధ్యం అనే పూర్తి శ్రద్ధతో వింటారో, వారికే అలాంటి ప్రశ్నలు పుడతాయి. గురువుగారు వెంటనే కొన్ని సమాధానాలు ఇచ్చేవారు. ఆ సమాధానాన్ని బట్టి అవి ఎంతో లోతైన ప్రశ్నలు అని నాకు అర్థం అయ్యేది. అంటే ప్రశ్న ఎలా వెయ్యాలో ఆవిడకు తెలుసు, నాకు తెలియలేదు అనే కదా. ఎందుకంటే నాకు ఎలా వినాలో కూడా తెలీదు అని అనిపించేది నాకు. అసలు ఆ ప్రశ్న మన కోసమే వేసారా అనే అనుమానం కూడా చాలా సార్లు వచ్చేది. ఆవిడకు మనందరి మీద నిత్య కరుణ. అందుకే చాలా సార్లు శిష్యుల తరఫున గురువుగారిని అడిగేవారు. “మీరు అలా చెప్తే అందరూ ఎలా ఆచరిస్తారు, పిల్లలతో మీరంత కఠినంగా ఉంటే ఎలా”,  అంటూ మైత్రితో అడిగేవారు. దానికి గురువుగారు చాలా సార్లు నవ్వేసేవారు. కొన్నిసార్లు సమాధాన పరిచేవారు. కొన్ని సార్లు మరుసటి ఉపన్యాసంలో తగిన వివరణ వచ్చేది. వారిరువురి కరుణ అర్థం చేసుకుంటే ఒక్కోసారి కళ్ళల్లో నీళ్ళు వచ్చేవి.  వారిద్దరి సంభాషణ విన్నాకా ఇంటికొచ్చి పడుకుంటే అదే దృశ్యం, మాటలు గుర్తొస్తూ ఉండేవి. అమ్మగారికి శిష్యులందరి మీద పుత్ర వాత్సల్యం అటువంటిది.

వారి పిల్లలు, నేను ఒకే బడిలో చదువుకోవటం వలన చిన్నప్పటి నుంచి నాకు వాళ్ళతో స్నేహం ఉండేది. అప్పటికి గురువు గారిని 'కుమార్ అంకుల్' అనటమే తెలుసు. గురుపత్ని గారు 'కృష్ణకుమారీ ఆంటీ' గానే తెలుసు. ఆ అభిమానం చనువు వాళ్ళు ఇచ్చారు. 'రాధామాధవం'లో ఏదో పనితో మా నాన్నగారు ప్రతి వారంలో కొన్ని సాయంత్రాలు వెళుతూ ఉండేవారు. పని ఏమిటో నాకు తెలియకపోయినా, ఆయనతో నేనూ వెళ్లే వాడిని కొన్ని సార్లు. క్రింద వాళ్ళింటిలోకి వెళ్లి వాళ్ళ పిల్లలతో ఆడుకుంటూ ఉంటే ఈ లోపల పైన నాన్నగారు కుమార్ గారితో పని చేసుకుని వచ్చేసేవారు. అప్పుడప్పుడు ఆంటీ పిలిచి కూర్చోబెట్టి ఏవో ప్రశ్నలు వేస్తూ ఉండేవారు, అందువలన చిన్నప్పుడు చనువు ఎక్కువ ఉండేది. అప్పట్లో శిష్యులు ఇంతగా లేని రోజులవి. కానీ అందరికీ 'రాధామాధవం' అంటే చెప్పలేనంత అభిమానం.

కాలేజీలో చదువుకునే రోజుల్లో తరచూ  పొద్దున్నే హోమానికి వెళ్ళేవాడిని. గూట్లో తాళం ఉంది తీసుకుని పైకి ప్రేయర్ హాల్ కి వెళ్ళు అని చెప్పేవారు ఆంటీ. ఒక్కోసారి మరీ చీకటితో వెళ్తే, పిలిచి ఇంట్లో కూర్చోపెట్టి సమయం అయ్యాకా పైకి పంపించే వారు. పూజ అయ్యాకా కిందకు వెళ్లి వంటింట్లో ఇడ్లీలు లాంటివి లాగించేసిన రోజులు ఇంకా గుర్తు. కొన్ని సార్లు గురువుగారు పిలిస్తే భోజనానికి వెళ్లి గురుపత్నిగారి చేతి వంట తిన్నాను. అప్పుడు జరిగిన సంభాషణలు ఆప్యాయత మరిచిపోలేదు. పెద్దయ్యాక కొన్ని సార్లు అంకుల్ కోసం నేనే వెళ్లే వాడిని. నిజానికి ఆయనే నాకు గురువు అని మా నాన్నగారు చెప్పినా అప్పటికి ఇంకోలా పిలవటం నాకు తెలియలేదు. లోపల భావన మాత్రం గురువు అనే ఉండేది. మేష్టారు అంటే E K గారు లాగా అంకుల్ అంటే కుమార్ గారు, నా వరకు. “అంకుల్ సాయంత్రం వాకింగ్ కి వెళ్లారు కాసేపట్లో వచ్చేస్తారు కూర్చో కృష్ణా” అని చెప్పి ఆంటీ నన్ను కూర్చోపెట్టి ఏవో ప్రశ్నలు వేస్తూ కబుర్లు చెప్పేవారు. కొన్ని ప్రశ్నలు ఎందుకు వేశారో తెలిసేది కాదు.

బహుశా నేను జీవితంలో ఇంకా ఆలోచించని విషయాలకు నన్నుముందుగానే సంసిద్ధం చెయ్యటం అయ్యుండవచ్చు. అంకుల్ వచ్చాకా ఆయన కాళ్ళకు దణ్ణం పెట్టుకుని "పరీక్షకి చదువుకుంటున్నాను కానీ ఎక్కట్లేదండీ కష్టంగా ఉంది, అందుకని ఒకసారి మీకు దణ్ణం పెట్టుకుందాం అని వచ్చాను" అని పెట్టేసి ఆశీస్సులు తీసుకుని వచ్చేసే వాడిని. "జీవితంలో గొప్ప పనులు చెయ్యాలంటే కష్టాపడటానికి సిద్ధపడాలి కృష్ణా" అని ఆయన చెప్పిన వాక్యం ఆ రోజు ఎంతో స్ఫూర్తినిచ్చింది. వారి మాటలు అసమర్థులను కూడా సమర్థులు గా మార్చగలవు.

నాకు క్యాంపస్ సెలక్షన్స్ లో ఉద్యోగం వస్తె ముందు వాళ్ళ ఇంటికే వెళ్లి చెప్పాను. ఆఫర్ లెటర్ తీసుకెళ్ళి పైన ప్రేయర్ హాల్ లో ఉండగా చూపించాను. అప్పుడు గురువుగారు గురుపత్ని గారిని పిలిచి ఎంతో పొంగిపోతూ చూపించారు. ఆవిడ కూడా ఎంతో సంతోషంగా పరిశీలించి నన్ను ఉత్సాహపరుస్తూ మాట్లాడారు. ఆ రోజు ఇప్పటికీ మర్చిపోలేను. వాళ్లిద్దరి మాటల వలన నాకు ఉద్యోగం వచ్చిందనే సంతోషం నిజంగా అప్పుడు కలిగింది. తరువాత తరువాత గురువుగారి బోధనలను విన్నప్పుడు అర్థమయ్యింది ఏంటంటే, వాళ్ళు నాలో అంతర్యామిని చూస్తూ వాడిని తృప్తి పరిచేందుకు నాకు శ్రేయస్సు కలిగించే విధంగా మాట్లాడే వారు. అది వారు ఎవరిని కలిసినా చేసిన నిత్య సాధన. గురు దంపతికి నా మీద ఉన్న వాత్సల్యం చేత నా పెళ్లి కూడా వారు దగ్గరుండి చేయించారు. ఆ రోజున నాకు కళ్యాణ తిలకం వాళ్ళమ్మాయి శాంతి దిద్దింది.

నా ఊహ తెలిసినప్పటి నుంచీ చూస్తూనే ఉన్నాను. గురువుగారు చేసిన ప్రతీ క్రతువు, ప్రతీ బోధన గురుపత్ని గారు శ్రద్ధగా సమయానికి పనులన్నీ ముగించుకుని వచ్చి కూర్చుని వినేవారు. వారి కుటుంబంలో అందరూ కలిసి వినేలాగా చూసేవారు. వచ్చిన వాళ్లందరినీ ఆప్యాయంగా పలకరించే వారు. చాలా సంవత్సరాల క్రితం ఒకసారి గురుపూజల్లో గురుపత్ని గారి గురించి వివరంగా గురువుగారు చెప్పారు – "కృష్ణ కుమారి గారు భ్రూమధ్యంలో గులాబీ రంగు లేదా నీలి రంగులను ధ్యానం చేస్తూ ఎందరికో ఇబ్బందులు దూరం చేసే సాధన చేస్తూ ఉంటారు. ఆవిడ గురించి అందరికీ అసలు తెలీదు" అని. అయినా అమ్మగారు ఎప్పుడు చాలా సామాన్యంగానే కనిపించేవారు. ఒకసారి నేను అమెరికానుండి ఆరోగ్యం బాలేక తీవ్ర ఆందోళనతో ఫోన్ చేస్తే అమ్మగారే ఫోన్ తీసి కొంత సేపు అనునయించారు. వెంటనే నాకు బాగా అనిపించింది. తర్వాత గురువుగారు మాట్లాడారు.

దసరా పూజల్లో పొద్దున్న జరిగే పూజలు ఎంత బాగున్నప్పటికీ, సాయంత్రం పూట అమ్మగారు వచ్చి కూర్చుని జరిపించే పూజ నాకు ఎక్కువ ఇష్టంగా అనిపించేది. ఎక్కువ స్తోత్రాలు, మంగళ హారతులు, క్రమ పద్ధతిలో వినిపించే సుశబ్దాలతో జరిగే సాయంకాలపు పూజ ఎలా ఉండేదంటే, మధ్యలో నోటికి పనిలేకుండా మనసుకి సూటిగా అందిన రుచికరమైన ప్రసాదం లాగా ఉండేది. అది అమ్మగారు నేర్పిన పూజా విధానం. అప్పుడప్పుడు ఆ పూజకి తెల్లగా మెరిసిపోతూ గురువుగారు వస్తే ఆ అనుభూతి వర్ణనాతీతం.

అమ్మగారు గురువుగారి అన్ని బోధనలను ఎంతగా అవగతం చేసుకున్నారు అంటే దేహం వదలాలి అనుకోగానే చటుక్కున వదిలేశారు. అంటే ఎటువంటి మోహమూ లేదనే కదా అర్థం. అలా చేయగలిగేది ఎవరు? అమ్మవారు అయిన దాక్షాయణి అలా చేసిందట. ఆవిడ దేహం వదిలేశారు అనగానే రెండు రోజులు గుండెలో చాలా బాధ కలిగింది. కానీ మనం విన్న బోధనలు అన్నీ ఏమైనట్టు? రూపాన్ని దాటి తత్వాన్ని గమనించాలి మనం. ఆ రోజు లలితా సహస్ర నామం చదువుతూంటే ఈ క్రింది శ్లోకం దగ్గర ధ్యాస నిలిచింది –

సర్వోపాధి-వినిర్ముక్తా, సదాశివ-పతివ్రతా !
సంప్రదాయేశ్వరీ, సాధ్వీ, గురుమండల రూపిణీ !!

ఇందులోని ప్రతీ పదమూ గురుపత్ని గారి పట్ల కూడా అదే విధంగా అన్వయం అవుతున్నాయి, కదా! ఎల్లప్పుడూ గురువుగారికి నిత్యానుపాయినిగా సేవించిన తల్లి, అన్ని ఉపాధులను త్యజించి మళ్ళీ వారి యందే చేరి గురుమండల రూపిణి గా ఉన్నారు. ఇద్దరుగా ఉన్నారు అనే మాయ మనకు ఇకపై తొలగించి గురువు గారిలో ఉన్న శక్తిగా తనను దర్శించమని మనకు చెపుతున్నారు. అలా అమ్మగారిని తనయందు కలిగి ఉన్న గురువు గారి దివ్య చరణారవిన్దములకు అనేక నమస్కారములు!

# మూర్తీభవించిన మాతృవాత్సల్యం

K. ప్రభాకర్
బెంగుళూరు

శ్లో|| నమశివాభ్యాం నవ యవ్వనాభ్యాం పరస్పరాశ్లిష్ట వపుధరాభ్యాం
నగేంద్రకన్యా, వృషకేతనాభ్యాం, నమో నమః శంకరపార్వతీభ్యాం
-ఆది శంకరాచార్య, ఉమామహేశ్వర స్తోత్రం

కనిపించే సర్వస్వము, శివపార్వతుల వ్యక్త అవ్యక్త రూపమే. అవ్యక్త చైతన్య ప్రకటితమే ప్రకృతి. ప్రకృతి లయం పురుషునిలోనే.

ఉమామహేశ్వరుల అద్వైతం, శ్రీ లక్ష్మీనారాయణుల అద్వైతం, శ్రీ వాణీహిరణ్యగర్భుల అద్వైతం, అరుంధతీవశిష్ఠుల అద్వైతం, శ్రీ సీతారాముల అద్వైతమే మన మాస్టర్ పార్వతీకుమార్ పుణ్యదంపతి అర్ధనారీశ్వరతత్త్వం.

మూర్తీభవించిన మాతృవాత్సల్యమే అమ్మ కృష్ణకుమారి గారు.

1. శ్రీమత్ గూటాల (హరితస గోత్ర) వంశోద్భవ శ్రీకృష్ణ దివ్యకిరణం
శ్రీ సత్యసాయీశ్వర పాదస్పర్శన పులకాంకిత హృదయం
సత్య, ధర్మ, శాంతి, ప్రేమ సాకార సేవా కరుణామూర్తిం
శ్రీ పార్వతీకుమార దివ్య పాణిగ్రహణం
శ్రీ కంభంపాటి వంశ పావన అన్నపూర్ణ స్వరూపం
శ్రీ రాధామాధవ ప్రేమైక గృహస్థ ధర్మాచరణం

2. మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య దివ్యదర్శనం గురుసేవనం
జగద్గురు పీఠ ఆశయ పరిపూర్ణ బ్రహ్మజ్ఞాన అవగాహనం
అచంచల శ్రీవిద్యోపాసనం, సద్గురు సమస్త దేవతా పూజా తత్పరం
శ్రీ శాంత దుర్గా ప్రకాశ దర్శనం, పరమగురుప్రసాద అనుగ్రహ శ్రీ గాయత్రీ ఆవాహనం.
శ్రీ కృష్ణ హృదయ, కాత్యాయినీ కృపావతరణం
శ్రీ కౌస్తుభ అపురూప మణి సౌలభ్య సంరంభం-శ్రీ రాధామాధవ సౌందర్యం

3. జగద్గురుపీఠ ఆశయసాధనాతత్పర మాస్టర్ పార్వతీకుమార్ సహధర్మచారిణం
శ్రీ కృష్ణమాచార్య యోగ వాఙ్మయ, ఆత్మసాధనా జ్ఞాన సముపార్జితం
మాస్టర్ పార్వతీకుమార బ్రహ్మజ్ఞాన ప్రవచన వ్యాఖ్యాన భాష్య లేఖనం
నిరంతర రామనామ లేఖన శ్రీ రామకోటి స్థూప స్థాపనా యజ్ఞ నిర్వహణం
శ్రీ అభయ ఆంజనేయ కృపార్జిత శ్రీ రామాద్రి సుందర అవతరణా భాగ్యం
శ్రీ సీతారామ సంపూర్ణ అనుగ్రహ సంరంభం

4. మాస్టర్ పార్వతీకుమార్ జగద్గురు ఖండాంతర బ్రహ్మ జ్ఞాన యజ్ఞ సహధర్మచారిణం
వసుధకై కుటుంబినీ, ఆశ్రితవత్సల సార్ధక నామధేయార్నిజ మాతరం
నిరంతర గురుపూజోత్సవ నూతనశిశు నామకరణ, అన్నప్రాశన
విద్యాభ్యాస దంపతి సత్కార అన్నదాన నిర్వహణా సాధ్వీం
Master C V V భృక్త రహిత తారక రాజ యోగ అమృతత్వసిద్ధి సాధక, జననీం
మాస్టర్ శ్రీ పార్వతీ కుమార్ హృదయ కమల స్థిర నివాసినీం
విశ్వమాతః చరణం శరణం ప్రపద్యే

అమ్మగారిని సదా మన మాస్టర్ గారి హృదయ పద్మంలో కృపారస రూపంతో స్మరించుకొని, ఆశయ సాధనకు సంకల్పిద్దాం, తరిద్దాం

స్వస్తి

# నమస్తస్యై నమస్తస్యై నమో నమః

**J. స్వర్ణలత**
**బెంగుళూరు**

పోతనగారి పద్యం 'అమ్మలగన్నయమ్మ' చదివినప్పుడు, ఈ కలియుగంలో ఇలాంటి అమ్మ ఎక్కడైనా ఉంటుందా అనిపించినప్పుడు మెరుపులాంటి ఆలోచనతో బాటు ఒక ఆకారం కూడా దృష్టిపథంలో మెరిసింది. అలా మెరుపులాగా వ్యక్తమైన రూపం మాతృమూర్తి శ్రీమతి కంభంపాటి కృష్ణకుమారిగారు. ఆమె మాస్టర్ కంభంపాటి పార్వతీకుమార్ గారి జీవితంలో, ఆ తరువాత మన జీవితాలలో ప్రవేశించడం మన అదృష్టం.

ఒక స్త్రీ కూతురిగా, భార్యగా, తల్లిగా, గురుపత్నిగా ఎన్నో రూపాలలో కనిపించినా అన్నింటిలో ఉన్నతస్థానం తల్లిదే. జగద్గురుపీఠంలోని సదస్యులందరి మనసులలో మాతృమూర్తిగా అగ్రస్థానాన్ని అందుకున్నారు. దేశంలోని ఆవకాయ నుండి అమెరికా సభలవరకూ అన్నింటా తనదైన బాణీని చూపించారు. వ్యాసమహర్షికి గణపతిలా మాస్టరుగారి రచనా వ్యాసంగంలో సహకరించారు. 'నావాణి' కి మంచి పాఠకురాలిగా, మాస్టరుగారి ప్రవచనాలలో ఒక మంచి శ్రోతగా, పూజా కార్యక్రమాలలో ఒక నిష్ఠావంతురాలైన భక్తురాలిగా, సామాజిక సేవాకార్యక్రమాలలో సేవకురాలిగా ఇలా ఎన్నో ఎన్నెన్నో కార్యక్రమాలలో తనవంతు కర్తవ్యాన్ని నిర్వహించిన ఆదర్శమూర్తి. తన సత్సంకల్పముతో బృందములను తీర్చిదిద్ది ఆ సంకల్పబలముచేత ఎందరికో అన్నం పెట్టిన అన్నపూర్ణ. ఉపాధి కల్పించిన జీవనజ్యోతి.

ఆమెలోని సత్సంకల్పానికి తోడుగా మాస్టర్ E K గారి ఆశీస్సులు కూడా చేరాయి. తాను చేసే ప్రతి పనిని కూడా గురుపూజా కార్యక్రమంగా భావించిన గురుమూర్తి. 'అలసట“ అన్న పదం తెలియకనే ఎన్నో గురుతర కార్యములను కూడా ఆనందంగా నిర్వహించిన ఆదర్శమూర్తి. ఇలా తన జీవితకాలంలో ఎన్నో ఆదర్శాలను మనకు చూపించిన ఆ మాతృమూర్తి చివరి క్షణాలలో కూడా ఆదర్శంగానే నిలబడ్డారు.

'అనాయాసేన మరణం, వినా దైన్యేన జీవనం
దేహాంతే తవ సాయుజ్యం దేహి మే పరమేశ్వరా!'

అన్నట్లు తన ప్రాణజ్యోతిని ఆ పరమజ్యోతిలో చేర్చిన జ్యోతిస్వరూపిణి. ఆమె జీవితం పరమపూజ్యమైన 'గురుచరిత్ర'.

“యాదేవీ సర్వభూతేషు మాతృ రూపేణ సంస్థితా
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమోనమః“

# గురువుగారు, గురుపత్ని గారితో అనుభవాలు

**సనత్ కుమార్**
**U.S.A**

ఉ. శ్రద్ధయు, కార్య దక్షతయు, స్వచ్ఛత నిండిన మానసమ్ము, సం
సిద్ధత, ఓర్పు, సద్విషయ చిత్తము, నిర్మలమైన ఉల్లమున్,
పద్ధతియైన జీవనము, ప్రాజ్ఞులు మెచ్చు ప్రవర్తనమ్ము, సత్
వృద్ధినొసంగు ఆచరణ, బృందముపై నెన లేని ప్రేమ, మా
బుద్ధికి గానుపించు గుణ భూషలు కృష్ణ కుమారి గారికిన్ !!

మహోన్నతమైన పర్వతశ్రేణి పాదతలం మీదనో, అనంతమైన జలరాశి వొడ్డునో, ఒక ఎత్తైన జలపాతం వద్దనో నించున్నప్పుడు ఒక గాఢమైన అనుభూతి కలుగుతుంది. అది వాటి ఔన్నత్యాన్నో , లేక వాటి అగాధమైన లోతులనో అర్థం చేసుకున్నందువల్ల కలిగినది కాదు. వాటి అపరమితత్త్వాన్ని చిరు పరిచయం చేసి అనుబంధాన్ని ఏర్పరచి మనసుకు ప్రశాంతతనూ, అనిర్వచనీయమైన ఆహ్లాదాన్ని కలిగించిన అక్కడి గాలి తెమ్మరలూ, నీటి తుంపరుల వల్ల కలిగినది. గురువుగారు అటువంటి ఒక అనంత సాగరమూ, మహోన్నతమైన పర్వతశ్రేణి, ఒక ఎత్తైన జలపాతమైతే వాటి పట్ల ఆకర్షింపబడడానికి, వాటితో అనుబంధాన్ని పెనవేసుకోడనికి, మనసు మైమరచిపోడానికి దోహదపడ్డ గాలి తెమ్మెరలూ, నీటి తుంపరులూ గురుపత్నిగారు.

అందుకే పైని పద్యం చూస్తే వర్ణించిన లక్షణాలు అన్నీ గురువుగారివా లేక గురుపత్నిగారివా అన్నట్టు, ఒకరిరితో ఒకరు పోటీ పడుతున్నట్టు ఉంటాయి. యాదృచ్ఛికంగా "దివ్యజ్ఞానము అను ఆలయమునకు సాధకుడు ఆరోహణ చేయుటకు వలసిన సువర్ణ సోపానాలు" ఈ ఇద్దరిలో ముమ్మూర్తులా ప్రతిఫలిస్తూంటాయి.

ఎన్నో ఖండాలు, ఎన్నో దేశాలు, రాష్ట్రాలలో, వెర్వేరు స్థాయిల్లో ఉన్న ఎందరో సాధకుల బృందాలకు వారి వారి స్థాయిలలో, జ్ఞాన సంతర్పణ చేస్తూ మార్గ దర్శనం చేస్తూ గురువుగారు ముందుకు వెడుతూంటే, వారందరికీ ప్రేమ, అనురాగం, వాత్సల్యం పంచుతూ కుటుంబములో కలుపుకుంటూ, ఇన్ని వేలమంది సోదర బృందములో ప్రతిఒక్కరితో ప్రత్యేకమైన అనుబంధాన్ని ఏర్పరచుకుంటూ గురువుగారు చూపుతున్న మార్గంలో నడిచేలా స్ఫూర్తి నింపినది గురుపత్నిగారు.

గురువుగారు, గురుపత్ని గారితో అనుభవాలు అనేకం.

1995 జనవరి గురుపూజలు కాగానే గురువుగారి వద్దకు శలవుతీసుకుందామని వెళితే రేపట్నుంచీ పాశ్చాత్యులకి క్లాసులు ఔతున్నాయి అవి అన్నీ అయ్యేంతవరకూ వీడు ఇక్కడే ఉంటే బావుంటుంది అని

నాన్నగారితో అన్నారు గురువుగారు. అదే నా జీవితానికి ఒక కొత్త మలుపు. నేను, నాగ మురళి, శివాజీ. ముగ్గురకూ విశ్వ భవన్ లాడ్జిలో బస, గురుపత్ని గారి చేతి వంట. పాశ్చాత్యుల వంటల్లో ఉప్పూ కారాలు ఉండవు, మీరు తినలేరు శేఖర్, శాంతితో పాటే మీరూ ఇక్కడే తిందురు గాని అనీ, ప్రేయరుకు ముందే వంటింటి వైపుకు రండి హార్లిక్సు ఇస్తా అనీ. ఒకటా రెండా. ఎన్నెన్నో జ్ఞాపకాలు. ఎన్నో గోవులూ, గోవత్సాలూ ఉన్నా కృష్ణుడికి ప్రతిదీ ప్రత్యేకమేనట అందుకే బ్రహ్మ మాయచేసినప్పుడు ఏ గోపకుడెలా ఉండేవాడు, ఏ గోవత్సమెలా గెంతేది మొదలైనవన్నీ ముమ్మూర్తులా అలానే అయి నటించాడుట. అలానే గురుపత్నిగారు ఎందరున్నా అందరిలో ప్రతిఒక్కరితోనూ ప్రత్యేకమైన ప్రేమాప్యాయతలు పంచేవారు. సనత్ కి పెరుగు మీద మీగడ అంటే ఇష్టం అని ప్రత్యేకంగా కప్పులోకి తీసి మరీ పెట్టేవారు.

అప్పట్లో కృష్ణవిగ్రహం ముందు పాలరాతి చప్టా మీద గురువుగారు క్లాసు జరిగే సమయంలో ఆవిడ ఇంటిముందు వరండాలో కూర్చుని సన్నజాజులో, మల్లెలో మాల చుడుతూండేవారు. క్లాసు సమయంలో నేనుగాని, శివాజీగానీ నిద్రలోకి జారుకుంటూంటే ప్రక్కనే ఉన్న కుండీలోనుంచి చిన్న మట్టి పెళ్ళ వేసి మరీ నిద్రలేపేవారు. "గురువుగారు చెప్పే మంచి మంచి విషయాలు ఇక్కడ విశాఖపట్నం వాళ్ళైతే ఒకప్పుడు కాకపోతే ఒకప్పుడు అన్నా గురు, శనివారాల్లో వింటూఉంటారు.. మీరంతా ఎక్కడెక్కడో ఉంటారు కదా నాయన. మీకట్లాంటి అవకాశం అట్టే దొరకదు. మీరంతా కూడా వింటే బావుంటుందని ఆయనతో ఎప్పుడూ అంటూ ఉంటా. అలా వచ్చిన ఈ అవకాశం ఎక్కడ సద్వినియోగం చేసుకోలేకపోతారో అని బెంగ. అందుకే నిద్రపోతూంటే క్లాసుకు ఆటంకం కలిగించకుండా లేపడానికి ప్రయత్నం చేస్తూ ఉంటా" అని అనేవారు. పిల్లలు కడుపునిండా తినాలనే తల్లికోరిక భౌతికమైతే. తండ్రి ఆశీస్సులు ఎప్పటికీ పిల్లలపై ఉండాలని, ఆయన అందించే జ్ఞానాన్ని రెండు చేతులతో జుర్రుకోవాలని ఆ తల్లి పడే తాపత్రయం పారమార్థికం, ఆధ్యాత్మికం. తలుచుకుంటే ఆర్ద్రతతో కళ్ళు చెమరుస్తాయి.

శాంతక్క పెళ్ళప్పుడైతే మరీ ప్రత్యేకం. పెళ్ళంటేనే మామూలుగానే బంధువులుతోనే క్రిక్కిరిసిపోతుంది. ఊపిరి సలపని పనులు, హడావిడి ఉంటాయి. గురువుగారివైపు, గురుపత్నిగారివైపు కూడా పెద్ద కుటుంబాలు. ఆపై సోదరబృందం వాళ్ళు, పాశ్చాత్యులు. ఆ పెళ్ళికూడా ఒక గురుపూజలమాదిరి. అటువంటిది పెళ్ళీ అయిన, మూడో రోజుకి కూడా బంధువులతో పాటు మాలాంటివాళ్ళం కలిపి 70-80 మందిమి ఉన్నాం దాదాపు. రాధామాధవం హాలులో మధ్యాహ్న భోజనాలౌతున్న సమయంలో ఎక్కడో పంక్తిలో చివారన కూర్చున్న నాగురించి వంటింటిలోనుంచే వడ్డిస్తున్నవాళ్ళతో "పెరుగుతో పాటు ఆనపకాయ ముక్కలు వెయ్యండి వాడికి ఇష్టం అని చెప్పారు." ఎంత గుర్తో !! నావంటి వాణ్ణి పట్టించుకోకపోయినా తరిగిపోయేదేం లేదు. కానీ అలా వదలలేదు. దండలో ప్రతి పువ్వూ ప్రత్యేకమే అమ్మ గారికి.

ఎం.సీ.యే పూర్తయి ఇంకా ఏ ఉద్యోగంలోనూ చేరనిసమయంలో విశాఖరమ్మన్నారు గురువుగారు.

నేనూ, మురళి, మోహను, రాజు, కిశోర్ అయిదుగురమూ ఒక మూడు రోజులపాటు వారి సాహచర్యాన్ని, అమ్మగారి ఆప్యాయతనూ అనుభవించే అరుదైన అవకాశం లభించింది. 1999 లలో అమెరికా అవకాశాలు ఉంటున్నసమయం 'నువ్వు మాత్రం ఉద్యోగం ఇక్కడే చూసుకో నాయన ఆ అమెరికాలాంటి వాటి వెనక పరుగులుపడకు. మీరు మా కళ్ళ ముందుంటూంటే తల్లిదండ్రులుగా మాకు బావుంటూంటుంది అన్నారు'. ఎంత సమయానుకూలమైన సుతారమైన సూచనో. క్రొద్దినెలలలోనే నాన్నగారు స్వర్గస్థులయ్యారు. అప్పటికాయనకు ఎటువంటి అస్వస్థతా లేదు గానీ ఉద్యోగం ఇంకా లభించని కారణం తో ఇంటిపట్టునే ఉంటూ ఆయనతో మధురమైన చివరి క్రొన్ని నెలలు/ వారాలు గడపగలిగాను.

నాన్నగారు స్వర్గస్థులయిన వెంటనే గురుపూజలు, పాశ్చాత్యులకి క్లాసులు ఉండటంతో మొదటి మాసికం నాటికి యాదృచ్ఛికం గా గురువుగారు హైదరాబాద్ వచ్చారు. దీవెనలనిస్తూ "వీళ్ళకు రఘురాం కుమార్ లేని లోటు ఉండదు, ఇకపై వీళ్ళిదరికీ నేనే తండ్రిని" అని మా కుటుంబ సభ్యులకు కొండంత అండగా నిలిచారు. గురుపత్నిగారు "మీ అమ్మ అమాయకురాలు, రఘురాం కుమార్ గారి వెనక నడవడమే గాని పెద్దగా ఏం తెలియదు. పైగా కొంచం అస్వస్తత కూడా అందుకే శేఖర్ శాంతి లాగే మీరు కూడ మా పిల్లలే" అని అనడమే గాదు తల్లిలాగ ప్రతి కష్టం లోనూ, ప్రతీ సుఖంలోనూ అడుగడుగునా తోడుగా నిలబడుతూ మమ్మల్ని ఆదుకుంటూ సుద్దులు చెబుతూ అవసరమైతే చిన్నగా మందలిస్తూ మమ్మల్ని సరైన దారిలో నిలిపేవారు.

మొదట్లో గురువుగారికి ఏమన్నా చెప్పుకోవాలంటే బెరుకు గా ఉండేది. శ్రీ నవనీతం గారికో, శ్రీ శివశంకర్ గారికో ఫోన్ కానీ, ఉత్తరం గానీ పంపి సరైన సమయం చూసి గురువుగారికి చేరవేయవలసింది అని అడిగేవాడిని. ఎన్నో సార్లు చనువు కొద్దీ గురుపత్ని గారిని సహాయం అడిగే వాడిని. ఒకటి రెండుసార్లు ఇల్లా అయ్యాక అలాంటి ఒక సందర్భంలో "నువ్వెందుకు వాళ్ళద్వారా వీళ్ళద్వారా చెప్పుకోవడం. నేరుగా మీ గురువుగారికే ఉత్తరం వ్రాయి, ఆయన వీలు చూసుకుని అవసరమనిపిస్తే సమాధానం వ్రాస్తారు. అయనంటూంటారు కదా సీ.వీ.వీ గారిది డైరక్ట్ లైన్ అని, మీ గురువుగారిది కూడా డైరక్ట్ లైనే. పాశ్చాత్యులంతా అలా డైరక్టుగానే లింకు పెట్టుకుంటారాయనతో.. నువ్వూ ఆ మెయిలో ఎదో ఉంటుంది కదా అలా డైరక్టుగానే అడగచ్చు" అని భరోసా ఇచ్చారు, అదీ గురువుగారి సమక్షం లోనే. ఒక గురువు శిష్యుణ్ణి తనచుట్టూ తిప్పుకోవడం కాక దైవానికి దగ్గరచేస్తాడు అని గురువుగారి బోధ ఇక్కడ ఆచరణరూపు దాల్చిందా అనిపిస్తుంది. తండ్రికి పిల్లల్ని దగ్గరచేసేది తల్లే కదా!! అప్పుడు గురువుగారు "దూరం నుండీ అలా కనిపిస్తాడు గానీ గురువుగారి దగ్గరకు వచ్చినప్పుడు తెలుస్తుంది ఆయనొక సూర్యుడు, అంత సులభం కాదు, తట్టుకోలేరు అని. చాలా జాగ్రత్త గా ఉండాలి" అని. అంటే చనువిచ్చారు కదా అని చంకనెక్కెయ్యకూడు, ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోకూడదు అని హెచ్చరిక వంటిది.

గురువుగారు వృత్తితో, ఆధ్యాత్మిక ప్రవృత్తితో, కుటుంబంతో, సోదరబృందంతో, రచనా వ్యాసంగంతో, ప్రతి క్షణాన్ని సద్వినియోగపరుస్తూ ఉన్న సమయంలో వారితో మరికొన్ని మధురమైన ఘడియలు గడిపే అవకాశం

ఉంటే బావుణ్ణు అని కోరుకోవడం పూర్తిగా స్వార్థమే. వారి సమక్షంలో నిశ్శబ్దంగానైనా నిల్చునే అవకాశం ఉంటే అనుగ్రహించండి అమ్మ అని అడిగా. ఆ తల్లి ప్రేమ ఎంతటిదో.. రాత్రి పడుకునే ముందు ఒక 10 నిముషాలు మాస్టరుగారు విశ్రాంతిగా ఉంటారు గంగునాయుడుగారుంటూ ఉంటారు ఆ సమయం లో వచ్చావంటే నీకు కావలసినది దొరుకుతుంది అని. అలా గురువుగారి పాదసేవ చేసుకునే మహదవకాశం కూడా అమ్మగారు పరిచయం చేసినదే.

నిరతాన్నధాత్రి గా ఎందరికి ఎన్ని వందలసార్లు అన్నపూర్ణగా భోజనాదికాలు ఏర్పరిచారో. శరన్నవరాత్రులలో ఇంతమందికీ ఏరోజు ఎటువంటి వంట వండుతున్నారో, అందరికీ అన్నీ వచ్చాయో లేదో అని గుర్తుపెట్టుకుని మరీ కనుక్కోవడం చూస్తే ఈవిడ ఆప్యాయతకు అసలు హద్దేలేదా అని అనిపించేది. అసలిటువంటిది సాధ్యమా అని అనిపించేది.

పిల్లల ఎదుగుదలలో అభివృద్ధిలో తండ్రిది గంభీరమైన మైన పాత్ర అయితే తల్లిది నిశ్శబ్దమైన పాత్ర. తల్లికి పెట్టటం లో ఒక తృప్తి ఉంటుంది, సాధించిన ప్రతి చిన్న విజయమూ అపురూపమే. చిన్ని చిన్ని విషయాలకూ ఎంతో సంతోషించటం. అలాగే చిన్ని చిన్ని పనులతో కూడా ఎంతో ఆనందించటం అమ్మదగ్గర చూస్తాము. అదే మాతృ ప్రేమ, ఆప్యాయతలు కొన్ని వందల రెట్లలో మొత్తం సోదరబృందం సభ్యులకు కురిపించటం, తల్లి లాగ సలహాలు, సూచనలు, వంటివి చిన్ని చిన్ని విషయాలే కాని చూడగా చూడగా వాటిల్లోనే ఎన్నిఆనందాలున్నాయో!! గురుపత్నిగారు ఇటువంటి ఎన్నో విషయాలలో స్ఫూర్తి ప్రదాత.

తలచుకుంటే ఎన్నో ఎన్నెన్నో మధుర జ్ఞాపకాలు అన్నిటి వెనుక నున్నది మాత్రం ఒకటే అనిర్వచనీయమైన అనుభూతి. మాస్టరు E K గారు ఆచరించి అందించినది బృందావన దివ్య మాధురి. మా తలిదండ్రులు మాస్టరుగారితో దానిని అనుభవిస్తే మాకు దాని మాధుర్యాన్ని కుండలతో గ్రుమ్మరించి మమ్ములను తడిపి మైమరపించి తాదాత్మ్యతను అనుభవింపజేసి దానిని పదింతలుజేసి పంచినది గురువుగారు, గురుపత్నిగారు.

మా పాత్రతతో సంబధంలేకుండా మాపై వర్షించిన ఇంతటి ప్రేమను గమనిస్తే అనిపించేది ఒక్కటే... మాస్టరుగారు మంద్రజాలములో అన్నట్లుగా

"పిలువని పేరంటమైన ఈ కరుణనేమనవలెను"

"ప్రేమకు హద్దులెక్కడ"

"అనుగ్రహమునకు తీరుతెన్నులెక్కడ"

అందుకే వారికి భక్తి పురస్సరముగా ఈ పద్య సుమాంజలి

### ఉత్పలమాల (మాలిక)

అమ్మరో! పూర్వ జన్మ ఫలమౌనొకొ ! సద్గురు సత్యసాయి మా
ర్గమ్మున బాల్యమాది మది రంజిల; భక్తియు, ప్రేమ, సేవ, స్వాం
తమ్మున నిండగా, చనె ముదమ్మున కంభము పాటి వారి వం
శమ్మున పార్వతీ కొమరు సాధ్విగ ! కాయము, వాఙ్మనస్సు, క
ర్మమ్ముల, శుద్ధితో వఱలు మాస్టరు యోగ పథానువర్తులౌ
నిమ్మహిపైన దేశికుల నిర్వురినిన్ పరిపూర్ణ భక్తి భా
వమ్ముల సేవజేసె సదుపాసిక హెచ్. పి. బి. వోలె !దివ్య జ్ఞా
నమ్మును పంచి జీవ పరిణామ క్రమమ్ములనుద్ధరించు కా
ర్యమ్ము వ్రతమ్ముగా గొని పరంపరకున్ తమ జీవనమ్ము స
ర్వమ్ము సమర్పణమ్మని తలంచెడు భర్త మనమ్మెరింగి !ధ
ర్మమ్మున భాగమై చనె సమన్వయ యాత్రల ప్రాకృతీచి దే
శమ్ములు తోడునీడయయి! సాధక బృందమునెల్ల బంధు వ
ర్గమ్మని ఆదరించెను నిరంతర దీక్షను బూని! నామెలో
నమ్మను జూడగల్గితిమి ఆర్ద్రత నిండిన ప్రేమ మూర్తి రూ
పమ్మును జూడగల్గితిమి భక్తిగ సూక్తములాలపించు కం
ఠమ్మును వింటిమార్తులకు నాకలి దీర్చు దయార్ద్ర నన్నపూ
ర్ణమ్మను జూడగల్గితి శరన్నవరాత్రి మహోత్సవమ్ములన్
తొమ్మిదినాళ్ళు దీధితులు తూరుపు దిక్కున రాకమున్నె పు
ష్పమ్ములలంకరించుట, ప్రసాదము జేయుట, దండలల్లి, దీ
పమ్ములమర్చు, టేదియును భారము గాదని శుభ్ర మంద హా
సమ్మున జేయు నన్ని బహు చక్కగ !పుష్కర వేళలందు వ
స్త్రమ్ములు దానమిచ్చు సువిశాల హృదిన్ ! గురుపూజలన్ని కేం
ద్రమ్ముల బాలలందరకు నన్నపు ప్రాశన, భోగి పళ్ళు, హృ
ద్యమ్ముగ నిర్వహించు ననయమ్ము ప్రియమ్ముగ మాతృమూర్తి !శ
క్యమ్మటె వారితో గడిపినట్టి క్షణమ్ములు, దివ్యకర్మలౌ
నమ్మహనీయమూర్తి కరుణామృత చర్యలు ప్రస్తుతింపగా
నమ్మధురానుభూతియును! అయ్యనుబంధము! నాత్మ బంధమున్ !!

# గురుపత్ని, మాతృమూర్తి శ్రీమతి కృష్ణకుమారి

D. రామమూర్తి మరియూ కుటుంబ సభ్యులు
బళ్ళారి

గురుపత్ని, మాతృమూర్తి శ్రీమతి కృష్ణకుమారి గారి పాద పద్మములకు నమస్కారములు . అమ్మగారి మానవత్వమును, మాతృత్వమునూ చవిచూసిన నా ఈ చిన్ని అనుభవమును ఈ సందర్భంగా పంచుకోవాలని ఈ ప్రయత్నం.

అది బళ్ళారి లో గురుపూజల నిమిత్తము, మన గురు దంపతి బళ్ళారికి విచ్చేసిన సందర్భము. పూజలు ముగించుకుని తిరిగి విశాఖట్టణము బయలు దేరా ల్సిన సమయం.

గురు దంపతిని Hotel నుండి Railway Station కి కారు లో తీసుకుని వెళ్ళాము. నేను మరి కొందరు మాస్టారు గారి లగేజిని దింపుకున్నాము. అప్పుడు తెలిసింది మాకు Train బయలు దేరవలసినది మేము దిగిన ఈ platform నుండి కాదు, అది అటువైపున వున్న రెండవ నంబరు లో వస్తుందట అని.

మేము లగేజిని పట్టుకుని foot over bridge ఎక్కి దిగి లగేజి పెట్టుకుని గురువుగారి కోసం ఎదురుచూస్తున్నాము.

చాలా సేపయింది ఇంకా మాస్టారు గారు , అమ్మగారు platform మీదకు రాలేదు. దారి లో ఎవరయినా పలకరించారేమో అందుకు లేట్ అయి వుంటుంది అనుకున్నాము. చాలా సేపటి తరువాత కనిపించారు. Platform కు ఆ చివర నుండి నిదానంగా నడిచి వస్తున్నారు . అమ్మగారు మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ మాస్టరుగారి సాయం పట్టుకుని నడుస్తున్నారు. నడవటము కష్టంగా వుందేమో, తన బాధను పళ్ళ బిగువున నొక్కిపెట్టి, పక్క వారితో నవ్వుతూ మాట్లాడుతూ నడుస్తున్నారు. వారి నుదుటికి పట్టిన చెమటతో, కొంచం ఆయాసంతో, రొప్పుకుంటూ నడవటం కనిపించింది.

నా అతి తెలివితో పక్క వారిని అడిగాను, వారు అంత దూరము నుండి ఎందుకు నడిచి రావటం, ఈ పక్కనే మెట్లు ఎక్కి దిగినట్టయితే సింపుల్ గా వచ్చేవారు కదా అని. దానికి వారు అన్నారు, అమ్మగారికి ఆరోగ్యము సరిగా లేదు, వారి మోకాళ్ళు వాచిపోయి నొప్పితో బాధ పడుతున్నారు. అక్కడికీ వీల్ చెయిర్ లో రావాలి అనుకున్నాము, చదునుగా వున్న ప్రదేశం ఎక్కడా లేదట, ఎత్తు తక్కువగా వున్న ప్రదేశం, అదికూడా రెండు రైల్వే లైనులను దాటుకుంటూ రావటం తప్ప వేరేదారి లేదు అన్నారు.

ఆ మాట విని నా కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. ఇంత బాధ పెట్టడానికా మనం వారిని అంత దూరం నుండి రప్పించుకుంది అని అనిపించింది.

సోదర బృందము ఆనందము కోసం వారికి కలిగే కష్టము గుర్తుకురాదా వీరికి, అనిపిస్తుంది.

తరువాత, 2015 బళ్లారి గురుపూజలకు వచ్చినప్పుడు గురుదంపతి మా ఇంటికి వచ్చారు, పుత్ర శోకముతో ఉన్న మా దంపతిని ఓదార్చటానికి. సాంత్వన వాచనం అయిన తరువాత, నా భార్య ఆరోగ్యం గురించి విచారించారు. ఆమె కీళ్ళనొప్పుల వ్యాధితో బాధ పడుతున్నారు చాలా కాలంగా అని చెప్పాను. అమ్మాయి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోమని నాకు జాగ్రత్తలు చెప్పి, మా కుటుంబాన్ని ఆశీర్వదించి వెళ్ళిపోయారు.

గురుపూజలు ముగించుకుని, విశాఖపట్టణం వెళ్ళటానికి మన గురుదంపతి Railway Platform కు వచ్చారు. అక్కడ అమ్మగారు నన్ను దగ్గరికి పిలిచి, రామమూర్తి గారూ మీ భార్యకు బళ్ళారి లో treatment వద్దు, బెంగళూరు లో మంచి specialist కి చూపించి మంచి treatment ఇప్పించండి . బెంగళూరులో మన సోదర బృందం సహాయం తీసుకుని ప్రయత్నము చేయండి అన్నారు. అలాగే అమ్మా అన్నాను నేను.

అప్పటికే, బెంగళూరులో పెద్ద పేరున్న డాక్టరు దగ్గరే ట్రీట్మెంట్ తీసుకున్నాము. చాలా టెస్టులు చేయించి, మూడు నెలలు మందులు ఇచ్చిన తరువాత, ఈ జబ్బు నయం కాదు, ఈ మందులు రెగులర్ గా వాడండి చాలు, మళ్ళీ నా దగ్గరికి రావలసిన అవసరము లేదు అని తేల్చిచెప్పారు. ఇది ప్రస్తుతము తన ఆరోగ్యం పరిస్థితి.

ఇదయిన పది రోజుల తరువాత ఒక ఫోటో స్టూడియోలో నా భార్య స్నేహితురాలి పిల్లలు కలిశారు నన్ను. మాటల మధ్యలో తెలిసింది వాళ్ళ అమ్మ క్కూడా నా భార్యకు లాగా నే కీళ్ళ నొప్పులట . మూడు నెలలుగా బెంగళూరు లో ట్రీట్మెంట్ తరువాత ఇప్పుడు బాగుంది , వివరారు కావలిస్తే మా నాన్నగారిని అడగమని చెప్పారు. ఆయనకు ఫోన్ చేస్తే, నిజమేనండి ఇప్పుడు చాలా మెరుగ్గా ఉంది నా భార్య ఆరోగ్యం, ఆ డాక్టరుగారు చాలా సౌమ్యముగా, నిదానంగా మాట్లాడుతారు, వారు నా భార్యకు చాలా మంచి confidence ఇచ్చారు. ఆయన అప్పాయింట్మెంట్ దొరకడం కష్టం. ఆయన అప్పాయింట్మెంట్ కోసమే ప్రయత్నము చేయండి అని చెప్పి వివరాలు ఇచ్చారు.

ఆ డాక్టరు గారిని కలిసి చికిత్స చేయించు కున్నాము, ఇప్పుడు నా భార్య ఆరోగ్యము బాగుంది. ఈ మొత్తము కార్యక్రమము అంతా అమ్మగారు కృష్ణకుమారి గారి నోటి చలవ మరియు ఆశీర్వాదము వల్లనే సాధ్యమయింది అని మా దంపతుల ప్రగాఢ నమ్మకము.

ఆ చల్లని తల్లికి ఇవే మా శతకోటి నమస్సుమాంజలులు.

Namaskarams Master to your Lotus Feet.

# నాస్తి మాతృసమా ఛాయా

మురళి వాడవల్లి
బెంగుళూరు

దేవతలు భూదేవిని వెంటబెట్టుకుని నారాయణుని దర్శనం కోసం వైకుంఠానికి వెళ్ళారు. అక్కడ వాళ్ళకి కనబడ్డ దృశ్యమిది.

పర్యాయతః పాణిభృతం సరోజం
విన్యస్య విన్యస్య దృశోః పదవ్యాం
నిద్రాం ప్రబోధం చ ముహుర్నయంతీం
పద్మాసనాం సస్మిత మీక్షమాణం ||

అమ్మవారు తన చేతిలో ఒక పద్మాన్ని పట్టుకొని దానిని కుడికంటితో చూస్తున్నది. ఆ కన్ను సూర్యాత్మకమైనది కాబట్టి ఆ పద్మం వికసిస్తున్నది. మళ్ళా దానిని చంద్రాత్మకమైన ఎడమ కంటితో చూస్తున్నది. అప్పుడా పద్మం ముడుచుకుంటున్నది. ఆ విధంగా ఆమె పదే పదే చేస్తూ వినోదిస్తుంటే, ఆయన మందహాసంతో చూస్తూ ఉన్నాడు.

హాస్యస్ఫోరకంగా అనిపించే ఈ దివ్యమైన దృశ్యంలో సృష్టిలీలా విలాసమంతా అంతరార్థంగా ఇమిడి ఉన్నది.

దివ్యదంపతులైన శ్రీ పార్వతీకుమార్ గారు, అమ్మగారు కృష్ణకుమారి గారిని దర్శించిన, వారితో గడిపిన క్షణాలని తల్చుకున్నప్పుడల్లా నాకు ఇలాంటి శ్లోకాలే గుర్తుకు వస్తాయి.

సృష్టికి మూలమైన భగవత్ తత్త్వం ఒకటి ఉన్నదని భావించడం సులభం. ఆ తత్త్వం సృష్టిలో అంతర్యామిగా వ్యాపించి ఉన్నదని తెలుసుకోవడం కష్టం. అంతేకాదు పాంచభౌతికమైన ఉపాధులలో కూడా ఆ భగవత్ తత్త్వం పరిపూర్ణంగా ప్రతిబింబిస్తుందనీ, అవతారంగా దిగివస్తుందనీ తెలియడం మరికొంత కష్టం. మరీ కష్టమైన విషయం ఏమిటంటే, మన పాంచభౌతిక శరీరంలోనూ, నానా వాసనలతో ఆ శరీరానికి అంటుకుపోయిన మన మనస్సులోనూ కూడా - సాధన చేస్తే - ఆ తత్త్వం చక్కగా మేలుకుంటుందని తెలియడం.

ఈ సత్యం తెలియక, ముడుచుకుపోయిన పద్మాల్లాగా జీవులు పడి ఉంటే, సూర్యాత్మకమైన అమ్మవారి దృష్టి ప్రసరించి ఆ పద్మాలు మేలుకుంటూ ఉంటాయి.

తమ తమ సొంత సంస్కారాలలో చిక్కుకున్న జీవులకి ఆ అనుగ్రహ ప్రసారం ఎలా కలుగుతుందో తెలుసునా? భగవత్ ప్రజ్ఞ మేలుకున్న మహానుభావుల సాంగత్యం వల్ల. వారి సాన్నిధ్యం దొరకడమే అమ్మవారి చూపు ప్రసరించడం.

ఇంత కథ ఎందుకంటే, గురుదంపతితో మనం గడిపిన క్షణాలు ఎంత మహత్తరమైనవో గుర్తించడానికి, మరొకసారి గుర్తు చేసుకోడానికి.

మరొక విషయం. చాలామందికి దైవ ప్రజ్ఞలో మేల్కొన్న మహానుభావుల ప్రవర్తనలో కూడా మానవ సహజమైన ప్రవర్తన గోచరించి - మోహం కలుగుతుంది. రాముడికి కూడా కోపం వచ్చిందా? దుఃఖం వచ్చిందా? అవతార పురుషుల శరీరాలకి నొప్పి కలిగిందా? అని ఆశ్చర్యపోయేవాళ్ళు కొంతమంది. అదంతా లీల, రాముడు పరమాత్మ అని సర్దుకుపోయేవాళ్ళు మరికొంతమంది.

నవరసాల అనుభూతికి గురయ్యే స్వభావం కల మనసులో పరతత్త్వం ప్రతిబింబిస్తే, ఆ నవరసాలనూ దివ్యానుభూతులుగా ప్రకటించదూ? పైన చెప్పిన శ్లోకంలో దివ్యమైన హాస్యం లేదూ?

సాధకునిలో దైవానుభూతి పెరుగుతూ ఉంటే, సాధకుడు ఏ స్పందనా లేని బండరాయిగా ఏమీ మారిపోడు. నవరసాల అనుభూతి కూడా దైవానుభవంగా పరిణమిస్తుంది. మహానుభావుల విషయంలో మోహం చెందకుండా ఉండాలంటే ఈ విషయాన్ని బాగా గుర్తు పెట్టుకోవాలి.

ఒక్కొక్క గురువు, అవతారము భూమి మీద సంచరించినప్పుడు వారి సాన్నిధ్యం సోకి అనేకమంది జీవులు ఉద్ధరింపబడతారు. ఒక్కొక్క జీవిది ఒక్కొక్క కథ. వాళ్ళకా సాన్నిధ్యం ఒక్కొక్క విధంగా అనుభూతిని కలిగిస్తుంది. వాళ్ళకి కావలసిన మార్పునీ, స్ఫూర్తినీ కలిగించి వికాసం కలిగిస్తుంది. అందుకున్నవాళ్ళకి అందుకున్నంత.

అటువంటి జీవుల్లో ఒక తరహా జీవుల కథ చెబుతాను. వాళ్ళు సమూహం నుంచి తమను తాము వేరుగా గుర్తించుకొని, వ్యక్తులుగా కరడు గట్టినవాళ్ళు. సొంత ఆలోచనతో ప్రపంచాన్ని పరిశీలించడానికి పూనుకున్నవాళ్ళు.

వాళ్ళలో కొంతమందికి ఈ ప్రపంచం నిస్సారంగా కనిపిస్తుంది. ఎందుకు బతకాలో తెలియదు, ఈ లోకంలో ఎందుకింత గొడవ ఉన్నదో అర్థం కాదు. తమకి ఏమి కావాలో తమకే తెలియదు. ఏదీ నచ్చదు. అన్నీ సందేహాలే. అంతా గందరగోళమే.

పూర్వం కోటగోడలు ఎక్కడానికి ఉడుముల్ని ఉపయోగించేవారు. వాటి ముక్కుకి తేనె రాసి వదిల్తే, అవి ఎక్కడో తేనె ఉన్నదని వెతుక్కుంటూ కోట గోడ ఎక్కేవి. వాటికి తాడు కట్టి వెనకాల మనుషులు ఎగబ్రాకేవారు.

అటువంటి ఉడుములాగా, తమకు తెలియని ఏదో వస్తువు కోసం, అనుభూతి కోసం ప్రపంచమంతా వెతుకుతూ, మిగతా జీవితమనే గుదిబండని మోయలేక సతమతమయ్యే జీవులు వాళ్ళు.

'అస్తిత్వ వాదం' అనే ఒక అందమైన పాశ్చాత్య తత్త్వశాస్త్ర సిద్ధాంతం వీళ్ళ బాధని గురించి చక్కగా వివరిస్తుంది.

**1994.**

భవదీయుడికి అప్పుడు పద్దెనిమిదేళ్ళు. పైన చెప్పిన జీవుల కథ చదివాక, భవదీయుణ్ణి ప్రత్యేకంగా

పరిచయం చెయ్యాల్సిన అవసరం లేదు. తెలివైన విద్యార్థి అని భవదీయుడికి పేరు. కానీ చదువు మీద ఆసక్తి నశించింది. సాహిత్యం, మాస్టరుగారి పుస్తకాలు, థియోసఫీ - నిరంతరమూ అవే ధ్యాస. మిగతా జీవితం పట్ల తీవ్రమైన వ్యతిరేకత, నిరాశ.

సరిగ్గా యుద్ధం చెయ్యాల్సిన సమయంలో అర్జునుడికి విషాదయోగం కలిగినట్టు, ఎంసెట్ కోసం చదవాల్సిన సమయంలో, భవిష్యత్తుకి పునాది వేసుకోవాల్సిన సమయంలో, కొన్ని సంవత్సరాలపాటు తీవ్రమైన విషాదయోగం కలిగింది.

ఏదో అనుభూతి దొరుకుతుందని, ఏదో ఒక ఆధ్యాత్మికమైన వెలుగులోకి ప్రయాణం చేద్దామని, మిగతా జీవితం మొత్తాన్ని వదిలేద్దామని తీవ్రమైన ఆశ. తల్లిదండ్రులు మాస్టరుగారి మార్గంలో ఉన్నవాళ్ళే కాబట్టి, అర్థం చేసుకుని, ఓపికతో, సహనంతో, ప్రేమతో, చక్కగా సముదాయిస్తూ, ప్రోత్సహిస్తూ, కాపాడుతూ, దారి తప్పకుండా చూసుకుంటూ ఉన్నారు.

1994, నవంబరు 18.

రాజమండ్రి గురుపూజలు ప్రారంభమైన సాయంత్రం. పూజ్య గురువులు శ్రీ పార్వతీ కుమార్ గారి ప్రేయరు పూర్తైంది. ఇష్టాగోష్టిగా ఎవరినైనా ప్రశ్నలు అడగమన్నారు. దొరికిందే అవకాశమని, సూటిగా సీక్రెట్ డాక్ట్రిన్ లో సందేహాలు కొన్ని సంధించాను గురువుగారికి. ఆయన చక్కగా వివరించారు. కార్యక్రమం ముగిశాక దగ్గరకి పిలిచి వివరాలు అడిగారు. నాన్నగారు కూడా దగ్గరకి వెళ్ళి ఆయనతో మాట్లాడారు.

మర్నాడు మళ్ళీ ఉదయం అల్పాహార సమయంలో గురువుగారికి ఒక ఉత్తరం ఇచ్చాను. అక్వేరియన్ మాస్టర్ గురించి కొన్ని సందేహాలు. 'చూస్తాను' అన్నారు. తర్వాత కార్యక్రమం వేదిక దగ్గరకి వెళ్ళబోతూ, మొదటగా కింద కూర్చున్న నా దగ్గరకి వచ్చి, 'నీ ఉత్తరం చదివాను, ఇవాళ మధ్యాహ్నం నీతో మాట్లాడతాను' అని చెప్పి వేదికపైకి వెళ్ళారు.

ఆ మధ్యాహ్నం ఆ విషయం గురించి సందేహ నివృత్తి చెయ్యడమే కాక, 'చదువు ఎలా ఉన్నది? ఇవన్నీ చదవడానికి నీకు సమయం ఎల్లా దొరుకుతున్నది?' అని అడిగారు. 'చదువుని వదిలేసి ఇవే చదువుతున్నానండీ', అని మొహమాటం లేకుండా చెప్పాను. అప్పుడాయన, మా నాన్నగారితో, 'పిల్లవాడిని విశాఖపట్నం పంపించండి. గురుపూజల తర్వాత నేను పాశ్చాత్యులకోసం తరగతులు నిర్వహిస్తాను, వాటికి పంపించండి' అని చెప్పారు.

1995, జనవరి గురుపూజలు ముగిశాక, 14 - 29 వరకు.

విశ్వభవన్ లాడ్జిలో పాశ్చాత్య సోదరులతో పాటు నాకు, శివాజీ, సనత్ లకి వసతి ఏర్పాటు చేశారు గురువుగారు. ఉదయం అయిదున్నరకల్లా నడుచుకుంటూ రాధామాధవం చేరుకునేవాళ్ళం. ప్రేయరు, తర్వాత పూజ, అల్పాహారం, గురువుగారి సెమినార్, మధ్యాహ్నం అక్కడే ఆటపాటలు, సాయంత్రం మళ్ళీ సెమినార్, ప్రేయరు, భోజనం, ఇంకా ఒక్కోరోజు పాశ్చాత్య బృందంతోపాటూ ఎక్కడ కార్యక్రమం ఉంటే అక్కడికి వెళ్ళడం -

అదీ మా కార్యక్రమం. ప్రేయరు ఏర్పాట్లు, భోజనాల ఏర్పాట్లు ఇంకా ఏవేవో పనులు ఆడుతూ పాడుతూ చేసేవాళ్ళం.

ముందుగానే పిల్లలు ముగ్గురి గురించీ అమ్మగారికి చెప్పి ఉంచారు గురువుగారు. మేము మరీ కాఫీ కూడా తాగని బుద్ధిమంతులమని అమ్మగారు గ్రహించారు. 'ఉదయాన్నే ప్రేయర్ కి వెళ్ళే ముందు వంటింట్లోకి వచ్చెయ్యండి నాయనా' అని గట్టిగా చెప్పారు. అయిదున్నరకల్లా మాకోసం ప్రత్యేకంగా కాచిన పాలు ఇచ్చేవారు.

టిఫిన్లూ అవీ పాశ్చాత్య బృందానికి మేమే వడ్డించినా, మమ్మల్ని వాళ్ళతో తిననిచ్చేవారు కాదు. 'వాళ్ళకి వండేవి బాగా చప్పగా ఉంటాయి. మనం వేరేగా చేసుకుని తిందాము' అని తమతో పాటూ కూర్చోబెట్టుకుని టిఫినూ, భోజనమూ పెట్టేవారు. సనత్ కి మీగడ అంటే ఇష్టమని, ప్రత్యేకంగా అతని కోసం మీగడ తీసి వడ్డించేవారు.

ఏమి అనుభూతి అది! జన్మజన్మలకీ చాలదూ? రాధామాధవం దివ్య వాతావరణంలో, ఆత్మబంధువులైన తోటి సాధకులతో ఆటపాటలు. గురువుగారి దివ్య ప్రసంగాలు, ఆయనతో తృప్తిదీరా ఇష్టాగోష్టి, చతుర సంభాషణలు. అమ్మ ప్రేమ. సోదరుడు శేఖర్, శాంతి అక్కల ఆదరణ.

నిత్యజీవితంలోనే దివ్యత్వాన్ని సాధించుకోగలమని మరొకరకంగా ఎల్లా గ్రహించగలం?

1995, మే నెలలో కొన్ని వారాలు.

గురువుగారి పిలుపు మేరకు మళ్ళీ కొద్ది వారాలు వాళ్ళ ఇంట్లో గడిపే భాగ్యం లభించింది. గురువుగారు చెప్పిన విషయాలకి నోట్సు తయారు చేస్తూ రోజులు గడిపేవాణ్ణి. మిగతా సమయమంతా ఆహ్లాదకరంగా గురుదంపతితో గడపడమే. అమ్మగారి వాత్సల్యం మాటల్లో చెప్పలేనిది.

గురువుగారు ఇంట్లో హాస్యంగా మాట్లాడితే, 'మన ఇంట్లో కొత్త అబ్బాయి ఉన్నాడు, మీరు అలా మాట్లాడితే కంగారు పడతాడు' అని హెచ్చరించేవారు. ఆవిడ చిన్నప్పటి కబుర్లు సరదాగా చెప్పేవారు.

నేను గురువుగారి లైబ్రరీలో పుస్తకాలు తీసుకుని చదువుకుంటూ ఉంటే, ఆవిడ కనకాంబరాలు మాల కడుతూ ముచ్చటగా చూసేవారు. మధ్యలో ఏమన్నా మాట్లాడుతూ ఉండేవారు. నాకు బోరు కొడుతుందని, వాళ్ళు ఎక్కడికి వెళ్ళినా, నన్ను కూడా వెంట తీసుకువెళ్ళేవారు. 'నేను ఉండిపోతానండి' అంటే, 'మాతోపాటే నువ్వూను' అనేవారు అమ్మగారు.

అంతగా వారి అనుగ్రహానికి పాత్రం కావడానికి నాకున్న అర్హత ఏమిటి? అన్న ప్రశ్నకి నాకు చాలాకాలానికి గానీ సమాధానం దొరకలేదు. అందుకు నాకున్న ప్రత్యేకమైన అర్హత ఏమీ లేదు. అర్హతతో నిమిత్తంలేని సహజమైన ప్రేమ వారిది. అందరిపట్లా అదే ప్రేమ చూపించారు. తమలోని వెలుగుని ఏవిధమైన తేడా లేకుండా అందరికీ నిరంతరం పంచారు.

అప్పటికి నేను డిగ్రీ రెండవ సంవత్సరం పరిక్షలు వ్రాసి ఉన్నాను. కొన్ని పరిక్షలు సెప్టెంబర్ కి వాయిదా

కూడా పెట్టి వచ్చాను. 'ఫస్టియర్ లో నీకు ఎంత పర్సంటేజీ వచ్చింది?' అన్నారు గురువుగారు. '48' అన్నాను.

ఆయన ముఖం గంభీరంగా అయిపోయింది.

అమ్మగారిని పిలిచి, 'అక్కడ నాకు వచ్చిన మెడల్స్ ఉంటాయి, తీసుకురా' అని చెప్పారు. ఒక్కొక్కటీ నాకు చూపించారు. 'ఇది ఫలానా అప్పుడు నాకు వచ్చిన మెడల్. ఇది ఎం. కాం. లో యూనివర్సిటీ ఫస్ట్ వచ్చినప్పటి మెడల్' అని వివరించారు.

'ఒక్క యాంగిల్ లోనే బ్రతకడం కాదురా, జీవితంలో అన్ని డైమన్షన్స్ లోనూ అద్భుతంగా రాణించాలి.' అని చెప్పారు. అప్పుడే, మా నాన్నగారికి ఆయనే ఫోన్ చేసి, 'ఇక నుంచి మీవాడికి అన్నీ ఫస్ట్ క్లాసులే వస్తాయి' అని హామీ ఇచ్చారు.

అప్పటినుంచీ అమ్మగారు కూడా వీలైనప్పుడల్లా నాకు ప్రేమగా చెప్తూ ఉండేవారు. 'చదువుకోవాలి నాయనా. మొదట స్థిరపడాలి. ఆ తర్వాతే ఏమైనా' అని ఎన్నో ఉదాహరణలు చెప్పేవారు.

గురువుగారి మాట ఫలితంగా, చదువు విషయంలో కొంచం బుర్ర దారిలో పడ్డది. ఆయన చెప్పినట్టుగా ఫస్ట్ క్లాస్ తెచ్చుకోవాలి. సెప్టెంబర్ లో పరీక్షలు రాసి, పాసయ్యాక మొత్తం పర్సంటేజీ చూస్తే 53. ఫైనల్ ఇయర్ లో 67 శాతం వస్తేగానీ డిగ్రీ ఫస్ట్ క్లాస్ రాదు.

తూనికరాళ్ళతో కొలిచి మరీ ఒక్క అక్షరం కూడా ఎక్కువ చదివెయ్యకుండా జాగ్రత్త పడి, సరిగ్గా ఫైనల్ ఇయర్ లో 67 శాతం మార్కులు తెచ్చుకున్నాను. డిగ్రీ ఫస్ట్ క్లాస్, సరిగ్గా 60 పర్సంట్ తో.

అమ్మగారు చాలా సంతోషించారు. 'మా మాట నిలబెట్టావు నాయనా', అని తర్వాత చాలాసార్లు అన్నారు.

1996 ఫిబ్రవరి.

విశాఖపట్నంలో ఏదో పరీక్ష వ్రాయడానికి వచ్చాను. సరాసరి గురువుగారి ఇంటికి వెళ్ళిపోయాను. ఆరోజు సాయంత్రం రాధామాధవంలో శ్రీభాష్యం అప్పలాచార్య స్వామివారి ప్రసంగం. ఆ రోజు రాత్రి సుమారుగా ఎనిమిది గంటలకి నా తిరుగు ప్రయాణం, బస్సులో.

సాయంత్రం ఉపన్యాసం అద్భుతంగా ప్రవహిస్తున్నది. సుమారుగా ఏడు గంటలప్రాంతంలో అమ్మగారు ఇంట్లోకి వెళ్తూ, నన్ను కూడా లోపలకి రమ్మని సైగ చేశారు. వంటింట్లోకి తీసుకువెళ్ళి డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చోమన్నారు. నాకోసం ప్రత్యేకంగా ఇడ్లీ వేశారు. ఎన్ని ఇడ్లీలని! 'అమ్మా, నేను ఇన్ని తినలేనండీ' అన్నా వినలేదు. 'రాత్రంతా ప్రయాణం. ఇడ్లీలు తొందరగా అరిగిపోతాయి' అని సుమారు ఒక ఇరవై ఇడ్లీలు తినిపించారు ఆవేళ నా చేత.

అదే సందర్భంలో, మరొక సమయంలో అనుకుంటాను. గురువుగారు అడిగారు.

'డిగ్రీ అయ్యాక ఏమి చేద్దామని అనుకుంటున్నావు?'

'ఏమీ అయిడియా లేదండీ' అన్నాను.

'ఎం.సీ.యే గానీ ఎం.బీ.యే గానీ చెయ్' అన్నారు.

నాకా, ఏ విధంగానూ సీటు సంపాదించుకోగలనని ధైర్యం లేదు. అసలేమన్నా చదివితే కదా. సరే, గురువుగారు చెప్పారని ఏమీ చదవకుండానే ఎంట్రన్సు రాశాను. ఏదో కాలేజీలో సీటు వచ్చింది. ఎం.సీ.ఏ అయిందనిపించాను.

అప్పుడు మళ్ళీ మా పిల్లలు అందర్నీ గురువు గారు రాధామాధవం రమ్మన్నారు. ఆదరించి, జీవితంలో ముందుకు సాగమని ఆశీస్సులిచ్చారు.

నా జీవితం సెటిలైనందుకు మా అమ్మా, నాన్నా తర్వాత మళ్ళా అంతగా సంతోషించినది అమ్మగారే. ఎవరికైనా సరే, ఏ కష్టం వచ్చినా ఆవిడ చాలా తల్లడిల్లిపోయేవారు. 'అమ్మకి, సినిమాల్లో కూడా ఎవరికీ కష్టం రాకూడదు. తట్టుకోలేదు' అనేవాడు సోదరుడు శేఖర్.

నాకు బాగా గుర్తు. 1995 మే నెలలో గురువుగారు రాధామాధవంలో ఒక సాయంత్రం కృష్ణుని వేణుగాన ఘట్టాన్ని వర్ణిస్తూ అద్భుతమైన భాగవత ప్రవచనం చేశారు. ఆ సమయంలో ఆయన ఆరోగ్యం అంతగా బాగులేదు. పాదాలు వాచి ఉన్నాయి. ఆ ఉపన్యాసం జరుగుతున్నంతసేపూ ఆయన పాదాలకేసి అమ్మగారు చూస్తూ ఉండి, మధ్యలో ఇక తట్టుకోలేక కిందకి వెళ్ళిపోయారు.

మరొకసారి భోజనాల సమయంలో, గురువుగారు సరదాగా మాట్లాడుతూ - 'డయబెటీస్, హైపర్ టెన్షన్. రెండు వికెట్లు పడ్డాయి. ఇంకొక వికెట్టు ఉంది, కార్డియాక్ అనీ' అన్నారు. ఆ మాటకి అమ్మగారు తట్టుకోలేకపోయారు. పైకి ఏమీ అనలేదు కానీ, ఆవిడ ముఖంలోని బాధని గమనించిన నాకు ఇప్పటికీ ఆ దృశ్యం గుర్తుకొస్తే గుండె కలుక్కుమంటుంది.

మరొకసారి, శేఖర్ పసివాడుగా ఉన్నప్పుడు చాలా ప్రమాదించిన ఘట్టాన్ని ఒకటి చెప్పారు. ఎన్ని ఇబ్బందులు పడ్డారో ఆవిడ జీవితంలో. ఎన్నిసార్లు వైద్యం కోసం తిరిగారో లెక్క లేదనుకుంటాను. ఒకసారి శాంతి అక్కని చిన్నపిల్లగా ఉన్నప్పుడు ఎత్తుకుని మాస్టర్ E K గారి డిస్పెన్సరీకి మందుకి వెళ్ళారట. అందరితోపాటూ లైన్ లో నిలబడ్డారు. కాసేపు గడిచాక, మాస్టర్ గారు చూసి, 'కుమారీ, నువ్వు లైన్ లో నిలబడి రావక్కరలేదు. నాదగ్గరకి నేరుగా వచ్చేసెయ్' అని చెప్పారట. అంత సామాన్యంగా ప్రవర్తించేవారు ఆవిడ.

గురువుగారి క్రమశిక్షణ గురించి, ఆయన క్రమశిక్షణకి ఆవిడ ఎలా జాగ్రత్తగా పిల్లల్ని అలవాటు చేస్తూ, అదే సమయంలో ముద్దు చేస్తూ, అవసరమైతే కాపాడుతూ వచ్చారో నాకు అప్పుడప్పుడు చెప్పేవారు.

నా జీవితంలో కలిగిన మరొక అనుగ్రహం ఇంగ్లండులో కొన్నిసార్లు గురుదంపతితో గడిపే అవకాశం. శాంతి అక్క వాళ్ళు ఇంగ్లండులో ఉండేవారు కాబట్టి గురుదంపతులు మేకాల్ సమయంలో అక్కడికి వస్తూ ఉండేవారు. నాకు అవకాశం వచ్చినప్పుడల్లా వెళ్ళి, వాళ్ళతో కొద్దిరోజులు గడిపి వస్తూ ఉండేవాడిని. అమ్మ చేతి భోజనం చేసేవాడిని. పప్పు అన్నంలో, బటర్ ని కరిగించి చేసిన నెయ్యి వేసి చక్కగా భోజనం పెట్టేవారు.

2004 జూన్ లో నాలుగురోజులు వారితో శాంతి అక్కా వాళ్ళ ఇంట్లో ఉండే అవకాశం దొరికింది. నేను

ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి ఆ నాలుగురోజులూ వారితో గడపడం. ధ్యానాన్ని గురించి, భగవద్గీత గురించి గురువుగారు ప్రత్యేకంగా వివరించి చెప్పారు.

2005 లో ఒకసారి మళ్ళీ గురుదంపతి దర్శనానికి వెళ్ళాను. లండన్ నుంచి నాలుగు గంటల రైలు ప్రయాణం. తెల్లవారుజామునే బయల్దేరి, రైల్లో కుమార సంభవం చదువుతూ కూర్చున్నాను. పార్వతీ పరమేశ్వరుల కల్యాణ ఘట్టం పూర్తయ్యేసరికి గురువుగారి ఇల్లు చేరాను.

ఆరోజు సాయంత్రం దాకా ఉన్నాను గానీ, గురువుగారితో ప్రత్యేకంగా ఏమీ మాట్లాడలేదు. ఆనందకరమైన క్షణాలని ఆస్వాదిస్తూ ఎక్కువ మౌనంగానే ఉండిపోయాను. సాయంత్రం తిరిగివెళ్ళే సమయం దగ్గరపడుతూంటే, అమ్మగారే అన్నారు, 'గురువుగారితో ఏమన్నా మాట్లాడే పని ఉంటే ఇప్పుడే మాట్లాడుకో, నాయనా. మళ్ళా దూరం వెళ్ళాలి కదా' అని. 'ఏ పనీ లేదండీ. ఊరికే కాసేపు మీతో గడుపుదామని వచ్చాను అంతే' అన్నాను.

నేను తిరుగు ప్రయాణం అవుతూ ఉండగా, 'పిల్లవాడికి ఏమన్నా తినడానికి ఇచ్చి పంపించు' అన్నారు గురువుగారు. ఆమాట ఆయన ప్రత్యేకంగా చెప్పాలా? ఆవిడ అప్పటికే నాకు రాత్రి భోజనం పొట్లం కట్టి ఇచ్చారు.

పెండ్లి అయిన తర్వాత భార్యతో కలిసి రాధామాధవానికి వెళ్ళినప్పుడు కూడా ఇద్దరినీ ఎంతో ఆదరించారు. మమ్మల్ని రామాద్రికి తీసుకువెళ్ళారు. గురువుగారి కొత్త కారులో మా ఇద్దర్నీ మాత్రమే రమ్మని, పాతకారులో ఆయనా, అమ్మగారూ మా వెనక వచ్చారు.

మేము బెంగళూరులో తపోవనంలో సెటిలయ్యాక కూడా, ఎప్పటికప్పుడు మా యోగక్షేమాలు కనుక్కుంటూ ఉండేవారు.

2019 డిసెంబర్ కాల్ సమయంలో గురుదంపతులు ఇద్దరూ మా ఇంటికి వచ్చి, నిండుగా ఆశీస్సులిచ్చారు. 'మొత్తానికి మీ అనుగ్రహంవల్ల నా జీవితం ఇక్కడ సెటిలైందండీ' అన్నాను. 'చక్కగా సెటిలయ్యావురా' అన్నారు.

ఈరోజు మా కుటుంబమంతా పిల్లపాపలతో చక్కగా ఉన్నదంటే అది పూర్తిగా వారి అనుగ్రహమే. వారి సాన్నిధ్యం నాకు లభించి ఉండకపోతే నైరాశ్యమనే ఊబిలోనుంచి నేను బయటపడగలిగి ఉండేవాణ్ణి కాదు.

'ముందు మనిషిగా నిలబడు, తర్వాత సాధన చేసుకో' అన్నది నాకు వాళ్ళిచ్చిన సందేశం. అది కేవలం నోటి మాటగా కాకుండా, తమ ప్రేమ, సాన్నిధ్యాల ద్వారా మార్పు కలిగించారు. జన్మజన్మలకి సరిపడా స్ఫూర్తిని ఇచ్చారు.

గురుదంపతితో గడిపిన క్షణాలు తల్చుకుంటే చాలు, మనసు తేలికపడి నిర్మలమౌతుంది. భయాలన్నీ తొలగి, ఎంతో సాంత్వన కలుగుతుంది. అందుకే కదా అన్నారు -

నాస్తి మాతృసమా ఛాయా, నాస్తి మాతృసమా గతిః |
నాస్తి మాతృసమం త్రాణం, నాస్తి మాతృసమా ప్రపా ||

తల్లిని మించిన నీడ మరొకటి లేదు.
తల్లిని మించిన ఆశ్రయం మరొకటి లేదు.
తల్లిని మించిన రక్షణ మరెక్కడా లేదు.
తల్లిని మించిన జీవన దాత మరెవరూ ఈ సృష్టిలో లేరు.

# అమ్మగారితో నా ప్రయాణం

**మమతా దుర్గేష్**
**మైసూరు**

నేను మొదటిసారి అమ్మగారిని 2012-13 సంవత్సరంలో జరిగిన మైసూర్ గురుపూజలలో కలవడం జరిగింది. మొదటి దర్శనంలోనే నాకు ఒక మధురమైన అనుభూతి కలిగింది. అది ఎప్పుడు అంటే, భోజనాలు వడ్డించేటప్పుడు వంట విషయాలు మాట్లాడేటప్పుడు అనుభూతి కలిగింది. ఆ అనుభూతి ఒక తియ్యనైన అనుభూతి. అప్పటి నుండి నాకు అమ్మగారితో అనుభంధం ఏర్పడింది. ఆ తరువాత బాగా బలపడింది. ముఖ్యముగా వంట చేస్తున్నప్పుడు అమ్మగారు వచ్చి ఎలా చేస్తున్నారు, ఏమి చేస్తున్నారు, అని అడగడం. అన్ని బాగానే ఉన్నాయి అని చెప్పేవారు. నాకు మొదటిసారి అమ్మగారి దర్శనం అయినప్పుడు ఒక మధురమైన అనుభూతి కలిగింది. అది ఎలా ఉంటుంది అంటే, అక్షరాలు పదాలుగా, పదాలు వాక్యములుగా, వాక్యాలు ఒక అనురాగముగా మొన్నటి వరకు అంటే విజయవాడ గురుపూజలలో కలిసినప్పుడు కూడా ఎలా వచ్చారు, ఎప్పుడు వచ్చారు, అని విచారించడం వరకు. ఆ అడిగే విధానంలో ఒక అనురాగం ఆలింగనం, సంరక్షణ ఉంటుంది. అది ఒక అనుబంధం. ఆ కళ్ళలో ఉన్న ఆప్యాయత ఇంకొంచంసేపు ఉంటే బాగుండేది అని అనిపించింది. ఆరోగ్యం గురించి విచారించేవారు. కాలు నొప్పి ఎలా ఉంది అని అడగడంలోనే ఒక అనుభూతి ఉండేది. నాకు కూడా ఒకరు ఉన్నారు, నా గురించి అడిగేవారు ఉన్నారు అని అనిపించేది. ఆ కళ్ళలో అనుభంధం ఉండేది.

ఎప్పుడు వైజాగ్ వెళ్లినా ఆప్యాయంగా పలకరించేవారు. ఎప్పుడు వచ్చారు, ఎక్కడ ఉన్నారు, వెళ్ళేటప్పుడు చెప్పి వెళ్ళండి అని చెప్పేవారు. బొట్టు పెట్టి పంపించేవారు. మా బంధు మిత్రులలో ఎవరికైన బాగోలేదు అంటే, వారిని గురించి కూడా విచారించి, మాస్టారుగారు ఫలానా రోజున, ఫలానా టైముకి ఫ్రీగా ఉంటారు వచ్చి కలవమని చెప్పేవారు. ఆ తరువాత రెండు మూడు నెలల తర్వాత కలిసినప్పుడు గుర్తు పెట్టుకుని వాళ్ళు ఎలా ఉన్నారు అని బాగోగులు విచారించేవారు. ఇంతమందిలో ప్రత్యేకంగా గుర్తు పెట్టుకుని అడగడం నాకు ఒక అనుభూతి. నిజంగా నా మనసు పొంగిపోయేది. ఇంతమందిలో నేను గుర్తున్నానా అని అనిపించేది. నేను గుర్తు లేనేమో అని నేనే పరిచయం చేసుకునేదాన్ని. నేను ఫలానా, నేను మైసూర్ నుండి వచ్చాను అని చెప్తే, "నాకు తెలుసు, నాకు గుర్తున్నారు" అని చెప్పేవారు.

ఇంకొకసారి వైజాగ్ లో ప్రసాదం ఇస్తున్నప్పుడు, నేను ఇస్తాను అంటే, అమ్మగారు కాదు అని తానే అందరి దగ్గరకూ వెళ్ళి ఇచ్చారు. ఈ సంఘటనతో నేను నేర్చుకున్నది చాలాఉన్నది. వంట చెయ్యడం మాత్రమే కాదు వడ్డించడం కూడా ముఖ్యమే అని, ఆప్యాయంగా అందరికి వడ్డించడం చాలా ముఖ్యమని, ఒకళ్ళు వండడం, ఇంకొకళ్ళు వడ్డించడం కాకుండా, అందరికి మనమే వడ్డించడం అని నేర్చుకున్నాను. ఇక్కడ అమ్మగారే వడ్డించి, అమ్మగారే అందరికీ ఇవ్వడం అనేది నేను నేర్చుకున్న పాఠం. ఒక తల్లిగా అందరిని గుర్తు పెట్టుకుని

పలుకరిస్తూ ముఖ్యముగా పాశ్చత్య సోదరులను కూడా గుర్తు పెట్టుకుని అందరికి ఏమి కావాలో విచారించడం అనేది నాకు ఒక అనుభూతి. ఒక్కొక్కసారి ఆశ్చర్యం కూడా వేసేది.

ఇంకొకసారి, మైసూరు గురుపూజలలో వంటచేసి దంపుడు బియ్యం వడ్డించాను. మాస్టారుగారు ఏమిటిది అని అడిగారు. వెంటనే అమ్మగారు ఇది దంపుడు బియ్యం దీనినే మంతెన సత్యనారాయణగారు అందరు తినాలి అని చెప్తున్నారు అని అమ్మగారు మాస్టారి గారితో చెప్పారు. అప్పుడు మాస్టారుగారు నాకు కొంచెం పెట్టండి అని అన్నారు. తర్వాత వారి అబ్బాయిని పిలిచి ఇది తిను చాలామంచిది అని చెప్పారు. అది విని అక్కడ భోజనం చేస్తున్నవారు అందరు అదే వడ్డించుకున్నారు. మరునటి రోజుకూడా వండమంటారా అని అడిగితే అలాగే అని చెప్పారు. నాకు ఆరోజు చాలా సంతోషం అనిపించింది. చేసిన ప్రతి వంటను చాలా మెచ్చుకునే వారు. వంట చేసేటప్పుడు  చాల ఆతృతతో చేసినా ఆకులో వడ్డించిన తర్వాత  రుచిగా ఉంది అని చెపితే, చాలా ఆశ్చర్యం వేసేది. అది ఒక అద్భుతం. అంత రుచిగా వచ్చిందా అని అనిపించేది. నిజంగా చెప్పాలంటే అది అమ్మగారు మాస్టారుగారి ప్రేమ వల్లే వచ్చిందేమో అని అనిపించేది.

మరొకసారి అమ్మగారి పాదాలకు నమస్కరించినప్పుడు ఒక అనుభూతి కలిగింది. అంతకు ముందురోజు నేను శంకర విజయం అనే పుస్తకం చదివాను. ఆ పుస్తకంలో అమ్మవారి పాదాలను శంకరులు ఎలా వర్ణించారో, పూజ చేసిన అమ్మగారి పాదాలకు నమస్కరించినప్పుడు అలాగే అనిపించింది. బంగారు కాంతితో ఉన్న పాదాలు, మువ్వలు, పసుపు, కుంకుమతో కూడిన అమ్మగారి పాదాలను చూసినప్పుడు నాకు శంకరులు మీనాక్షి అమ్మవారిని వర్ణించిన వర్ణనే గుర్తుకువచ్చింది. తర్వాత తల ఎత్తి చూస్తే నాకు అమ్మవారే కనపడ్డారు. శంకరులు సౌందర్యలహరిలో వర్ణించిన వర్ణనే గుర్తుకు వచ్చింది. పొంగిపోయాను. ఏదో పూర్వ జన్మ పుణ్యం వలన నాకు వారి పాదాల చెంత ఉన్నానేమో అని అనిపించింది. అది ఒక దివ్యమైన అనుభూతి.

ఆ రోజు నవంబర్ 7 మాస్టరుగారి పుట్టినరోజు . అమ్మగారుకూడా మాతోపాటు ఒక కార్యకర్తగా  పని చేసారు. రాత్రి తొమ్మిదిన్నర అయినా అక్కడే ఉంది అన్ని చూసుకున్నారు. మాకు ఏమిచేయాలో ఎలా చెయ్యాలో చెప్పేసి వెళ్లిపోవచ్చు కానీ అమ్మ గారు మాతోపాటే ఉంది చేయించారు. మరునటిరోజు మాస్టారుగారికి హారతి ఇయ్యడానికి రమ్మన్నారు "అమ్మగారు ఎన్నింటికి?" అని అడిగాను. ప్రొద్దున్న 5. 15 అని చెప్పారు. మరునటిరోజున వెళ్లగలిగాను. అది ఒక మధురమైన అనుభూతి. మాస్టరుగారు అమ్మగారు లిఫ్ట్ దిగి వస్తూ ఉంటె మాస్టరుగారు చూసిన చూపులో ఒక వెలుగు కనిపించింది. అది ఒక దివ్యమైన అనుభూతి. అందరం దీపాలను పట్టుకుని ఉండడం, హారతి పట్టడం ఒక అనుభూతి. అమ్మగారు చెప్పక పోతే నేను ఒక అవకాశం పోగొట్టుకునే దానిని అని అనిపించింది. తరువాత అమ్మగారికి నమస్కారం చేస్తూ ఆమాటే అంటే అప్పుడు అమ్మగారు "ఎవరు ఏమి పోగొట్టుకోరు. కొంచెం గమనించుకుంటూ ఉంటె సరిపోతుంది" అని చెప్పారు. నాకు కూడా అవునుకదా అని అనిపించింది. ఆ రోజు సాయంత్రం మాస్టారుగారు అమ్మగారు దగ్గర ఉండి అందరు భోజనం చేస్తున్నారా లేదా అని చూస్తూ అందిరి దగ్గరికి వెళ్ళి అడగడం ఒక అనుభూతి. మనం అందరం నేర్చుకోవాల్సిన విషయం. ఎవరైనా

తీసుకోక పోతే ఎందుకు తీసుకోలేదు అని విచారించేవారు. ఎవరైనా రాకపోతే ఎందుకు రాలేదు అని విచారించేవారు. అందరిని గమనించుకుంటూ ఒక తల్లిగా చూసారు. ఒక లోక మాతగా కనపడ్డారు. లలితా సహస్రనామం చదివేటప్పుడు అమ్మవారిని లోకమాతగ చదువుతాము. ఇక్కడ నాకు అమ్మగారు అలాగే కనపడ్డారు.

అమ్మగారి బంగారు పాదాలకు నా నమస్కారములు

# అమ్మగారు అమృతమూర్తి

**Y. V. నరసింహారావు (కిరణ్)**
**చెన్నై**

పరమగురువు MasterK.P.K గారి జీవితభాగస్వామినియై, హృదయమున నిలిచి, Master E.K. కరుణా కటాక్షములను పొంది, జగద్గురువు మైత్రేయుని యొక్క అనుగ్రహముతో జగద్గురుపీఠము సోదర బృందములను ప్రేమతో పోషించిన ప్రేమమూర్తి.

Master E.K. గారి కలలపంట అయిన వసుధైక కుటుంబమును, ఆయన స్థాపించిన జగద్గురు పీఠమును అభివ్యక్తీకరించిన మహనీయురాలు అమ్మగారు.

పరమగురువు Master C.V.V గారి ప్రతిరూపం అయిన Master K.P.K గారి ప్రణాళికలో అతి ముఖ్యమైన భృక్తరహిత తారక రాజయోగమును భూగోళం మొత్తం వ్యాపింపచేసి మరియు దేశ విదేశాలలో వున్న జగద్గురుపీఠం కేంద్రములలో అమ్మగా శాశ్వతముగా నిలిచిన దేవతారూపం అమ్మగారు.

పరమగురువుల మార్గమునే పరమావధిగా భావించి, ఓర్పు, సహనం, వాత్సల్యం జీవనవైఖరిగా చేసుకొని, పరహితమునే శ్వాసగా స్వీకరించి, సప్త సంవత్సరములు పరమగురువు MASTER E.K గారిని, అయిదు దశాబ్దములు MASTER K.P.K గారిని అనుసరించిన పుణ్యశీలి అమ్మగారు.

Master E.K మరియు Master K.P.K గార్ల సాన్నిధ్యంలో తరించి, రాధామాధవం అనినంతనే గుర్తుకువచ్చే రూపం అమ్మగారు

తన జీవితమును పరమగురువు MasterK.P.K గారి కర్తవ్యమునకు అనుగుణముగా దైవకార్యమునకు, బృందజీవనమునకును మరియు సేవకు అంకితము చేసిన మహాసాధ్వి అమ్మగారు. సమస్త సోదరబృందమును తన బిడ్డలుగా స్వీకరించి, ప్రేమించి, అవసరము అయితే మందలించి, అందరికి తన బిడ్డలతో సమానమైన స్థానము ఇచ్చిన జగదైక జనని అమ్మగారు.

అమ్మా! మీ యొక్క ప్రేమ యెన్నటికి మరువలేనిది, నీ కరుణ సాటి లేనిది. ఈ రోజు మనము అందరమూ మాస్టారు గారి పాదములు దగ్గర ఉండగలిగి, మహత్తర కార్యక్రమములలో నిశ్శబ్దముగా పాలుపంచుకోగలుగుతున్నాము అంటే, అది కేవలం మాతృమూర్తి అమ్మగారు మన అందరి పైన చూపిన కరుణ – వాత్సల్యంవలన మాత్రమే అని నిస్సంకోచముగా చెప్పగలను.

మనందరికీ అమ్మగారు, కంభంపాటి కృష్ణకుమారిగారు, ఎప్పటికీ పరమగురువు Master C.V.V గారి పాదపద్మములు దగ్గర శాశ్వతముగా ఉంటారని, Master EK గారి మార్గంలో ఒక అమృతమూర్తి వలె నిలిచి ఉంటారనేది నా ప్రగాఢ విశ్వాసం.

## ఓం శ్రీ మాత్రే నమః

**N. సావిత్రి**
**రాజమహేంద్రవరం**

అమ్మ అంటే రాజరాజేశ్వరి, అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి అయిన లలితాదేవి స్వరూపముగా నాకు ఎప్పుడూ చిరునవ్వుతో కనబడతారు. అమ్మవారి పూజ చేసి హారతి ఇస్తూ ఉంటే అమ్మ చిరునవ్వులే గుర్తు వస్తాయి, కనబడతాయి. అమ్మని మాకు ఇచ్చిన మాష్టారి గారి అనుగ్రహం మాకు అపురూపమైనది. అమ్మ ప్రేమ, అమ్మతో పరిచయం ఉన్నవారు, అమ్మని చూసిన వారు అమ్మని మరువలేరు. నాకైతే, అమ్మచాలా సన్నిహితంగా ఎన్నో విషయాలు మాట్లాడుతూ ఉండేవారు. మేము విశాఖపట్నం వెళ్ళినప్పుడు అమ్మ స్వయంగా వంట చేసి భోజనానికి రమ్మనే వారు. ఆప్యాయంగా ప్రేమగా ఆవిడే వడ్డించేవారు. "సావిత్రీ, నీకు తెల్లవారు ఝామున కాఫీ అలవాటు కదా, పైకి వచ్చేయండి. కాఫీ త్రాగాక ప్రార్థనకు వెళదాము" అనేవారు. అలాగే అల్పాహార, భోజన ఏర్పాట్లు ఆవిడే చేసేవారు. అటువంటి అమ్మ ప్రేమ మరువలేనిది. మరల "కాశీ ప్రయాణానికి 10 కేజీల కందిపప్పు పొడి చేయించు సావిత్రీ, అని ఫోను చేశారు. పచ్చళ్ళు ఏమైనా కావాలా అమ్మా అంటే, ఇక్కడ చేయిస్తున్నాను, కందిపొడి చాలు, ఎవరిచేత అయినా చేయించు, నీకు కాళ్ళ నొప్పులు కదా అన్నారు. ఫరవాలేదని మేమే కందిపొడి చేసినాము.

2006 సంవత్సరంలో ఈ పుష్కర భవనం మొదటి అంతస్తు ఒక్కటే అయ్యింది. దానిలో గురుపూజలు పెట్టారు గురువు గారు. అంతకు ముందు కొన్ని రోజుల ముందు మేము అక్కడ ప్రార్థనలో కూర్చున్నాము. అక్కడ గురువు గారి ప్రక్కన అమ్మ ఎర్ర పట్టుచీర కట్టుకుని కూర్చున్నారు.ఆవిడ పాదాల వద్ద పెద్ద కుంకుమ రాశితో పూజ చేసినట్లు ప్రార్థనలో నాకు దర్శనమిచ్చారు అమ్మ. ఆ విషయం గురువుగారితో చెప్పాను. అలాంటివి చేస్తే ఆవిడ రానంటోంది అన్నారు. అప్పుడు గురుపూజలలో పాదపూజ. అప్పుడు కుంకుమ, పూలతో అమ్మకీ, పూలతో గురువుగారికీ పూజ చేసేటట్టుగా గురువు గారిని అడిగాను. అలాగే అన్నారు. అప్పుడు అందరి చేత వేయించిన కుంకుమ, పూలు కలిసి అమ్మ పాదాల దగ్గర ఒక శ్రీచక్ర మేరువు లాగా ఏర్పడింది. ఇప్పటికీ ఆ ఫోటోలో చూడవచ్చు. ఇలా అమ్మ, ఆ అమ్మలా కనబడుతూ బాహ్యంగా ఎన్నో ఆప్యాయత పలకరింపులతోనూ, కరుణారస చూపులతోనూ అమ్మ మమ్మల్ని చూసుకునే వారు.

అమ్మ, గురువు గారు ఏ పూజలకైనా నడచి వస్తూ ఉంటే పూలదండలతో, వేదమంత్రాలతో, పూర్ణకుంభం, మంగళహారతులతో నడచి వస్తున్న ఆ దంపతులను చూస్తూఉంటే, నా హృదయం పొంగిపోయేది. ఎదో తెలియని ఆనందం . అమ్మ ప్రతి ఒక్కరినీ చూస్తూ, పలకరిస్తూ వస్తున్న దృశ్యం ఎంతో ఆనందంగా ఉండేది. ఎక్కడికైనా వెడుతున్నప్పుడు నాకు ఫోను చేసి, ఏమి చేయాలో చెప్పేవారు. నే చేసినదానికి ఎంతో ఆనందించేవారు. ప్రతి చిన్న పనిని ఏది ఎలా చేశావు అని అడిగి తెలుసుకునేవారు. ఆవిడ అలా అడిగితే నాకు చాలా సంతోషంగా ఉండేది. క్రిందటి విజయవాడ గురుపూజలకు వెడుతూ, వస్తూ రాజమండ్రి లో దిగి ఒక రాత్రి

ఉండి వెళ్ళుట మా అదృష్టం. తెల్లవారుఝామున 4:30 గం|| లకు కాఫీ పట్టుకు వెళితే, గురువుగారు, అమ్మ తలుపు తీసి నవ్వుతూ పలకరింపులు నా జన్మధన్యం గానే భావించాను. ఎన్ని జన్మల పుణ్యం వలన నాకు ఆ సేవాభాగ్యం, అమ్మ, గురువుగారు కలిగించారని అనుకుంటాను. రాజమండ్రి గురుపూజలకు వచ్చినప్పుడు అమ్మ అందరినీ పలకరిస్తూ, ఏ ఒక్కరినీ మరచిపోకుండా ప్రతి ఒక్కరి కష్టసుఖాలు, పేరుపేరునా అడిగి పలకరిస్తూ ఉంటే నాకు ఆశ్చర్యం కలిగేది. వారందరికీ అమ్మ బట్టలు తెచ్చి పంచిపెట్టేవారు. వారందరూ అమ్మనే తలచుకుంటూ ఉంటారు. అమ్మ అంటేనే దివ్య వైభవం. అమ్మ, గురువుగారు వస్తూఉంటేనే ఏదో తెలియని దివ్యకాంతులు, ఆనందంతో నిండిపోయేది. అలాంటి అమ్మతో మా అనుభవాలు మా జన్మ ధన్యతగా భావిస్తూ, ఎప్పటికీ అమ్మ జ్ఞాపకాలతో గడిపే ఒక చిన్న జీవి నేను.

# అమ్మ

S. శుభశ్రీ
విశాఖపట్నం

"అమ్మ" ఆ పలుకే అతిమధురం. సృష్టిలోని అణువణువును ఆనందలహరిలో తెలియాడించు అమృతవాహిని.

"అమ్మ" ఆ అమృతతుల్యమైన ఆ పదం అమ్మలో నిండియున్న అనురాగ ఆప్యాయతలు, ప్రేమ వాత్సల్యములకు మించిన దైవం వేరొకటి లేదని, దైవమంటే "అమ్మ" ఆ భావన అత్యంతానందానుభూతిని అందిస్తుంది.

("అమ్మ" లో కనిపించే) నిండుదనం, హుందాతనం, గాంభీర్యం, ఆదరాభిమానములు, వాత్సల్యం, కరుణ అన్నింటినీ మించిన సహనం, క్షమ, ఓర్పులతో మేళవింపజేసిన సుగుణాల మేలుకలయికతో వెలుగొందే ప్రత్యక్షదైవం "అమ్మ".

సంప్రదాయబద్ధమైన కట్టుబొట్టుతో పొందికగా, ఆచార వ్యవహారాలను శ్రద్ధాసక్తులతో ఆచరించుచూ ఇంటికి దీపమై, భగవంతుని కరుణాకటాక్షములతో కుటుంబాన్ని వెలుగొంద జేయుచూ సుఖసంతోషాలను ఆయురారోగ్యములనందించే సత్ప్రవర్తనను తానాచరిస్తూ, పిల్లలకు నేర్పుతూ, వారితో ఆచరింపజేయుచూ రాబోయే తరాలకు వంశాచారాలను, సదాచార సాంప్రదాయాలకు తార్కాణంగా ప్రకాశిస్తూ, తరతరాలకు వాటిని అందచేసే భారత వైదిక సంస్కృతికి, సనాతన ధర్మానికి జగద్గురు పీఠంలో మణిపూసలా నిలిచి వెలుగుచూ వేలుగునందించిన వెలుగే "అమ్మ".

అందరినీ ఆపేక్షతో, ఆదరణతో, చిరునవ్వుతో పలకరిస్తూ తన పలకరింపుతో అందరి మనసులను ఆనందంతో పులకరింపచేయు అవధులులేని ఆనందవాహిని.

అమ్మ సుధాహస్తాలతో ఏది ఇచ్చినా ఏది పెట్టినా అది అందుకొన్నవారికి తరగని సంపద. వారి కరస్పర్శతో ఏదైనా ప్రసాదమై చక్కటి శక్తిని, ఆరోగ్యాన్ని అందించే మహదౌషధమౌతుంది.

పెట్టడంలో సాక్షాత్తూ అన్నపూర్ణాదేవి. వండిన పదార్థం ఎంతమంది ఉన్నా మొదలునుండి చివరి వరకూ "లేదు" అనే సందిగ్ధత లేకుండా అందరకూ తృప్తిగా, సమానంగా అందించగల అమృత హస్తం. ఆ చేతికి ఏ మహత్తర శక్తిని అందించిందో ఆ అన్నపూర్ణ మాతకే ఎరుక.

అమ్మ హస్తాలతో ఆశీర్వదిస్తూ అందించిన పసుపు కుంకుమ, వస్త్రాలు అందుకోన్నవారికి సౌభాగ్యాన్ని పెంపొందింపచేసే భాగ్యతరువు. అమ్మ చిరునవ్వుతో, ప్రేమతో, పెట్టినది ఏదైనా సరే అందుకొన్న వారి జీవితానికి సర్వ సుఖసంపదలకు స్వర్గద్వారం తెరిచినట్లే.

ఆ తల్లి ఆదరణ, ఆప్యాయతతో కూడిన నవ్వు ఎంతచూసినా తనివితీరనిది. ఏ పనినైనా అలవోకగా,

ఆనందంగా అందంగా చేస్తూ చూసేవారికి ఆశ్చర్యాన్నీ, ఆహ్లాదాన్నీ కలిగిస్తూ సృజనాత్మకతతో, శక్తి యుక్తి రక్తితో పాటు భక్తిని మరింతగా ఇనుమడింపచేస్తూ చేయగల, చేయించగల సమర్థురాలు. ఆ తల్లి పూజ చేస్తూ దేవతా విగ్రహాలను అలంకరిస్తూ పెడుతున్న పువ్వులు, పూలదండలు అమ్మ చేతి స్పర్శతో పులకించి ఎక్కడ ఎట్లా పెడితే అక్కడ అట్లా కదలక అమ్మ భక్తికి కరిగి నిశ్చలంగా నిలిచిఉంటాయి. ఆ విగ్రహాలు కూడా అమ్మలోనున్న భక్తిపారవశ్యానికి ముగ్ధులై వాత్సల్యపూరిత దృక్కులతో అమ్మను పొదువుకుంటున్నాయా అన్నట్లు సర్వకళా శోభలతో వెలుగొందుచుండేవి. పూజ అయిన తరువాత అమ్మ ఆ పూజావేదికను తనివితీరా చూసుకొంటూ, ఎక్కడా ఏ లోపం జరగలేదు కదా! అని తరచి తరచి చూసి, తృప్తితో తన నిండిన మనసుతో హృదయ పూర్వకంగా కరములు జోడించి నమస్కరిస్తున్న అమ్మ ముఖవర్చస్సు పూర్ణ చంద్రుడిలా వెలుగొందుట గమనించిన ఆ దేవతా మూర్తులు సంతృప్తితో అమ్మకు ఆశీస్సులు తెలుపుచుండే ఆ క్షణాలు అద్భుతమైనవి. పూజ అయిన తర్వాత మాస్టర్ E K గారి పాద పద్మములకు నమస్కరిస్తుంటే చిరుదరహాసంతో, తన కరుణా దృక్కులతో ఆశీర్వదిస్తూ అమ్మకు ఎట్టి అలసట, అలుపు లేని సమ్మోహనమైన మృదుమధుర కృపాకటాక్ష స్పర్శను అందిస్తుంటే గురువాత్సల్యానికి ఆనందానుభూతిలో పరవశించే అమ్మ Master E K గారికి ఆంతరంగిక భక్తురాలే కాదు, "మానస పుత్రిక."

దసరా పండగ తొమ్మిది రోజులు "అమ్మ" అపర శక్తి స్వరూపిణి. అలుపులేని ఆరాధనతో ముఖంలో వెలుగొందే తేజస్సుతోఅందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ వచ్చిన ముత్తైదువలకు కుంకుమతో ఆజ్ఞాచక్రంలో స్పృశిస్తూ ఉంటే ఆ స్పర్శ మనచే లోనున్న వెలుగును దర్శింప చేయగల శక్తివంతమైనది. ఆ పది రోజులు రాజరాజేశ్వరి, మీనాక్షి, కామాక్షి, అన్నపూర్ణాదేవి, లక్ష్మీదేవి, సరస్వతీదేవి ముగురమ్మలు పోటీపడి వెలుగొందుచుండేవారు.

అమ్మ ఆచరణాత్మకమైన క్రియాస్వరూపిణి. లక్ష్మి, సరస్వతి, పార్వతీదేవిల కలయికతో త్రిశక్తి స్వరూపిణి. ముగురమ్మల మూలపుటమ్మ, చాల పెద్దమ్మ.

సకల సంపదలకు ఆలవాలమైన లక్ష్మీదేవి. ఇచ్చుటలో పెట్టుటలో వారి హస్తం కల్పవృక్షంతో సరిసమానమైనది. నవ్వులో, మాటలో, చూపులో, చేతలో అన్నిటా అంతటా అష్టలక్ష్ములు ఏకమైన శ్రీలక్ష్మి, సిరుల లక్ష్మి, మహాలక్ష్మి.

అమ్మ అష్టైశ్వర్యాలను తాననుభవిస్తూ అందరికీ పంచిపెడుతూ అందరినీ సంతోషపెడుతూ ఆనందించిన నిత్యసంతోషిణి.

సకల సుగుణాలతో సర్వసంపదలతో వెలుగొందిన ధనలక్ష్మి. నిరంతరం వచ్చిన వారందరికీ తృప్తితీరా కడుపు, మనసులను నింపి సంతృప్తితో వెలిగిన ధాన్యలక్ష్మి. ఏ విషయంలోనూ, ఏ పరిస్థితికి, ఎవరికీ భయపడక నిర్భయంగా ముందడుగుతో సాగిన ధైర్యలక్ష్మి.

అమ్మ పట్టిందల్లా బంగారం, పెట్టిందల్లా బంగారమే. అమ్మ మనసు, మాట, చేత, నవ్వు సర్వం

బంగారమే. ఒక అన్నప్రాశన చేసినా, నామకరణం చేసినా, అక్షరాభ్యాసం, పుట్టినరోజు, శ్రీమంతం, భోగిపళ్లు, ఉపనయనం, వివాహం, గృహప్రవేశం, శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, దేవాలయ నిర్వహణ ఇట్లా ఏ పని చేసినా ఏది చేసినా అమ్మ హస్తవాసి విజయమే. అందరికీ విజయాన్ని చేకూర్చిన విజయలక్ష్మి.

ఏ కార్యక్రమానికైనా అమ్మ వస్తేనే, అమ్మ ఉంటేనే నిండుతనం. ఏ మహోత్సవానికైనా అమ్మ ముందుండి, కార్యక్రమాలను ఫలవంతం చేసే ఆదిలక్ష్మి.

అమ్మ సంస్కారవంతమైన సందేశాన్ని తన ఆచరణతోనే అందరికీ అందిస్తూ సదాచార సంప్రదాయాలతో మూర్తీభవించిన ఒక ఇల్లాలుగా జీవిత నడవడికను పూలబాటగా ఎట్లా నడిపించుకోగలమా అన్న విషయాన్ని తాను అనుసరించి అందరికీ మార్గదర్శకురాలై మౌనంగానే బోధించిన విద్యాలక్ష్మి. తన దరికి చేరిన అందరినీ తన బిడ్డలుగా ఆదరిస్తూ, ఎవరికీ ఏది అవసరమో అది అందిస్తూ, అందరి ఉన్నతిని మనసారా కాంక్షిస్తూ, ఆనందించిన సంతానలక్ష్మి.

తన 49 సం|| వైవాహిక జీవితాన్ని నిత్యకళ్యాణం పచ్చతోరణంగా ఆనందాల హరివిల్లుగా, ఆధ్యాత్మిక వైభవంతో, యోగ సాధనా సోపానాలను అధిరోహిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకున్న కళ్యాణలక్ష్మి.

ఆదరణ, ఆచరణ ఈ రెంటినీ ఉచ్ఛ్వాస, నిశ్వాసలు గా తన జీవితాన్ని చివరివరకు అనంతవైభవోపేతంగా సాగించిన వైభవలక్ష్మి.

అమ్మ గళంవిప్పి పఠిస్తున్న వేదసూక్తాలు, స్తోత్రాలు, సుస్వరంతో, సుశ్రావ్యమైన, అతిమధురమైన గానలహరులు అమ్మ కంఠధ్వని నుండి జాలువారుతుంటే వినేవారిని ఆనంద భక్తిపారవశ్య అనుభూతులలో తేలియాడించు అపర సరస్వతీ దేవి. ఆ స్వరం ఎవనైనా ఆజ్ఞాపించగల గంభీరమైనది కూడా. అమ్మ పలకరింపు మృదు మధుర ప్రేమానురాగాలను వీణమీటుటగా సుతిమెత్తగా పలకరిస్తూ మనసును, హృదయాన్ని ఆనందడోలికలలో పరవశింపజేయి పిల్లతెమ్మెరలా హత్తుకుంటుంది. ఆ గాత్రం నుండి వెలువడే సప్తస్వరాల గానలహరి ఎంతటి దూరంలో ఉన్న వారినైనా స్పందింపచేస్తూ, భక్తితన్మయత్వంలో ఓలలాడించగల శక్తిమయమైనది. అందుకే అమ్మ విశుద్ధి నుండి వెలువడిన వాక్కు, శుద్ధ వాక్కు, సిద్ధ వాక్కు.

అమ్మ గట్టిగా ఒకమాట అన్నా, అది మనలోని లో లోపల నున్న జడత్వాన్ని వెలికితీసి, సృజనాత్మకతను పెంచే జ్ఞాన బోధ. అందుకే అమ్మ శర్వాణి.

కర్తవ్యాచరణలో, నిర్వహణలో, క్రియాశీలతలో అమ్మ శక్తిస్వరూపిణియైన దుర్గాదేవియే. అమ్మ ఏ పూజ చేస్తుంటే ఆ దేవతా శక్తి, కళ అమ్మ ముఖంలో ప్రస్ఫుటంగా నిలిచి దర్శనమిస్తాయి. ఆ తల్లి శ్రద్ధాసక్తులకు, భక్తికి వారు రాధామాధవంకి దిగివచ్చారా అనిపించేది.

అనుక్షణం గురువుగారిని అనుసరిస్తూ, వారిని కంటికి రెప్పలా ఒక్క క్షణం కూడా విడువకుండా కాదు శ్రద్ధగా చూసుకొంటూ వారి తర్వాతే తాను అనే వ్రతదీక్షను చివరి నిమిషం వరకూ ఏమరపాటు లేకుండా నిర్వర్తించిన ప్రత్యక్ష పతివ్రత. ఆ నాటి సావిత్రి పాతివ్రత్యానికి ప్రతీక. అలాగే అమ్మ పంచభూతాలను,

సకలదేవతలను, సర్వ గురుపరంపరను ప్రార్థించి, పాతివ్రత్యంతో నేను గురువుగారితో జన్మ జన్మలకు నిలిచిఉంటాను అని అనంతాకాశంలో ఒక నక్షత్రమై వేలుగొందుచున్నారు.

ఇప్పటికీ తరచి చూస్తే రాధామాధవం ఆణువణువూ అమ్మే నిండిఉంది. ఒక పరిమళాలు వెదజల్లే పుష్పంగా శ్రీ కృష్ణుని పాదాలచెంతకు చేరిన అమ్మను కృష్ణయ్య "నీవు నా పాదాలచెంత కాదు" అని, అమ్మ చిరునవ్వును తన పెదవులపై నింపుకొని మరింత ఆనంద లాస్యంతో అందంగా మెరసిపోతున్నాడు. అమ్మవారి మెడలో పూమాలలో పువ్వుగా నిలుద్దామని అమ్మవారి చెంతకు వెళ్తే అమ్మ ప్రేమపూరిత దృష్టిని అమ్మవారు తన కనులలో పొదువుకొని అందరిపై కరుణా కటాక్షాలను మరింత ప్రసరింప చేస్తున్నారు. (పువ్వు వాడిపోతుంది కదా! అది గూఢార్థం)

తమ ఆదేశ ఉపదేశ సందేశాలను క్షణం కూడా మరువక, అలుపెరుగక ఆచరిస్తూ కర్తవ్యాచరణ దిగ్విజయంగా ముగించుకొని దరిచేరిన తమ బిడ్డపై పుత్రికావాత్సల్యంతో చేతులు చాపి తమ ఒడిలోకి ఉపస్థితురాలిని చేసి అందరికీ కర్తవ్యనిర్వహణకు మార్గాన్ని చూపే భాధ్యతను అమ్మకు అందించి Master E K, Mater M N, Master C V V పరిపూర్ణ తృప్తిని తమ అభయ హస్తముద్రను అందిస్తున్నారు.

పరమగురు పరంపర తమ విశాల హృదయంలో అమ్మను నింపుకొని అమ్మ ఆదరణ, ఆచరణ మనకు సదా మార్గదర్శకం అనే స్ఫూర్తిని, స్పందనను మనకు ఆశీస్సులుగా, అనుగ్రహంగా అమ్మ చేత అందింపచేస్తున్నారు.

దివ్యజ్యోతిగా

జ్ఞానజ్యోతిగా

ఆనందజ్యోతిగా రాధామాధవంలో వెలుగుతూ, అందరికీ వెలుగును పంచుతూ, మనల్ని వెలుగుగా తీర్చిదిద్దే అమ్మకు హృదయపూర్వక అంజలులు ఘటిస్తున్నాను.

(అనంతమైన నా భావవెల్లువను అంతా అందించలేక పోయాను. ఇది ఒక ఇసుక రేణువే. ఇది ఆవేదన, ఆవేశంతో వ్రాసినది కాదు. ఇది అమ్మపై నాకున్న ఆరాధన. ఈ అక్షర సుమాలు నానుండి వెలువడి, పుష్పించి, పరిమళించి నన్ను ఓదార్చి సేదతీర్చాయి.)

## మేమెరిగిన అమృతమూర్తి శ్రీమతి కృష్ణ కుమారి అమ్మగారు

కండిపల్లి శ్రీనివాస సోదరులు
భాగ్యనగరం

అయ్యగారి, అమ్మగారి పాద పద్మములకు శత సహస్ర నమస్సుమాంజలులు.

తల్లీ! నిన్ను తలంచి పుస్తకము చేతన్ బూనితిన్ నీవు నా
యుల్లంబందున నిల్చి జృంభణముగా నుక్తుల్ సుశబ్దంబు శో
భిల్లన్ పల్కుము నాదు వాక్కునను సంప్రీతిన్ జగన్మోహినీ!
పుల్లబ్జాక్షీ! సరస్వతీ! భగవతీ! పూర్ణేందు బింబాననా!

ప్రేమాస్వరూపులు,దయార్ద్రహృదయులు, పరోపకార పరాయణులు, ఆర్త జన రక్షకులు, శ్రీ గురుదేవులు. మా అయ్యగారు మాస్టర్ పార్వతి కుమార్ గారు శివ స్వరూపులు. అర్ధనిమీళిత నేత్రములతో సదా ధ్యాన నిమగ్నులై యుందురు. మాస్టర్ సి.వీ.వీ. యోగ మార్గ ప్రవర్తకులైన వారి కార్యక్రమములు ప్రాక్పశ్చిమములందు బహు సంఖ్యాకములై నిరంతర ప్రవాహములై, సర్వజనోద్ధరణములై యుండును.

వారి సహధర్మచారిణి, మంగళ స్వరూపిణి, మంగళదాయని, పవిత్ర మూర్తి శ్రీమతి కృష్ణ కుమారి గారు మా అందరికి మాతృమూర్తి. గురువుగారి అన్ని కార్యక్రమాలకు చేతనా శక్తి. అయ్యగారి సంకల్పాలకు అమ్మగారు క్రియాశక్తి. అంటే కార్యక్రమాలన్నీ చక్కగా నిర్వహించబడటానికి మూల కారణం.

మమ్ములను అందరిని తన పిల్లలవలె చేరదీసి మా ఎదలోతులలో పరివేష్టితులై, మము పెంచి, పోషించి, పాలించి, పరిపాలించి , తీర్చిదిద్దిన తీరు చిత్రము. విచిత్రము.

బహుముఖప్రజ్ఞాశాలియైన అమ్మగారు అవసరానుసారము తన శక్తి సామర్ధ్యములను బహిరంగ పరచినప్పుడు మాలో స్ఫూర్తి , మా ధృక్పదములో విస్తృతి మాకు తెలియకనే జరిగెడివి. అమ్మగారు భాషణము, సంభాషణముతో గాక, తన చేతలతో మా చేతనలో మార్పులు తెచ్చెడివారు. అమ్మగారి విశ్వరూపమును దర్శించే సామర్ధ్యము మా కన్నులకు లేదు. తెలిసిన విషయములను వర్ణించుటకు మాకు భాషా రాదు. అమ్మ గారు పూర్ణం. అక్షరబద్ధంచేసే మా భావనలు అసంపూర్ణం. ఇది మా స్థితి , పరిస్థితి.

### స్త్రీమూర్తి - ఆదర్శమూర్తి

1984 లో మొదటిసారి అమ్మగారిని సాధారణ గృహిణిగానే చూసాము. అయ్యగారితో రావు & కుమార్ ఆఫీస్ ఫంక్షన్స్ లో మాత్రమే చూసేవారము. తదుపరి రాధామాధవంలో అయ్యగారి సమిష్టి కుటుంబ భాద్యతను

మోస్తున్న అమ్మగారిని  గమనించినప్పుడు మాకు  ఆదర్శగృహిణిగా కనిపించారు.

మేము జగద్గురుపీఠంలో  స్వచ్ఛంద కార్యకర్తలమైనప్పటి నుండి అమ్మగారి క్రమశిక్షణ, ప్రణాళికా నిబద్ధత, కార్యక్రమములయందు అంకిత భావము, కార్యకుశలత, ఊహాశక్తిని గమనించే అవకాశము మాకు కలిగింది. దశాబ్దాలతరబడి గురుపూజలులో వందల సంఖ్యలో పాల్గొనే విదేశీ సోదరుల వసతి, వస్త్ర, భోజన సదుపాయములు ఏ లోటు రాకుండా అమ్మగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేవారు. గురువుగారి రచనా ప్రణాళికకు వ్రాయసకారిణిగానే గాక, నావాణి మాసపత్రిక పంపిణీతో సహా  రాధామాధవంలో జరిగే అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు క్రమబద్ధంగా, సౌకర్యంగా, సులభంగా  జరగడం వెనుక అమ్మగారు పడిన తపన, కృషి, సహకారము చూసినప్పుడు, అమ్మగారు మాకు ఆదర్శ గురుపత్నులు అరుంధతి, అనసూయ మాతల వలె కనిపించెడివారు.

అమ్మగారు, మా అందరకు,  ఒక స్త్రీమూర్తి ఎలా ఉండాలి, ఎలా నడుచుకోవాలి, ఎవర్ని ఎలా ఆదరించాలో అన్ని చేసి చూపించారు.

## అన్నపూర్ణేశ్వరి - అక్షయ పాత్ర

అడగందే అమ్మైనా పెట్టదని తెలుగు సామెత.  కానీ మా అమ్మ గారు  భోజనమైన, ప్రసాదమైన, మరేదైనా ఎంతో ప్రేమతో, శ్రద్ధతో అడిగి అడిగి మరీ పెడతారు. అందరికి అందిందో లేదో చూసి, అడిగినంత మరీ పెడతారు.

అమ్మగారు వడ్డన చేస్తున్నపుడు చూడాలీ, అమ్మ చేతిలో ఆ వడ్డన పాత్ర అక్షయ పాత్రగా మారిపోతుంది. పాతిక మందికి తయారు చేసిన ప్రసాదం యాభై మంది వచ్చినా అందరికి తృప్తిగా సంపూర్ణంగా సరిపోతుంది. వంద మందికి తయారుచేస్తే రెండు వందల మందికి సరిపోతుంది. బైబిల్ లో యేసు క్రీస్తు ఒకసారి చేసినట్లు విన్నాము, కానీ గత ముప్పైఆరేళ్లుగా ఇది మాకు రాధామాధవంలో నిత్యానుభవము మరియు ఏనాడూ,  ఏ ఒక్కరికి కూడా ప్రసాదము అందలేదు అనే మాట మేము వినలేదు. కర్తవ్య నిర్వహణలో నున్న కార్యకర్తలను గుర్తు పెట్టుకొని పేరు పేరున పిలిచి మరీ పెడతారు.  అందరికి అందినదని నిరూపణ ఐన తరువాతే,  అమ్మగారు అక్కడి నుంచి నిష్క్రమిస్తారు.

## స్వచ్ఛ శుద్ధ వాగ్దేవి, సామగాన ప్రియదర్శిని

అమ్మగారు పూజ చేసినా, అభిషేకం చేసినా, హోమం చేసినా ఆమె శైలి వైవిధ్యంగా ఉంటుంది. అయ్యగారితో సమతూకంగా ఉంటుంది. మంత్రాలన్నీ తుంబుర నాదంలా, నారద గానంలా  సుస్వరంతో గంభీరంగా,  సెలయేటి ప్రవాహంలా సుస్పష్టంగా ఉంటాయి.

ఇక అమ్మగారు "శ్రీలలిత శివజ్యోతి సర్వకామదా" అని ఆలపిస్తూ అయ్యగారికి హారతినిస్తున్నప్పుడుగానీ,

"శీతాద్రిశిఖరాన పగడాలు తాపించు మా తల్లి లత్తుకకు నీరాజనం" అని గానం చేస్తూ శరన్నవరాత్రులలో అమ్మ వారికి నీరాజనం పడుతున్నప్పుడుగానీ, సరస్వతి వీణ మీటినట్లు, స్వామి వేణువు నూదినట్లు రెండు సమ్మిళితమై, వాతావరణము మంద్రమై, శరీరములు తేలికయై,మనసులు కరిగి, పరవశమై, మేమున్నమోలేమో తెలియని ఆనందానుభూతిలో చాలాతడవు నుండెడివారము. ఇది అమ్మగారిలో ప్రత్యేకమైన సూక్ష్మాంశము.

## అలంకార ప్రియదర్శిని - అందరికి ఆదర్శ మూర్తి

అమ్మ గారు దేవతా మూర్తులకు అలంకరణ చేస్తే సాక్షాత్తు దైవమే ఆ మూర్తులుగా రూపుకట్టుకున్నారా! అనిపిస్తుంది. ఆ మూర్తులను దర్శించినప్పుడు మనసంతా ప్రయత్నము లేకయే దైవీ భావముతో నిండిపోతుంది. అయ్యగారు షోడశోపచారములు చదువుతూ ఉంటే, అమ్మ గారు భక్తి, శ్రద్ధలతో వాటిని ఆచరిస్తూ ఉంటే, ఆ ప్రదేశమంతా కిరణ్మయము, హిరణ్మయము అవటం శరన్నవరాత్రులందు, శ్రావణ శుక్రవారములందు, మాకు అనుభవైకవేద్యము.

ఇక అమ్మగారి అలంకార విషయానికి వస్తే , అసలు అమ్మగారు అలంకరణకు ప్రత్యేకతనిస్తారా? లేదా? చెప్పటం కష్టం. ఎందుకంటే అమ్మగారి ఆహార్యం అంతా సాధారణం, సనాతనం, సంప్రదాయం, భారతీయం. అయినప్పటికీ, సహజ సుగంధ పరిమళ భరిత పుష్పములకు ప్రత్యేక అలంకరణలు అవసరమా అన్నట్లు ఏ కార్యక్రమములోనైనా అమ్మగారే దేదీప్యమానంగా, వైభవోపేతంగా, ప్రత్యేక ఆకర్షణగా, ఆదర్శంగా ,అందంగా కనిపిస్తారు. భారతీయ స్త్రీమూర్తి అలంకరణకు అమ్మగారు నిలువెత్తుటద్దము.

## అమ్మ గారు చిద్విలాసి

సహజంగా అమ్మగారి మోమెప్పుడూ చిరునవ్వుతో ఉంటుంది. కానీ అమ్మగారు నవ్వితే ఒక్కసారిగా ఆ మోమంతా చటుక్కున ప్రకాశవంతమై, పూర్ణచంద్రునివలె ఆ పరిసరములందంతటా వెలుగులు విరజిమ్ముతూ, మాకందఱకు ఎంతో ఆహ్లాదాన్ని, చెప్పలేని ఆనందాన్ని ఇచ్చేది. అమ్మ గారు పద్మపత్ర విశాలాక్షి! మధుర మీనాక్షి! వారిది ప్రేమార్ద్రదృష్టి.

ఎవరినైనా తన సొంత పిల్లలుగానే చూస్తారు. అమ్మ గారి చూపుల వల్ల వాళ్ళు వృద్ధి చెందుతూ ఉంటే చూసి, ఎంతో సంతోషిస్తూ ఇంకా వృద్ధి, సమృద్ధి, సంతృప్తి పొందాలని ఆశీర్వదిస్తారు. చిన్ననాటి నుండి మేము అంటే నలుగురు అన్నదమ్ములం, చెల్లి, ఇప్పుడు మా పిల్లలు, అందరం అమ్మ గారి చూపులతోనే పెరిగామంటే అతిశయోక్తికాదు. అవును ఇది సత్యం! మా విషయంలో మాత్రమేకాదు, ఇది చాల మంది అనుభవం. ఆ కరుణా కటాక్షవీక్షణాలలో ఒక బలం, ఒక స్వరం, ఒక నాదం, ఒక సంరక్షణ, ఒక సూచన ఎన్నని చెప్పగలం! అవి మాలో ఎన్నెన్ని సంస్కరణలు తెచ్చాయో చెప్పటానికి మాటలు చాలవు. మా పెళ్లిళ్లు, మా తమ్ముళ్ల చదువుసంధ్యలు, ఉద్యోగాలు అన్ని, అన్నీ అమ్మగారి అయ్యగారి ఆశీర్వచనాలే. మా పిల్లలు వారిదీవెనలే. పిల్లలనామకరణములు,

అన్నప్రాశనలు, అక్షరాభ్యాసములు కూడా  అమ్మగారి, అయ్యగారి ఒడిలోనే జరిగాయి.

అమ్మగారి వదనం ప్రసన్నం, దృక్కులు సునిశితం, అభయప్రదం, సర్వ రక్షాకరం. చిరునవ్వు ఆహ్లాదకరం, సంతోషకారకం. అమ్మగారి చరణ స్పర్శ సర్వ పాపా హరణం.

## క్రమ బద్ధం, క్రతు బద్ధం, లయ బద్ధం

అమ్మగారు, అయ్యగారిని అనుసరించే విధానము నయనానందకరం, క్రమబద్ధం, క్రతుబద్ధం, లయబద్ధం. కార్యక్రమములకు వారిరువురు విచ్చేయునపుడు మాకు శివపార్వతులవలె, సీతారాములవలె కనిపించెడివారు. వారు మమ్ములను జూచి పలకరించే విధానము సమ్మోహనము.  జతగా వారి ఆగమనము, పురోగమనము, తిరోగమనములు,  కూర్చునే, నించునే తీరు ఎంతో క్రమబద్ధంగా, క్రతుబద్ధంగా,  లయబద్ధంగా, శోభాయమానంగా, నయనానందకరంగా ఉంటాయి. చదువరులు ఆ అన్యోన్య భావనను ఊహించగలరు.

అయ్య గారు ఒక్కరే వస్తే  మాలో ఏమూలో ఎదో తెలియని వెలితి. అమ్మగారితో కలసి కనిపిస్తే ఎంతో తృప్తి, సంతృప్తి .  అమ్మగారు ఒక్కరే కన్పించిన, అయ్యగారు వెంట ఉన్నట్లు పరిపూర్ణ భావన...అంటే అమ్మగారు తన ఆపాదమస్తకం అయ్యగారి వెలుగుని  నింపుకుని ప్రకాశిస్తూ ఉన్నారు.

అమ్మగారు మెరుపులా మెఱసి మాయమైనారు. మెరుపు పుట్టుకస్థానం ఆకాశం. ఆకాశం అనంతం. అందువలన అమ్మగారు లేరనుమాట అవాస్తవం. మనలో ఆకాశంగా ఎల్లప్పుడూ ఉన్నారు. అవసరమైన వాళ్లకు దర్శనమిస్తూనే ఉన్నారు...

సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే |
శరణ్యే త్రయంబకే గౌరీ నారాయణి నమోస్తుతే||

# అమ్మగారు

మోహన్ గరుడ
USA

మనలో చాలా మంది చిన్నపుడు తండ్రి కన్నా, తల్లికీ అన్ని విషయాలు భయపడ కుండా చెప్పు కుంటాము. ఈ విషయం లో అమ్మగారు నాకు తల్లితో సమానం ఎందుకంటే గురువు గారితో అవకాశం దొరికినప్పుడల్లా చాల విషయములు చెప్పాలి అనుకున్నా భయం వల్లనో లేక మొహమాటం వల్లనో చెప్పుకోలేని సందర్భాలలో నేను అమ్మగారి దగ్గరికి వెళ్లి మోర పెట్టుకుంటే గురువుగారు దగ్గరికి తీసుకుని వెళ్లి వీడు ఆ విషయమా మీకు చెప్పడానికి మొహమాటం పడుతున్నాడు అని చెప్పి అసలు విషయమా నా చేత చెప్పించేవారు.

మొదటి సారి నేను అమెరికా వెళదామని అని ఆఖరి నిముషములో వెళ్లలేక విరమించు కొన్నాను. రెండు సంవత్సరములు తరువాత 2008 లో మరల అమెరికా వెళదామని అన్ని రెడీ చేసుకుని గురువు గారు అశ్శీసులు తీసుకుందామని వైజాగ్ ట్రైన్ స్టేషన్ లో గురువు గారిని అమ్మ గారిని కలిసాను. గురువు గారికి ధైర్యం చేసి చెబితే, ఇప్పుడు అమెరికా వెళ్లడం ఎందుకు రా ఇక్కడే వుండు హాయిగా అని అన్నారు. అప్పుడు అమ్మ గారు చిన్న పిల్లాడు అమెరికా వెళతాను సరదా పడుతుంటే ఎందుకు వాడిని వద్దు అని అంటారు పాపం వెళ్ళనివండి, వాడి సరదా ఎందుకు వద్దంటారు అని ఒప్పించి పంపించారు

నా MCA పూర్తి అయ్యాక నా మిత్రులు Sanath, Raju & Kishoreల తో గురువుగారింట్లో 3 రోజులు వుండే అవకాశం వచ్చింది. అప్పుడు గురువుగారు నువ్వు ఉద్యోగ రీత్యా West కీ ట్రావెల్ చేస్తూ పోతుంటావు, ఎక్కడికి వెళ్లినా మనము కలవచ్చు అని అన్నారు. ఆలా అన్నట్లు గానే ఇంచు మించు నేను ఉద్యోగం చేసిన ప్రతి ప్రదేశం లో గురు దంపతిని కలిసే అవకాశం (Mumbai, Dubai, London & America లో) లభించింది. ముంబై లో వున్నపుడు గురువు గారు, అమ్మ గారు యూరోప్ వెళ్ళినప్పుడు కలిసే అవకాశం వచ్చేది. అలానే లండన్ లో వున్నపుడు డాక్టర్ కృష్ణ ప్రకాష్, శాంతి వాళ్లింట్లో, అమెరికాలో ఫ్లోరిడా మరియు కాలిఫోర్నియా గురుపూజలలో కలిసే అవకాశం వచ్చింది.

అమ్మగారి దీవెనలు ఎల్లపుడు అందరికి ఉండాలి అని కోరుకుంటు అమ్మ గారి పాద పద్మములకి నమస్కారములు.




Fire Ritual & Human Transformation, Miami, 15-Mar-2012









# ಆದರ್ಶ ಗುರುಮಾತಾ

- ಚಂದ್ರಶೇಖರ್ ಎಮ್. ಎನ್.

||ಜಗತಃ ಪಿತರೌ ವಂದೇ ಪಾರ್ವತಿ ಪರಮೇಶ್ವರೌ||

ಆದಿ ದಂಪತಿಗಳ ಪ್ರತಿಸ್ವರೂಪರಾದ ಜಗದ್ಗುರು ಪೀಠದ ಸಹೋದರ ಬೃಂದದ ಮಾತಾ ಪಿತೃ ಸ್ವರೂಪರಾದ ಅಮ್ಮನವರ ಹಾಗೂ ಮಾಸ್ಟರ್ ಕೆ.ಪಿ.ಕೆ ಯವರ ಪಾದಾರವಿಂದಗಳಿಗೆ ಶಿರಸಾಷ್ಟಾಂಗ ವಂದನೆಗಳು.

ಗುರು ಮಾತೆ ಅಮ್ಮನವರ ದರ್ಶನ ಹಾಗೂ ಸಾನಿಧ್ಯವು ನಮಗೆ ದೊರೆತಿದ್ದು ಅವರ ಮಾತೃ ಪ್ರೇಮದ ಅನುಗ್ರಹದ ಕಾರಣ.

ಮಾಸ್ಟರ್ ಇ.ಕೆ ಹಾಗೂ ಮಾಸ್ಟರ್ ಕೆ.ಪಿ.ಕೆ ಯವರನ್ನು ನೆರಳಿನಂತೆ ಅನುಸರಿಸುತ್ತಾ ಅವರ ಗುರು ಪರಂಪರೆಯ ಸೇವೆಗಳಿಗೆ ಬೆನ್ನೆಲುಬಾಗಿ ತಮ್ಮ ಸರ್ವಸ್ವವನ್ನು ಅವರ ಪಾದಗಳಿಗೆ ಅರ್ಪಿಸಿ ತಥಾಗತರಾಗಿ ನಮ್ಮೆಲ್ಲರಿಗೂ ಆದರ್ಶಪ್ರಾಯರಾಗಿ ಜಗದ್ಗುರು ಪೀಠದ ಧೃವತಾರೆಯಂತೆ ಕಂಗೊಳಿಸುತ್ತಿದ್ದಾರೆ.

ಅಪ್ರತಿಮಾ ಮಾತೃ ಸ್ವರೂಪರಾದ ಅಮ್ಮನವರು ಜಗತ್ತಿನಾದ್ಯಂತ ಗುರುಗಳೊಂದಿಗೆ ಸಂಚರಿಸಿ ಸರ್ವರಿಗೂ ಮಾತೃಪ್ರೇಮವನ್ನು ಪಸರಿಸಿ ಎಲ್ಲರನ್ನೂ ಪುಳಕಿತಗೊಳಿಸಿ ನಿಸ್ವಾರ್ಥಸೇವೆಯ ಮಾದರಿಯಾಗಿ ವಿಶ್ವದಾದ್ಯಂತ ಪ್ರೇರಣೆಯಾಗಿದ್ದಾರೆ.

ಅನನ್ಯ ಭಕ್ತಿ ಮತ್ತು ನಿಸ್ವಾರ್ಥ ಸೇವೆಯನ್ನು ಸಂಸಾರಿಗಳಾಗಿ ಸುಲಲಿತವಾಗಿ ಆಚರಿಸಿ ಜಗದ್ಗುರು ಪೀಠದ ಸಹೋದರ ಬೃಂದಕ್ಕೆ ಸುಸ್ಪಷ್ಟವಾದ ಗುರು ಪಥವನ್ನು ಅನುಗ್ರಹಿಸಿ ಸರ್ವದಾ ಸ್ಫೂರ್ತಿದಾಯಕರಾಗಿರುವ ಅಮ್ಮನವರನ್ನು ಹೃದಯ ಪದ್ಮದಲ್ಲಿ ಸ್ಮರಿಸುತ್ತಾ ಅವರು ಅನುಸರಿಸಿದ ಗುರು ಪಥದಲ್ಲಿ ಶ್ರಧ್ಧಾ ಭಕ್ತಿ ಪೂರ್ವಕವಾಗಿ ಸಾಗುತ್ತಾ ಕೃತಾರ್ಥರಾಗೋಣ.

ಸದೃಶ ಪಾರ್ವತಿ ಪರಮೇಶ್ವರರಾದ ಗುರು ದಂಪತಿಗಳ ದರ್ಶನ ಹಾಗೂ ಆಶ್ರಯದ ಅನುಗ್ರಹ ದೊರೆಯಲು ಮೂಲ ಕಾರಣರಾದ ನಮ್ಮೆಲ್ಲರ ದಾರಿ ದೀಪವಾಗಿರುವ ಪ್ರೇಮಮಯಿಗಳಾದ ಜೋಷಿ ಸರ್ ದಂಪತಿಗಳ ಅವಿರತವಾದ ಭಕ್ತಿ ಮತ್ತು ಪ್ರೇಮಪೂರ್ವಕ ಪರಿಶ್ರಮಕ್ಕೆ ನಾವೆಲ್ಲರೂ ಸರ್ವದಾ ಚಿರಋಣಿಗಳು.

ಅಮ್ಮನವರ ಪಾದ ಕಮಲಗಳಿಗೆ ಈ ಮೂಲಕ ನಮ್ಮ ಈ ತೊದಲು ನುಡಿಗಳ ನಮನ.

# ಶ್ರೀ ಮಾತಾ

- ಜಯಲಕ್ಷ್ಮಿ ಪುರುಷೋತ್ತಮ್

ಯಾದೇವೀ ಸರ್ವಭೂತೇಷು ಮಾತೃರೂಪೇಣ ಸಂಸ್ಥಿತಾ

ನಮಸ್ತಸ್ಯೈ ನಮಸ್ತಸ್ಯೈ ನಮಸ್ತಸ್ಯೈ ನಮೋ ನಮಃ ||

ಶಿವಪಾರ್ವತಿಯರ ಸ್ವರೂಪದಂತಿರುವ ಪರಮಪೂಜ್ಯ ಶ್ರೀಮತಿ ಕೆ. ಕೃಷ್ಣಕುಮಾರಿ ಅಮ್ಮನವರ ಪಾದಾರವಿಂದಗಳಿಗೆ ಪ್ರಣಾಮಗಳನ್ನು ಸಲ್ಲಿಸುತ್ತ ಅವರ ಅನುಮತಿಯೊಂದಿಗೆ ಆಶೀರ್ವಾದವನ್ನು ಬೇಡುತ್ತಾ ಪೂಜ್ಯ ಅಮ್ಮನವರ ಬಗ್ಗೆ ಬರೆಯುವ ಅಲ್ಪ ಪ್ರಯತ್ನ ನನ್ನದಾಗಿದೆ. ಪೂಜ್ಯ ಅಮ್ಮನವರ ಬಗ್ಗೆ ನಾನು ಏನನ್ನೂ ಬರೆಯಲು ಅರ್ಹಳಲ್ಲ. ಆದರೂ ಸಾಗರದೊಳಗಿನ ನೀರಿನಲ್ಲಿ ನನ್ನ ಬೊಗಸೆ ಎಷ್ಟು ನೀರನ್ನು ಸಂಗ್ರಹಿಸುವುದೋ ಅಷ್ಟೇ ಅನುಭವಗಳನ್ನು ಅಥವಾ ನನ್ನ ಮನಸ್ಸಿನಾಳದ ಮಾತುಗಳನ್ನು ನಿಮ್ಮ ಜೊತೆ ಹಂಚಿಕೊಳ್ಳಲು ಪ್ರಯತ್ನಿಸುತ್ತಿರುವೆನು. ಇದರಲ್ಲಿರುವ ಸರಿ, ತಪ್ಪುಗಳಿಗೆ ನಾನು ತಲೆಬಾಗುವೆನು.

'ಅರ್ಧನಾರೀಶ್ವರ' ತತ್ತ್ವದಂತೆ, ಅರ್ಧನಾರೀಶ್ವರರಂತೆ ಸದಾ ಮಾಸ್ಟರ್‌ರವರೊಡಗೂಡಿ, ಮಾಸ್ಟರವರ ಒಡನಾಡಿಯಾಗಿ ಸಹಧರ್ಮಿಣಿಯಾಗಿ, ಸಹಚರಿಯಾಗಿ, ಸಹಬಾಳ್ವೆಯಿಂದ, ಸದಾಚಾರದಿಂದ, ಸಮಾನತೆ ಸಮತೋಲನದಿಂದ, ಸಹನೆ- ಸಮರ್ಥತೆಯಿಂದ, ಸದಾ ಸುಖ ಸಂತೋಷದಿಂದ ಈ ಜೀವನವನ್ನು ಸಾರ್ಥಕಪಡಿಸಿ, ಸದ್ವಿನಿಯೋಗಗೊಳಿಸಿ ನಮ್ಮೆಲ್ಲರಿಗೂ ಆದರ್ಶವಾಗಿರುವ, ಮಾರ್ಗದರ್ಶಕವಾಗಿರುವ ಪ್ರೀತಿಯ ಅಮ್ಮನವರಿಗೆ ನಮ್ಮೆಲ್ಲರ ಅನಂತಾನಂತ ನಮನಗಳು.

ಶ್ರೀಸತ್ಯಸಾಯಿಬಾಬಾರವರ ಪರಮ ಭಕ್ತೆಯಾಗಿದ್ದು, ಪರಮಗುರು ಗಳೆಲ್ಲರ ಪ್ರೀತಿಗೆ ಪಾತ್ರರಾಗಿದ್ದು ಮಾಸ್ಟರ್‌ರವರ ಮಾರ್ಗದರ್ಶನದಲ್ಲಿ ಮಾಸ್ಟರ್‌ರವರ ಇಚ್ಛೆಗೆ ಅನುಸಾರವಾಗಿ ನಡೆದು, ಮಾಸ್ಟರ್‌ರವರಿಗೆ ಮೊದಲ ಡಿಸೈಪಲ್ ಆಗಿ ಅವರ ಅಚ್ಚುಮೆಚ್ಚಿನ ಶಿಷ್ಯೆಯಾಗಿದ್ದರು. ಪರಮಗುರುಗಳ ಸಾನ್ನಿಧ್ಯದಲ್ಲಿ ತಮ್ಮ ಪರಿಪೂರ್ಣ ಜೀವನವನ್ನು ಪರಮ ಪಾವನಗೊಳಿಸಿ ಕೊಂಡಿರುವ ಅಮ್ಮನವರು ಈ ದಿವ್ಯಯೋಜನೆಯಲ್ಲಿ ಪ್ರಮುಖರೆನಿಸಿದ್ದಾರೆ.

ಜೀವನಪಥದಲ್ಲಿ ಸಪ್ತಪದಿಯಂತೆ ಮಾಸ್ಟರ್‌ರವರೊಡಗೂಡಿ, ಹೆಜ್ಜೆಯೊಡನೆ ಹೆಜ್ಜೆಯಿಟ್ಟು ಮಾಸ್ಟರ್‌ರವರ ಅವಿಭಾಜ್ಯ ಅಂಗವಾಗಿದ್ದು ವೈಭವದ ಜೀವನವನ್ನು ನಡೆಸಿ ಮಾಸ್ಟರ್‌ರವರ ಜೀವನದ ಜೀವವಾಗಿದ್ದರು. ಮಾಸ್ಟರ್‌ರವರಿಗೆ ಅನುಚರಿಯಾಗಿದ್ದು, ಅವರನ್ನು ಅನುಸರಿಸಿ ಪತಿವ್ರತಾಶಿರೋಮಣಿಯಾಗಿ, 'ಲಕ್ಷ್ಮೀನಾರಾಯಣಾಭ್ಯಾಂ ನಮಃ | ಉಮಾ ಮಹೇಶ್ವರಾಭ್ಯಾಂ ನಮಃ .. . . .... ಎಂದಂತೆ, ಕೃಷ್ಣಕುಮಾರೀ ಪಾರ್ವತೀಕುಮಾರಾಭ್ಯಾಂ ನಮಃ' ಎನ್ನುವ ರೀತಿಯಲ್ಲಿದ್ದಾರೆ.

ನಮ್ಮಂತಹ ಸಾಮಾನ್ಯರನ್ನು ಸಾಧಕರನ್ನಾಗಿ, ಸಾಧಕರನ್ನು ಸತ್ಸಾಧಕರನ್ನಾಗಿ ಮಾಡುವುದರಲ್ಲಿ, ನಮ್ಮೆಲ್ಲರ ಏಳಿಗೆಗಾಗಿ ಸದಾ ಶ್ರಮಿಸಿ, ತಮ್ಮ ಬದುಕನ್ನು ತ್ಯಾಗಮಯವಾಗಿಸಿ, ಜಗದ್ಗುರುಪೀಠಕ್ಕಾಗಿಯೇ ತಮ್ಮ ಜೀವನವನ್ನು ಮುಡುಪಾಗಿಟ್ಟುಕೊಂಡಿರುವ ಮಾಸ್ಟರ್ ಮತ್ತು ಅಮ್ಮನವರು ಜಗದ್ಗುರುಪೀಠದ ಆಧಾರಸ್ತಂಭವಾಗಿದ್ದಾರೆ. ಸದಾ ಮುಗುಳ್ನಗೆಯಿಂದ, ಹಸನ್ಮುಖದಿಂದ

ಎಲ್ಲರನ್ನು ಸ್ವೀಕರಿಸಿ ಇಡೀ ಜಗದ್ಗುರುಪೀಠವನ್ನು ತಮ್ಮ ಮನೆಯೆಂದು ಭಾವಿಸಿದ್ದಾರೆ. ಅಪೂರ್ವ, ಅಪರೂಪದ ಅಮ್ಮನವರು ತಮ್ಮ ಪ್ರೀತಿ, ಆದರಣೆ, ವಾತ್ಸಲ್ಯದಿಂದ ಮಾತೃಪ್ರೇಮವನ್ನು ತೋರಿಸಿ ಜಗದ್ಗುರುಪೀಠದಲ್ಲಿ 'ಮಾತೃಸ್ಥಾನ'ವನ್ನು ಗಳಿಸಿದ್ದಾರೆ.

ಜಗದ್ಗುರುಪೀಠದಲ್ಲಿ ಪ್ರತಿಯೊಂದು ಯಶಸ್ಸಿನ ಹಿಂದೆ ಒಂದು ಸ್ತ್ರೀ ಶಕ್ತಿ ಇರುತ್ತದೆ ಎಂಬುದಕ್ಕೆ ಅಮ್ಮನವರೇ ಪ್ರತ್ಯಕ್ಷಸಾಕ್ಷಿಯಾಗಿದ್ದಾರೆ. ಜಗದ್ಗುರುಪೀಠದ ಸ್ತ್ರೀಶಕ್ತಿಯ ಅಪರಾವತಾರವಾಗಿದ್ದ ಅಮ್ಮನವರು ಪ್ರತಿಯೊಂದು ಕೆಲಸಕಾರ್ಯಗಳಲ್ಲೂ ತಮ್ಮ ಪ್ರೀತಿ-ಆದರಗಳಿಂದ, ಧೈರ್ಯ-ಸ್ಥೈರ್ಯಗಳಿಂದ ದಿಟ್ಟ ಹೆಜ್ಜೆಯಿಂದ ಮುನ್ನಡೆಯುತ್ತಿದ್ದರು. ಅವರ ಮಾತುಗಳು ಶ್ರೀರಾಮನ ಬಾಣದಂತೆ ನೇರವಾಗಿ ಸತ್ಯ ಮತ್ತು ಸ್ಪಷ್ಟವಾಗಿರುತ್ತಿದ್ದವು. ಪ್ರತಿಯೊಬ್ಬರ ಸಮಸ್ಯೆಗಳನ್ನು ಪ್ರಶ್ನಿಸಿ ಪರಿಹರಿಸುತ್ತಿದ್ದ ಅಮ್ಮನವರು ಎಲ್ಲರ ಮನಗಳಲ್ಲಿ ಮನೆ ಮಾಡಿದ್ದಾರೆ. ಇಡೀ ಜಗದ್ಗುರುಪೀಠವನ್ನು ತಮ್ಮ ಪ್ರೀತಿಯ, ಭರವಸೆಗಳಿಂದ 'ಈಸ್ಟ್ ಮತ್ತು ವೆಸ್ಟ್' ಸೋದರ ಬೃಂದಗಳಿಗೆ ಪ್ರೀತಿಯ ಅಮ್ಮನಾಗಿದ್ದು ಅವರು ಮಾಡುತ್ತಿದ್ದ ಅತಿಥಿ ಸತ್ಕಾರಗಳು ನಮ್ಮೆಲ್ಲರಿಗೂ ಆದರ್ಶವಾಗಿವೆ.

ಶಿವ-ಪಾರ್ವತೀ, ಲಕ್ಷ್ಮೀನಾರಾಯಣರ ಸ್ವರೂಪದಂತಿರುವ ಮಾಸ್ಟರ್ ಹಾಗೂ ಅಮ್ಮನವರು ಶ್ರದ್ಧಾಭಕ್ತಿಯಿಂದ, ವೈಭವದಿಂದ ನೆರವೇರಿಸುವ ಆ ಅದ್ಭುತಪೂಜೆ, ಹೋಮಗಳಿಂದ ದೈವವೇ ಧರೆಗಿಳಿದು ಬಂದಿರುವ ಅನುಭವ ನಮ್ಮದಾಗಿದೆ. ಸಿಂಹಾಚಲದಲ್ಲಿ ನಡೆಯುವ ವೈಭವದ ಗುರುಪೂಜೆಗಳ ಸಂದರ್ಭದಲ್ಲಿ ಅಮ್ಮನವರ ಪೂಜೆಯೊಡನೆ ಮಂತ್ರಗಳ ಕೈಂಕರ್ಯದಲ್ಲಿ ಇಡೀ ಸೋದರಬೃಂದವು ಮಂತ್ರಮುಗ್ಧವಾಗುತ್ತಿತ್ತು. ಲಲಿತಾಸಹಸ್ರನಾಮ ಪಾರಾಯಣದ ಸಮಯದಲ್ಲಿ ಆ ದೊಡ್ಡ ಪ್ರಾಂಗಣದಲ್ಲಿ ಹೆಂಗಳೆಯರೆಲ್ಲಾ ಕುಂಕುಮಾರ್ಚನೆಗೆ ಕುಳಿತಾಗ ಅಮ್ಮನವರೇ ಶ್ರೀಲಲಿತಾದೇವಿಯ ಸ್ವರೂಪದಂತೆ ನಮ್ಮ ಮುಂದೆ ಭಾಸವಾಗುತ್ತಿದ್ದರು. ಗುರುಪೂಜೆಗಳಲ್ಲಿ, ವಿಶೇಷದಿನಗಳಲ್ಲಿ ತಿಲಕವಿಟ್ಟು ವಸ್ತ್ರಗಳನ್ನು ನೀಡಿದಾಗ ಸಾಕ್ಷಾತ್ ಪಾರ್ವತೀಪರಮೇಶ್ವರರು ನಮ್ಮನ್ನು ಹರಸುತ್ತಿದ್ದಾರೆಂಬಂತೆ ಅನುಭವವಾಗುತ್ತಿತ್ತು. ತಮ್ಮ ವೈಭವದ ಜೀವನದಲ್ಲಿ ಧೀರತ್ವದಿಂದ ದಿಗಂತದೆಡೆಗೆ ಅಡಿಯಿಟ್ಟ ಅಮ್ಮನವರ ದಿವ್ಯಚೇತನದ ಜ್ಯೋತಿಯು ಜಗದ್ಗುರುಪೀಠದಲ್ಲಿ ನಿತ್ಯನಿರಂತರವಾಗಿ ಬೆಳಗುತ್ತಿರಲಿ. ಆ ಶ್ರೀಮಾತೆಯ ಶ್ರೀರಕ್ಷೆ ಸದಾ ನಮಗಿರಲಿ.

ಆ ಧೀಶಕ್ತಿಯ ಶ್ರೀರಕ್ಷೆಯೊಂದಿಗೆ ಕಂಭಂಪಾಟಿ ಕುಟುಂಬವು ಅಂದು, ಇಂದು, ಎಂದೆಂದಿಗೂ ಸುಖ, ಸಂತೋಷ ಸಮೃದ್ಧಿಯಿಂದ ವೈಭವವನ್ನು ಪಡೆಯುತ್ತಿರಲಿ ಎಂದು ಆ ದೇವರಲ್ಲಿ ಪ್ರಾರ್ಥಿಸುತ್ತಾ ಈ ನನ್ನ ಪದಕುಂಜಗಳನ್ನು ಪೂಜ್ಯ ಅಮ್ಮನವರ ಚರಣಕಮಲಗಳಿಗೆ ಸಮರ್ಪಿಸುತ್ತಿರುವೆನು.

ಓಂ ಶ್ರೀಂ ಶ್ರಿಯಃ ಸ್ವಾಹಾ

ಓಂ ಶಾಂತಿಃ ಶಾಂತಿಃ ಶಾಂತಿಃ

# ನುಡಿ-ನಮನ

- ಮೀನಾಕ್ಷಿ ಮುತಾಲಿಕ್ ದೇಸಾಯಿ

ಧರೆಗಿಳಿದು ಬಂದ ದಿವ್ಯ ಚೇತನ
ಗೂಟಾಲ ವಂಶದ ಮಗಳಾಗಿ ಜನನ
ಮಾಸ್ಟರ್ ಇ.ಕೆ. ಮಾಡಿದರು ನಿಮ್ಮ ಜಾತಕ ಪರಿಶೀಲನ
ಮಾಸ್ಟರ್ ಕೆ.ಪಿ.ಕೆ ಯವರ ಜೊತೆ ವೈವಾಹಿಕ ಜೀವನ
ಮಾಸ್ಟರ್ ಇ.ಕೆ. ಯವರ ಮಾರ್ಗದರ್ಶನ
ಸಾಗಿತ್ತು ನಿಮ್ಮಯ ಬಾಳ ಪಯಣ
ಸತ್ಯ ಸಾಯಿ ಬಾಬಾ ಭಕ್ತಳು
ಸ್ವಾರ್ಥರಹಿತ ಸೇವಾನಿರತಳು
ಸದ್ಗುರುವಿನ ಸಹಧರ್ಮಿಣಿ ಸದ್ಗುಣಪರಿಪೂರ್ಣಳು
ಅತಿಥಿಗಳಿಗೆ ಅನ್ನಪೂರ್ಣೆಯ ಸ್ವರೂಪ
ಪೂಜಾಮಂದಿರದಿ ಶ್ರೀಲಕ್ಷ್ಮಿಯ ಸಾಕಾರರೂಪ
ಅಮ್ಮನ ಪ್ರತಿರೂಪ ನಮ್ಮೆಲ್ಲರ ಬಾಳಿನ ದಾರಿದೀಪ
ಮಗಳಂತೆ ಸೇವೆ ಮಾಡಿದಿರಿ
ಮಾತೆಯಂತೆ ಉಪಚರಿಸಿದಿರಿ
ಮಾಸ್ಟರ್ ಇ.ಕೆ. ಯವರ ಅಂತಿಮಕಾಲದಲಿ
ದೇಶವಿದೇಶಗಳಲಿ ಮಾಸ್ಟರ್ರ ಜೊತೆ ಸಂಚಾರ
ಹೋಮಹವನಗಳಲ್ಲಿ ವೇದಘೋಷದ ಝೇಂಕಾರ
ಭೌತಿಕ ಅಧ್ಯಾತ್ಮಿಕ ಸಾಧನೆಗೆ ಸಹಕಾರ
ಸಕಲರಲಿ ಸ್ನೇಹದ ಸವಿಬಂಧ
ಆತ್ಮೀಯತೆಯ ಅನುರಾಗದ ಅನುಬಂಧ
ರಾಧಾಮಾಧವಂ ಗೆ ನೀವೇ ಆಧಾರ ಸ್ತಂಭ
ಅರ್ಧನಾರೀಶ್ವರರಂತೆ ನಿಮ್ಮ ಬಾಳು
ಕರುಣೆಯ ಕಡಲು, ಮಮತೆಯ ಮಡಿಲು
ನಯನದಲಿ ನಲಿವು, ವಾತ್ಸಲ್ಯದ ಒಡಲು

ದಾನಧರ್ಮದೆಡೆಗೆ ನಿಮ್ಮಯ ಗಮನ
ಆದರ್ಶದ ದಾಂಪತ್ಯದ ಜೀವನ
ನಿಮಗಿದೋ ನನ್ನಯ ನುಡಿನಮನ

# ಅಮ್ಮ-ಶ್ರೀಮತಿ ಕೃಷ್ಣಕುಮಾರಿ

- ಪವನ್ ಕುಮಾರ್ ಬಡಶೇಶಿ

21.5.20 ರ ಬೆಳಗ್ಗೆ ಶ್ರೀ ಜೋಷಿ ಸರ್ ರವರು ಬಂದು ನನಗೂ ಮತ್ತು ನನ್ನ ಶ್ರೀಮತಿ ಶ್ರವಣಳಿಗೆ ಶ್ರೀಮತಿ ಕೃಷ್ಣಕುಮಾರಿಯವರ ಬಗ್ಗೆ ಬರೆಯಲು ಹೇಳಿದರು. ಆಗ ನನಗೆ ಅಮ್ಮನವರ ಬಗ್ಗೆ ಬರೆಯಲು ತುಂಬಾ ವಿಷಯವಿದೆ ಎನಿಸಿತು. ಆದರೆ ಬರೆಯಲು ಕುಳಿತರೆ ಅವರ ವ್ಯಕ್ತಿತ್ವಕ್ಕೆ ತಕ್ಕ ಪದಗಳೇ ಸಿಗುತ್ತಿಲ್ಲ. ನನಗೆ ತಿಳಿದ ಪದಗಳನ್ನು ಬಳಸಿದರೂ ಅವರು ತೋರಿಸಿದ ಪ್ರೀತಿ, ಪ್ರೇಮ, ವಾತ್ಸಲ್ಯ, ತ್ಯಾಗಗಳ ಮುಂದೆ ಅವು ಸರಿಹೊಂದುತ್ತಿಲ್ಲ.

ಆದರೂ ಅವರ ಬಗ್ಗೆ ಬರೆಯಲು ಚಿಕ್ಕ ಪ್ರಯತ್ನ ಮಾಡುತ್ತೇನೆ.

**ಸಾವಿತ್ರಿಯನ್ನು ಮೀರಿಸಿದ ತ್ಯಾಗಮೂರ್ತಿ:**

ಅಂದಿನ ಸತೀಸಾವಿತ್ರಿ ಯಮನನ್ನು ಹಿಂಬಾಲಿಸಿ, ಒಪ್ಪಿಸಿ ತನ್ನ ಪತಿಯ ಆಯಸ್ಸನ್ನು ಹೆಚ್ಚಿಸಿದಳು. ಈ ಮಹಾಸತಿ ತನ್ನ ಆಯಸ್ಸನ್ನೇ ಧಾರೆಯೆರೆದು ಮಾಸ್ಟರ್‌ರವರ ಆಯಸ್ಸು, ಆರೋಗ್ಯವನ್ನು ಕಾಪಾಡಲು ಯಮನನ್ನೇ ಗೆದ್ದ ತ್ಯಾಗಮೂರ್ತಿ ಎಂದೆನಿಸುತ್ತದೆ.

**ಪ್ರೀತಿ ವಾತ್ಸಲ್ಯಗಳ ತವರೂರು:**

ಅಮ್ಮನವರು ಬೆಂಗಳೂರಿಗೆ ಬಂದಾಗಲೆಲ್ಲಾ ಸದ್ಗುರುತಪೋವನದ ಎಲ್ಲ ಸದಸ್ಯರ ಬಗ್ಗೆ ಮತ್ತು ಅವರ ಕುಟುಂಬದವರ ಬಗ್ಗೆ ಕೇಳುತ್ತಿದ್ದರು. ಚಿಕ್ಕವರಿಂದ ಹಿಡಿದು ದೊಡ್ಡವರ ಹೆಸರುಗಳನ್ನು ಹೇಳಿ ಅವರ ಯೋಗಕ್ಷೇಮವನ್ನು ವಿಚಾರಿಸುತ್ತಿದ್ದರು. 'ನಿಮಗೆ ಇಷ್ಟೊಂದು ಹೆಸರುಗಳು ಹೇಗೆ ನೆನಪಿರುತ್ತವೆ?' ಎಂದು ಕೇಳಿದರೆ ಅದಕ್ಕೆ ಅವರು ನಗುತ್ತಾ 'ಪ್ರೀತಿ, ಪ್ರೇಮ, ಕಾಳಜಿ ಇದ್ದರೆ ಹೆಸರುಗಳನ್ನು ಮರೆಯಲು ಸಾಧ್ಯವಿಲ್ಲ' ಎನ್ನುತ್ತಿದ್ದರು.

ಸೋದರಬೃಂದದ ಬಗ್ಗೆ ಅವರಿಗಿದ್ದ ಪ್ರೀತಿ, ವಾತ್ಸಲ್ಯ ಮತ್ತು ಕಾಳಜಿಯಿಂದಲೇ ಏನೋ ಎಲ್ಲರೂ ಅವರನ್ನು 'ಅಮ್ಮಗಾರು' ಎಂದು ಸಂಬೋಧಿಸುತ್ತಿದ್ದರು.

**ಅರಳಿದ ಜೀವನ:**

ಅಮ್ಮನವರಾಗಲಿ ಮತ್ತು ಮಾಸ್ಟರ್ ಪಾರ್ವತೀಕುಮಾರ್ ರವರಾಗಲಿ ಮಲಗಿ ಎದ್ದ ಮೇಲೆ ಹಾಸಿಗೆಯ ಬಟ್ಟೆಯಾಗಲಿ, ಕುಳಿತು ಎದ್ದ ಮೇಲೆ ಆಸನದ ಮೇಲೆ ಹಾಕಿದ ಬಟ್ಟೆಯಾಗಲಿ ಮುದುಡುವುದಿಲ್ಲ. ಅವರು ಹಾಕಿದ ಬಟ್ಟೆಗಳೇ ಮುದುಡಿಲ್ಲವೆಂದರೆ ಅವರ ಜೀವನ ಮುದುಡಿಹೋಗಲು ಸಾಧ್ಯವೇ? ಅರಳಿದ ಕಮಲದಂತಹ ಜೀವನಶೈಲಿ ಅವರದಾಗಿತ್ತು.

**ಅಚ್ಚಳಿಯದ ಮೇಧಾಶಕ್ತಿ:**

ಸದ್ಗುರು ತಪೋವನದಲ್ಲಿರುವ 'ರಾಧಾಮಧವಂ' ಗೆ ಬಂದಾಗಲೆಲ್ಲ ಅಲ್ಲಿನ ಕೋಣೆಯಲ್ಲಿರುವರುವ ಚಿಕ್ಕ ಚಿಕ್ಕ ವಸ್ತುಗಳನ್ನು ಇಡುವ ರೀತಿಯ ಬಗ್ಗೆ ಮೆಚ್ಚುತ್ತಿದ್ದರು. ಆ ವಸ್ತುಗಳು ಎಂದಾದರೂ ಸ್ಥಾನ ಬದಲಾದರೆ ಕೂಡಲೆ ಈ ವಸ್ತು ಇಲ್ಲಿಂದ ಬದಲಾಗಿದೆಯಲ್ಲಾ! ಎಂದು ಕೇಳುತ್ತಿದ್ದರು. ಪ್ರತಿಯೊಂದು ವಿಷಯದಲ್ಲೂ ಅವರಿಬ್ಬರೂ ಶಿಸ್ತಿನ ಸಿಪಾಯಿಗಳು ಮತ್ತು ಅತ್ಯಂತ

ನಿಷ್ಠೆಯ ಸಮಯ ಪಾಲಕರು. ಅವರ ವ್ಯಕ್ತಿತ್ವ ಇಂತಹುದು ಎಂದು ಸೀಮಿತಗೊಳಿಸಲು ಅಸಾಧ್ಯ. ಮೇರುವನ್ನು ಮೀರಿ ನಿಂತ ವ್ಯಕ್ತಿತ್ವ ಅವರದು. ಅಂಥವರಿಗೆ ಶಿರಸಾಷ್ಟಾಂಗ ಪ್ರಣಾಮಗಳನ್ನು ಬಿಟ್ಟರೆ ಅರ್ಪಿಸಲು ನನ್ನಲ್ಲಿ ಮತ್ತೇನೂ ಇಲ್ಲ.

# ಮಾತೃದೇವೋಭವ

- ವೀಣಾ ಜಯರಾಮ್

'ಅಮ್ಮ' ಅನ್ನುವ ಪದವೇ ಅತ್ಯಂತ ಮಧುರವಾದದ್ದು. ಆ ಮಧುರ ಪದಕ್ಕೆ ಅಮೃತವನ್ನು ಸೇರಿಸಿ, ಎಲ್ಲರಿಗು ಹಂಚಿದವರು, ಪ್ರೀತಿ ಸ್ವರೂಪರಾದಂತಹ ನಮ್ಮೆಲ್ಲರ 'ಅಮ್ಮ' ಶ್ರೀಮತಿ ಕೃಷ್ಣಕುಮಾರಿಯವರು.

ಸದಾ ಹಸನ್ಮುಖಿಯಾಗಿ, ಎಲ್ಲರೊಡನೆ ನಗು ನಗುತ್ತಾ, ಎಲ್ಲರ ಕಷ್ಟಸುಖಗಳನ್ನು ವಿಚಾರಿಸುತ್ತ, ತಮ್ಮ ಪ್ರೀತಿಯ ಸುಧೆಯನ್ನು ಎಲ್ಲರ ಮೇಲೆಯು ಸುರಿಸುತ್ತಿದ್ದರವರು. ಗುರುಪೂಜೆಗಾಗಿ ಬೇರೆ ಊರಿಗೆ ಹೋದಾಗ, ಮನೆಯಿಂದ ದೂರ ಇರುತ್ತಿದ್ದೇವೆಂಬ ಭಾವನೆಯಿರುತ್ತಿತ್ತೇ ವಿನಃ, ಅಮ್ಮನಿಂದಲ್ಲ. ಏಕೆಂದರೆ ಗುರುಪೂಜೆಗೆ ಬಂದವರಿಗೆಲ್ಲ ಅವರು ಅನ್ನಪೂರ್ಣೇಶ್ವರಿ ಮತ್ತು ಮಾತೃಮೂರ್ತಿಯಾಗಿರುತ್ತಿದ್ದರು.

ತಮ್ಮ ಆರೋಗ್ಯವನ್ನು ಲೆಕ್ಕಿಸದೆ, ಪರಹಿತಕ್ಕೆ ಮತ್ತು ಕರ್ತವ್ಯಕ್ಕೆ ಹೆಚ್ಚಿನ ಮಹತ್ವವನ್ನು ನೀಡಿ, ಪೂಜನೀಯ ಮಾಸ್ಟರ್ ಕೆ.ಪ್.ಕೆ. ಅವರ ಧರ್ಮಪತ್ನಿಯಾಗಿ ಆ ಸ್ಥಾನಕ್ಕೆ ಕಿರೀಟವನ್ನು ತಂದಂತಹ, ಮತ್ತು ಎಲ್ಲರಿಗು, ಎಲ್ಲ ವಿಷಯಗಳಲ್ಲು 'ಆದರ್ಶಮೂರ್ತಿ'ಯಾದಂತಹ, ಸದಾ ನಮ್ಮೆಲ್ಲರ ಹೃದಯದಲ್ಲಿ ನೆಲೆಸಿರುವ 'ಅಮ್ಮ' ನವರಿಗೆ ನಾವು ಜನ್ಮ ಜನ್ಮಗಳಿಗು ಚಿರಋಣಿಗಳು.

ನಮಸ್ಕಾರಮ್ಸ್ ಮಾಸ್ಟರ್.

# माँ की याद

अनिल कुमार होसमनि
U S A

हे माँ ! आप सदा ममता से भरे हुए
भगवान के रूप में हर पल याद आती हैं ।
सब में बसा भगवान के चैतन्य के रूप में
आप का अपरंपार प्यार सदा दिखती हैं ।
आप दुनियाभर के लाखों साधकों के कुशल मंगल का खयाल निरंतर रखती हैं
आप और मास्टर पार्वतीकुमार जी के दर्शन कर
यह मन हर पल आपके दिव्य चरणों में जीने का प्रयास कर रहा है ।
हम सब भाई - बहन मिलकर सेवा कार्य करें, जीवन आपके श्रीचरणों में समर्पित करें तो भी कम है ।
वे सारे काम राई (Mustard seed) हैं तो आपका प्यार पहाड (Mountain) है
जनम जनम में भी आप और गुरुजी के दर्शन मिले, यही भगवान से हमारी विनती है
आप और गुरुजी ने हमें जो सुंदर स्वर्णिम मार्ग (Golden path) दर्शाया, उसी पर चलने का खुशी से, हर पल और पूरे मन से कोशिश करते हैं ।
हमारी दृष्टि में देवी - देवता और कोई नहीं
आप दोनों ही हमारी देवी – देवता हैं ।

(यह छोटी सी “वर्णमाला“ (Garland of Letters) मातृश्री श्रीमती कृष्णकुमारी जी के चरणकमलों पर समर्पित है)

# Serve, Love, Give and Meditate

# List of Contributors

1 Sri K.C.S Guru Prasad
2 Smt Christina Ambach
3 Sri Rama Prasad Joshi
4 Chy K Kathya
5 Chy K Kaustubh
6 Smt K Sreelakshmi Gayathri.
7 Smt M Lalitha
8 Smt Fabiola Abarca Andres
9 Smt Maite Amigó
10 Smt Sabine Anliker
11 Smt Anuradha Chirala
12 Smt Patricia Monica Couceiro
13 Smt Alicia Deluca
14 Smt Dona Diaz
15 Smt Rosy Diaz-Duque
16 Smt Cristina Gonzáles Riquelme
17 Smt Aurora Mahedero
18 Smt Sarada Palisetti
19 Smt Dorle Pleissner
20 Smt Carmen Santiago García
21 Smt Teresa Torner
22 Smt Doris Zwirner
23 Sri A Rama Koteswara Rao
24 Sri Murali Mohan R
25 Dr Y. Purushotham and Subbalakshmi
26 Sri Shankar Prasad B
27 Sri Ashok Kumar R
28 Sri Jayaram
29 Sri Lakshminarayana

30 Smt Lavanya Sanat
31 Kum Manasa K R
32 Sri S Ganesh Mysore
33 Smt and Sri Lakshmi and Murali Nijagal
34 Sri Pavan
35 Dr Priyanka
36 Smt Renuka Ganesh
37 Smt Sarada Ganesh
38 Smt Sravana Badaseshi
39 Smt Sushmita
40 Smt and Sri Kalyani and Viswagupta
41 Sri B R K Raju
42 Dr. Ch Satya Dev
43 Sri V V R K Sastry
44 Smt K Ramani
45 Smt. K. Sujatha
46 Smt Shailaja Joshi
47 Dr. V Meenakshi
48 Smt A Prasanna
49 Smt M Lakshmi
50 Smt K Sridevi
51 Sri K V S P Raju
52 Smt K Lalitha
53 Sri K Krishna
54 Sri K Prabhakar
55 Smt J Swarnalatha
56 Sri Sanat Kumar
57 Sri D Ramamurthy
58 Sri V. Murali
59 Smt Mamatha Durgesh

60 Sri YV Narasimha Rao (Kiran)
61 Smt N Savithri
62 Smt S Subhasree
63 Sri K Srinivas
64 Sri Mohan Garuda
65 Sri Chandrashekar M N
66 Smt Jayalakshmi Purushottam
67 Smt Meenakshi Mutalik
68 Sri Pavan Kumar Badaseshi
69 Smt Veena Jayaram
70 Sri Anil Kumar Hosamani



सपदि चरणयोस्ते मातरस्तु प्रणामः

Sapadi charanayOstē matarastu praNāmah

At your feet, O Mother ! I offer my obeisance!